RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# ఉదయం




Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి : 13 || సంచిక : 54 || ఆదిలాబాద్ || గురువారం,జూన్ 26, 2025 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12

# విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలి...

- జిల్లాల్లోని ఐఏఎస్ అధికారులు వారానికి రెండు పాఠశాలలను సందర్శించాలి..
- పాఠశాలల్లో అవసరమైన మేర నూతన గదులు నిర్మించాలి...
- పాఠశాలల్లో సోలార్ కిచెన్లు ఏర్పాటు చేయాలి
- పదో తరగతి ఉత్తీర్ణులైన ప్రతి ఒక్కరూ ఇంటర్మీడియట్‌లో చేరేలా చూడాలి

విద్యా శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి



హైదరాబాద్: తెలంగాణలో విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్లు వారంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని సీఎం సూచించారు. విద్యా శాఖపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో 48 వేల మంది చేరారని అధికారులు సీఎంకు వివరించారు. పెరిగిన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నూతన గదులు నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు అవసరమైన వసతులను పాఠశాలల్లో కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. మధ్యాహ్న భోజనం తయారీకి సంబంధించి గ్యాస్, కట్టెల పొయ్యిల బాధల నుంచి మధ్యాహ్న భోజనం తయారు చేసే మహిళలకు విముక్తి కల్పించాలని... సోలార్ కిచెన్లు ఏర్పాటుపై తక్షణమే దృష్టి సారించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు తెలియజేశారు. పదో తరగతిలో ఉత్తీర్ణులవుతున్న విద్యార్థుల సంఖ్యకు, ఇంటర్మీడియట్‌లో నమోదు అవుతున్న విద్యార్థుల సంఖ్యకు మధ్య వ్యత్యాసం ఎక్కువ ఉండడంపై ముఖ్యమంత్రి అధికారులను ప్రశ్నించారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా కచ్చితంగా ఇంటర్మీడియట్‌లో చేరేలా చూడాలని సీఎం సూచించారు. ఇంటర్మీడియట్ అనంతరం జీవనోపాధికి అవసరమైన స్కిల్డ్ కోర్సుల్లో శిక్షణ పొందవచ్చని.. తద్వారా వారి జీవితానికి ఢోకా ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు. సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు

# కేసీఆర్ దమ్మేంటో ఒరిజినల్ కాంగ్రెస్ లీడర్లను అడుగు చెప్తరు

- కలలో కూడా తెలంగాణకు నష్టం చేయరు
- చంద్రబాబుకు బిర్యానీ పెట్టి గోదావరి నీళ్లను గిఫ్ట్ గా ఇచ్చిందే నువ్వు
- అసెంబ్లీలో ఆరు గ్యారంటీలు, హామీల అమలుపై చర్చించే సత్తా ఉందా
- సీఎం రేవంత్ రెడ్డిపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఫైర్




హైదరాబాద్ : కేసీఆర్ దమ్మేంటో ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులను అడిగితే తెలుస్తుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. కేసీఆర్ పోరాడి తెలంగాణ సాధించారు కాబట్టే ఈరోజు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారనే విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు సోనియాగాంధీ హామీ ఇచ్చిన మహిళలకు నెలకు రూ.2,500 ఇవ్వడంతో పాటు పింఛన్ల పెంపు హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ బుధవారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో అబిడ్స్ జనరల్ పోస్ట్ ఆఫీస్ ఎదుట ఆందోళన నిర్వహించారు. అనంతరం సోనియాగాంధీకి పోస్ట్ కార్డులు పోస్ట్ చేశారు.ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ, ఏపీ సీఎం చంద్రబాబును పిలిచి ప్రజాభవన్ లో హైదరాబాద్ బిర్యానీ పెట్టి గోదావరి నీళ్లను గిఫ్ట్ గా ఇచ్చిందే రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ కలలో కూడా తెలంగాణకు నష్టం చేయబోరని అన్నారు. అసెంబ్లీ సమావేశాలు పెట్టి ఆరు గ్యారంటీలు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై చర్చించే సత్తా ఉందా అని నిలదీశారు. గ్యారంటీలపై, మహిళలకు, పింఛన్లు పొందే అవ్వాతాతలకు చేసిన మోసంపై చర్చిద్దామా అన్నారు. 2016లో అసలు పోలవరం %-% బనకచర్ల లింక్ ప్రాజెక్టు అనే ప్రస్తావనే లేదన్నారు. అబద్ధాలు ఆడటం రేవంత్ రెడ్డికి అలవాటుగా మారిందన్నారు. హామీల అమలు నుంచి ప్రజల దృష్టి మరల్చడానికి తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి తాను ముఖ్యమంత్రి అన్న విషయం గుర్తించి హుందాగా వ్యవహరించాలని హితవు పలికారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలకు వెళ్తే కాంగ్రెస్ పార్టీని ప్రజలు క్షమించబోరని అన్నారు.

సోనియాగాంధీకి పోస్టు కార్డులు...

సోనియాగాంధీ ఎన్నికలకు ముందు తెలంగాణ వచ్చి హామీ ఇచ్చారు కాబట్టే ప్రజలు నమ్మి కాంగ్రెస్ పార్టీని గెలిపించారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. సోనియాగాంధీ హామీ ఇచ్చినట్టుగా మహిళలకు నెలకు రూ.2,500 ఇవ్వాలని, వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులు, ఇతర పింఛన్ లబ్ధిదారులకు నెలకు రూ.4 వేలు, వికలాంగులకు నెలకు రూ.6 వేల పింఛన్ ఇచ్చేలా రేవంత్ రెడ్డికి సోనియా గాంధీ ఆదేశాలు ఇవ్వాలన్నారు. ఇందుకోసమే సోనియాగాంధీకి వేలాది పోస్టు కార్డులు రాస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 18 నెలలు పూర్తయినా ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. సోనియాగాంధీ సంతకం పెట్టిన గ్యారంటీ కార్డులను ఎన్నికలకు ముందు ఇంటింటికీ పంపి ప్రజలను మోసం చేశారన్నారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, నాయకులు మహేందర్, సంపత్ గౌడ్, రూప్ సింగ్, అర్చనా సేనాపతి, లలిత యాదవ్, మనోజా గౌడ్, శోభ, లావణ్య, కవిత, పరమేశ్వరి, రజిత రెడ్డి, ఈగ సంతోష్, మనోజ్ గౌడ్, నరేందర్ యాదవ్, రాము యాదవ్, మహేందర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు ఇచ్చిన గడువుకు ముందే బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి

- బీసీ రిజర్వేషన్లు పెంచడానికి కోర్టు ఇచ్చిన సమయం చాలు
- కాంగ్రెస్, బిజెపి లు తల్చుకుంటే నెల రోజుల్లోనే బీసీ రిజర్వేషన్లు అమలు చేయొచ్చు
- రాష్ట్ర హైకోర్టు తీర్పుపై జాజుల శ్రీనివాస్ గౌడ్ స్పందన



తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సెప్టెంబర్ 30వ తేదీ లోపు నిర్వహించాలని ఈరోజు రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని, బీసీ రిజర్వేషన్లు పెంచడానికి కోర్టు తీర్పు అడ్డంకిగా మారబోదని, బీసీ రిజర్వేషన్లు పెంచడానికి కావలసినంత సమయం కోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అవకాశం కల్పించిందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో హైకోర్టు తీర్పుపై స్పందించారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే, బీసీ రిజర్వేషన్ లను 42% పెంచడానికి నెలరోజుల సమయం సరిపోతుందని, ఇప్పటికైనా ఇరు పార్టీలు బీసీల విషయంలో రాజకీయాలు చేయకుండా చిత్తశుద్ధితో రేపటి నుండే రిజర్వేషన్ల పెంపు పై కార్యాచరణ మొదలు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలో కులగనన చేస్తామని ప్రకటించిన బిజెపి, కులగనన చేసిన కాంగ్రెస్, బీసీ రిజర్వేషన్లు పెంచడంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారని బీసీలపై చిత్తశుద్ధి లేఖన? లేదంటే బీసీలను రాజకీయంగా అణిచివేయాలనే ఆలోచన ఆ పార్టీలకు కలుగుతుందా అని అనే అనుమానం బీసీలలో నెలకొన్నదని ఆయన అన్నారు. బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచకుండా ఎన్నికలకు వెళితే బీసీలు ఎట్టి పరిస్థితుల్లో సహించరని, ఇది ఆయా రాజకీయ పార్టీలు గ్రహిస్తే మంచిదని ఆయన హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్లు పెంచే బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దేనని, దీనికి 100% కాంగ్రెస్, బిజెపిలే బాధ్యత వహించాలని రిజర్వేషన్లు పెంచే వరకు కాంగ్రెస్, బిజెపి పార్టీల వెంటపడతామని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు.

# తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు

- గత ప్రభుత్వం 10 సంవత్సరాలతో పోలిస్తే ఎక్కువ నిధులు, తక్కువ రోజుల్లో పంపిణీ
- ఎన్నికల ముందు యాసంగి నిధులు వేయని గత ప్రభుత్వం
- చిద్రమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్ : మిగులు బడ్జెట్ తో ప్రభుత్వాన్ని అప్పగిస్తే గత ప్రభుత్వ పెద్దలు వారు చెప్పిన రైతు బంధు నిధులను ఏనాడు సక్రమంగా పంపిణీ చేయలేదు. మిగులు బడ్జెట్ ఉన్నప్పటికీ రైతుబంధు నిధుల మొత్తం తక్కువే అయినా పంపిణీకి ఒక్కో సీజన్లో 169 రోజులు సుమారు ఐదున్నర నెలలు పాటు సమయం తీసుకున్నారు. అదే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి ఎనిమిది లక్షల కోట్ల లోటు బడ్జెట్. రైతు భరోసా కింద గత ప్రభుత్వంతో పోలిస్తే ఎకరాకు 2,000 అదనంగా కలిపి 12,000 ఇవ్వాల్సిన సందర్భం. చిద్రమైన ఆర్థిక వ్యవస్థను స్వల్ప సమయంలోనే గాడిలో పెట్టిన డిప్యూటీ సీఎం, ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క తక్కువ సమయంలోనే, పెద్ద మొత్తంలో రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశారు. కేవలం తొమ్మిది రోజుల్లో 8,744.13 కోట్ల నిధులు రైతుల ఖాతాల్లో జమచేసి దేశ చరిత్రలోనే ఓ రికార్డు సృష్టించారు. గత ప్రభుత్వం ఎన్నికల ముందు వేయాల్సిన రైతు భరోసా నిధులను వేయకుండా వెళ్ళిపోగా రైతుల పట్ల బాధ్యత, ప్రేమ కలిగిన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే వారు వదిలేసిన యాసంగి కాలం 7,625 కోట్ల నిధులు రైతుల ఖాతాలో జమ చేశారు.గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో పెట్టుబడి సాయంగా అందించిన నిధులు, సమయం తో ప్రజా ప్రభుత్వం వచ్చాక రైతు భరోసా నిధుల మొత్తం, తీసుకున్న సమయాన్ని పోలిస్తే రైతుల పట్ల ఎవరికి బాధ్యత, ప్రేమ ఉన్నాయో స్పష్టం అవుతుంది. 2018 - 19 వానాకాలం సీజన్ కు 10- 05- 2018 లో రైతుల కు పెట్టుబడి సాయం వేయడం ప్రారంభించి 15-09-2018 నాటికి పూర్తి చేశారు. 128 రోజులపాటు సమయం తీసుకొని 5,237.56 కోట్ల నిధులు ఆ సీజన్లో జమ చేశారు. 2018-19 యాసంగి సీజన్ కు సంబంధించి 20-10-2018లో వేయడం ప్రారంభించి 30-03-2019 నాటికి పూర్తి చేశారు. 161 రోజుల పాటు సమయం తీసుకుని 5,248.80 కోట్ల నిధులు జమ చేశారు. 2019-20 వానకాలానికి సంబంధించి 04-06-2019 లో రైతుబంధు నిధులు వేయడం ప్రారంభించి 14-10-2019 నాటికి పూర్తి చేశారు. 132 రోజుల సమయం తీసుకుని 6,125.54 కోట్ల నిధులు జమ చేశారు. 2019 -20 యాసంగి కాలానికి సంబంధించిన రైతుబంధు నిధులను 28-1-2020 ప్రారంభించి 16-3-2020కి పూర్తి చేశారు. 48 రోజుల్లో 4406.48 కోట్ల నిధులను విడుదల చేశారు. 2020-21 వాన కాలానికి సంబంధించిన రైతుబంధు నిధులను 22-6-2020 న ప్రారంభించి 8- 12- 2020 న పూర్తి చేశారు. 169 రోజుల్లో 7288.70 కోట్ల నిధులను విడుదల చేశారు.2020-21 యాసంగి కాలానికి సంబంధించి 28-12-2020న ప్రారంభించి 22-3- 2021కి పూర్తి చేశారు. 84 రోజుల్లో 7367.32 కోట్ల నిధులను విడుదల చేశారు 2021-22 వానాకాలంకి సంబంధించిన రైతుబంధు నిధులను 15-6-2021న ప్రారంభించి 25-6-2021న పూర్తి చేశారు. పది రోజుల్లో 7360.41 కోట్ల నిధులు విడుదల చేశారు 2021-22 యాసంగి పంటలకు సంబంధించి 24-12- 2021న ప్రారంభించి 20-01-2022న పూర్తి చేశారు. 27 రోజుల్లో7412.53 కోట్ల నిధులను విడుదల చేశారు. 2022- 23 వానకాలానికి సంబంధించిన రైతుబంధు నిధులను 28- 6- 2022న ప్రారంభించి 5-9-2022న పూర్తి చేశారు. 69 రోజుల్లో 7 7434.67 కోట్ల నిధులు విడుదల చేశారు. 2022-23 యాసంగి కాలానికి సంబంధించిన నిధులను 21- 12-2022 న ప్రారంభించి 18- 5- 2023 న పూర్తి చేశారు. 148 రోజుల్లో 7308.35 కోట్ల నిధులు విడుదల చేశారు. 2023- 24 వానాకాలానికి సంబంధించిన రైతుబంధు నిధులను 26-6- 2023 న ప్రారంభించి 12-10- 2023కు పూర్తి చేశారు. 108 రోజుల్లో 7637.91 కోట్ల నిధులు విడుదల చేశారు.

ప్రజా ప్రభుత్వం పాలనాపగ్గాలు చేపట్టగానే గత ప్రభుత్వ పెద్దలు ఎన్నికల ముందు వేయకుండా వెళ్లిపోయిన రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడం ప్రారంభించారు. అధికారంలోకి వచ్చిన నాలుగు రోజుల్లోనే రైతు భరోసా నిధులు జమ చేయడం ప్రజా ప్రభుత్వం నిబద్ధతను తెలియజేస్తుంది.2023-24 యాసంగి కాలానికి సంబంధించిన 11- 12-2023 న ప్రారంభించి 6- 5- 2024న పూర్తి చేశారు. 147 రోజుల్లో 7625.14 కోట్ల నిధులు విడుదల చేశారు. 2024-25 యాసంగి కాలానికి సంబంధించిన రైతు భరోసా నిధులను 26-1- 2025న ప్రారంభించి 02-04- 2025 పూర్తి చేశారు. 87 రోజుల్లో 5057.77 కోట్ల నిధులు జమ చేశారు. 2025- 26 వానా కాలానికి సంబంధించిన రైతు భరోసా నిధులను 16-6-2025న ప్రారంభించి 24-06-2025కి పూర్తి చేశారు. కేవలం తొమ్మిది రోజుల్లో 8744.13 కోట్ల రూపాయల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశారు.

# కుటీర పరిశ్రమలను ప్రోత్సహిస్తాం, ఆరోగ్య తెలంగాణను నిర్మిస్తాం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్ : పెద్ద ఎత్తున ఉపాధి, ఆదాయాన్ని సృష్టించే కుటీర పరిశ్రమలను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. బుధవారం ట్యాంక్ బండ్ పై బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బిసి చేతి వృత్తి కళాకారుల ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకానికి సంబంధించిన స్టాల్స్ ను ప్రారంభించిన అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. చేతివృత్తులు, కళాకారుల ఉత్పత్తులు సమాజానికి పెద్ద ఎత్తున ఉపయోగపడతాయి అన్నారు. చేతి వృత్తుల ఉత్పత్తులను ప్రోత్సహించి ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈనెల



25 నుంచి 29 వరకు ఈ ఎగ్జిబిషన్ కొనసాగుతుందని, హైదరాబాద్ నగరానికి చెందిన వారే కాకుండా ఇతర జిల్లాల నుంచి కుటీర పరిశ్రమలకు సంబంధించిన ఉత్పత్తుల ప్రదర్శన జరుగుతుందని ఈ ఎగ్జిబిషన్ ను రాష్ట్ర ప్రజలు ఉపయోగించుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు.

ఈ ప్రదర్శనను తిలకించి నచ్చిన వస్తువులు, పర్యావరణహితమైన ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ఉత్పత్తులు కొనుగోలు చేసి చేతి వృత్తుల వారికి చేయూతనివ్వాలని రాష్ట్ర ప్రజలకు డిప్యూటీ సీఎం సూచించారు.

బిసి కార్పొరేషన్ల పై ప్రత్యేక దృష్టి సారించి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని తెలిపారు. ఈ ప్రదర్శనలో కుమ్మరులు తయారుచేసిన మట్టి పాత్రలు మేదరి వారు తయారు చేసిన వెదురు వస్తువులు పూసల వారి సామగ్రి అదే విధంగా పోచంపల్లి, గద్వాల, నారాయణపేట మొదలైన చేనేత ఉత్పత్తులు గౌడ అన్నలతో ఏర్పాటుచేసిన నీరా ఉత్పత్తులు, వారు తయారు చేసిన వస్తువులను డిప్యూటీ సీఎం ఆసాంతం పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బెస్త సోదరులచే ఏర్పాటుచేసిన చేపల వంటకాలను మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి లతో కలిసి డిప్యూటీ సీఎం ఆరగించారు.

# సంపాదకీయం

## చల్లదనంతో కూడిన చైతన్యం..

ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం జూన్ 26న ప్రపంచ శీతలీకరణ దినోత్సవంగా నిర్వహించ బడుతోంది. శీతలీకరణ, వాయు సమ శీతలీకరణ, తాప ఉత్పాదక పరికరాల తయారీ, నిర్వహణ వంటి రంగాల్లో పనిచేస్తున్న నిపుణుల సేవలను గుర్తించేందుకు, శీతలీకరణ రంగం ఆధునిక జీవితంలో కలిగించే ప్రాధాన్యతను ప్రజలకు తెలియ జేయాలనే లక్ష్యంతో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ దినోత్సవాన్ని శీతలీకరణ శాస్త్రానికి పునాదులు వేసిన శాస్త్రవేత్త లార్డ్ కెల్విన్ జన్మదినాన (జూన్ 26, 1824) నిర్వహించడం ప్రత్యేకత. నేటి జీవన విధానంలో శీతలీకరణ వ్యవస్థలు ఒక అవసరంగా మారాయి. ఇది కేవలం నివాస గదులను శీతలంగా ఉంచడానికే కాదు, ఆహార పదార్థాల నిల్వ, ఔషధ భద్రత, పారిశ్రామిక అవసరాలు, ఆసుపత్రుల నందు రోగ నిర్ధారణ పరికరాల సంరక్షణ, లబోరేటరీలలో నిగ్రహిత ఉష్ణోగ్రతల అవసరం వంటి అనేక రంగాల్లో కీలకంగా మారింది. ఆహార భద్రత విషయంలో శీతలీకరణ వ్యవస్థలు ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. పండ్లు, కూరగాయలు, మాంసాహార పదార్థాలు, పాల ఉత్పత్తులు మొదలైనవి రైతు నుంచి వినియోగ దారుడికి చేరే వరకు తాజాగా ఉండేలా శీతలీకరణ పరికరాలు కాపాడు తున్నాయి. ఇలా ఉండకపోతే అవి త్వరగా పాడైపోతూ, ఆహార వ్యర్థం పెరిగేది. దీనివల్ల ప్రపంచ వ్యాప్తంగా ఆహార భద్రతకు హానికరం కలిగేది. ఔషధ రంగంలోనూ శీతలీకరణ అవసరం మరింత కీలకం. వ్యాధి నిరోధక టీకాలు, సంజీవన మందులు, రక్త నిల్వలు తదితర ఔషధ పదార్థాలను నిర్దిష్ట తాపన స్థితిలో ఉంచకపోతే అవి నిష్ప్రభంగా మారుతాయి. ఇది ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, రూరల్ ఆరోగ్య కేంద్రాల్లో శీతలీకరణ వ్యవస్థల అభివృద్ధి ఎంతో అవసరం. వాతావరణ మార్పుల నేపథ్యంలో వేడిమి తీవ్రమవుతున్న ఈ కాలంలో వాయు సమశీతలీకరణ పరికరాలు ప్రజలకు ఉపశమనం కలిగిస్తున్నాయి. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, అనారోగ్యంతో బాధపడేవారికి ఈ పరికరాలు హీట్ స్ట్రోక్, వాపు వంటి సమస్యల నుంచి రక్షణగా నిలుస్తున్నాయి. పరిశ్రమల విషయానికొస్తే, శీతలీకరణ వ్యవస్థలు ఆవశ్యకతగా మారినవే. రసాయన తయారీ కేంద్రాలు, విద్యుదుత్పత్తి గిడ్డంగులు, గణాంక సమాచార నిల్వ కేంద్రములు, వనరుల నిల్వ కేంద్రాలలో తాపన నియంత్రణ శక్తి లేకపోతే ఉత్పత్తి నాణ్యత తగ్గిపోతుంది. దాంతోపాటు ఉద్యోగుల ఆరోగ్యం, పనితీరు కూడా దెబ్బతింటుంది. ఈ సంవత్సరం ప్రపంచ శీతలీకరణ దినోత్సవం 'ప్రతి ఒక్కరికీ సుస్థిర శీతలీకరణ' అనే అంశంపై దృష్టిపెడుతోంది. అంటే సమాజంలోని అన్ని వర్గాలకూ శీతలీకరణ సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చేయాలన్న లక్ష్యం. ఇది నేడు అత్యంత అవసరమైన విషయముగా మారింది. ఎందుకంటే అధిక ఉష్ణోగ్రతల వల్ల కేవలం అసౌకర్యమే కాదు, అనేక అనారోగ్య సమస్యలు, మానవజాతికి ముప్పు వాటిల్లే ప్రమాదం కూడా ఉంది. ఇప్పటివరకు వినియోగించిన శీతలీకరణ పరికరాల్లో ఉపయోగించిన కొన్ని వాయువులు వాతావరణానికి హానికరంగా మారాయి. అవి ఓజోన్ పొరను భంగపరిచే విధంగా పనిచేయడం గ్రీన్ హౌస్ ప్రభావాన్ని తీవ్రతరం చేసింది. దీనిని అరికట్టేందుకు అంతర్జాతీయ ఒప్పందాలుగా మాంట్రియాల్ ఒప్పందం, కిగాలి సవరణ వంటి చర్యలు అమలులోకి వచ్చాయి. ఇప్పుడు పర్యావరణ హిత శీతలీకరణ పద్ధతులను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందనే విషయాన్ని ఈ దినోత్సవం గుర్తుచేస్తోంది. కొత్త ఆవిష్కరణల ద్వారా శీతలీకరణ రంగంలో ఎన్నో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. సూర్యశక్తితో పనిచేసే శీతలీకరణ పరికరాలు, తక్కువ విద్యుత్తుతో ఎక్కువ తాపనను తొలగించే పద్ధతులు, నిర్మాణ శైలిలోనే చల్లదనాన్ని పొందే వాస్తు రూపకల్పన వంటి మార్గాలు పర్యావరణానికి మేలు చేసే దిశగా ఉన్నత సాధనాలు. శీతలీకరణ రంగంలో పనిచేసే శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులు సమాజానికి ఎంతో మేలు చేస్తున్నారు. వారి సేవలను గుర్తించడంతో పాటు, యువతను ఈ రంగంలోకి ఆకర్షించి శిక్షణనిచ్చే బాధ్యత ఈ దినోత్సవం మోస్తోంది. ప్రపంచ శీతలీకరణ దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ సరైన మార్గదర్శకత్వం అవసరం. శీతలీకరణ పరికరాలు పర్యావరణ హితంగా ఉండేలా చూసుకోవాలి. అవసరమైనంత మాత్రాన మాత్రమే వినియోగించాలి. పరికరాల్లో గాలి లీకేజీలు లేకుండా చూసుకోవాలి. విద్యుత్తు వినియోగం తక్కువగా ఉండే పరికరాలను ఎంచుకోవాలి. పునః చక్రణ యోగ్య పదార్థాలతో తయారైన పరికరాలను ప్రోత్సహించాలి. ఈ దినోత్సవం ద్వారా శీతలీకరణ కేవలం సౌకర్యం మాత్రమే కాక, భద్రత, ఆరోగ్యం, ఆహార భద్రత, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన అంశమని గుర్తించాలి. ఈ రంగానికి సముచిత గౌరవం, సరైన అవగాహన, మరింత సాంకేతిక పురోగతి, అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాట్లు చేయడమే ఈ దినోత్సవం యొక్క సారాంశం. చల్లదనంతో కూడిన సుస్థిర భవిష్యత్తు నిర్మాణానికి ఇది ఒక గొప్ప ప్రారంభం కావాలి. ఈ సందర్భంలో ప్రభుత్వం, పరిశ్రమలు, విద్యా సంస్థలు, నిపుణులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. శీతలీకరణ రంగాన్ని పర్యావరణ అనుకూల దిశగా దారితీసేందుకు విధానాలను రూపొందించాలి. గ్రామీణ ప్రాంతాల్లోనూ శీతలీకరణ సౌకర్యాలను విస్తరించేందుకు ప్రత్యేక ప్రణాళికలు అవసరం. ఉదాహరణకు, పల్లెప్రాంతాల వైద్య కేంద్రాల్లో టీకా నిల్వ కేంద్రాలు సమర్థవంతంగా పనిచేసేలా శీతలీకరణ వ్యవస్థలు ఏర్పాటుచేయాలి. అలాగే, విద్యా రంగంలోనూ శీతలీకరణ సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రాథమికంగా బోధించాల్సిన అవసరం ఉంది. ఇది ఒక విజ్ఞాన శాస్త్ర శీఘ్రంగా అభివృద్ధి చెందుతున్న శాఖ. యువత ఈ రంగంలో శిక్షణ పొందితే, ఉద్యోగావకాశాలు మాత్రమే కాదు, సమాజానికి సేవ చేసే గొప్ప అవకాశాలూ మెండుగా ఉంటాయి. ఈ దినోత్సవం ద్వారా ప్రజల్లో శీతలీకరణ పరికరాల వినియోగం పై బాధ్యతా భావం పెరగాలి. శక్తి వినియోగాన్ని తగ్గించే పరికరాలను ఎంపిక చేయడం, పాత పరికరాలను పర్యావరణ హితంగా విసర్జించడం వంటి మార్గాలను అవలంబించాలి. వీటితో పాటు నిర్మాణ రంగంలో తక్కువ శక్తి వినియోగించే శైలి ప్రోత్సహించాలి. ఉదాహరణకు, గాలి వాతావరణం అనుగుణంగా తాపనలో తగ్గుదల కలిగించే నిర్మాణ శిల్పాలు, ప్రాకృతిక కాంతి, గాలి ప్రవాహానికి అనుకూలంగా గదుల విన్యాసం వంటి మార్గాలను ప్రోత్సహించాలి. శీతలీకరణ రంగం పట్ల సమాజం కృతజ్ఞతతో కూడిన దృష్టిని ఏర్పరచుకోవాలి. ఈ రంగం మన ఆరోగ్యానికి, జీవన నాణ్యతకు, భవిష్యత్తు తరాల పర్యావరణానికి పునాది వంటిదిగా మారుతోంది.

ప్రపంచ శీతలీకరణ దినోత్సవం ఈ విషయాలన్నింటిని మన ముందుకు తీసుకువచ్చే ప్రేరణాత్మక సందర్భం. ఈ దినోత్సవాన్ని నేడు నాటివరకు పరిమితం చేయకుండా, దీని ద్వారా వచ్చే సందేశాలను జీవనశైలిలో భాగంగా మలచుకోవాలి. సాంకేతిక పరిజ్ఞానంతో, పర్యావరణ స్పృహతో, సామాజిక బాధ్యతతో కూడిన శీతలీకరణ వ్యవస్థలు మన చుట్టూ ఉండాలంటే మనం తీసుకోవాల్సిన చొరవలు ఎన్నో ఉన్నాయి. అవి ఒక్కొక్కటిగా నెరవేరితే, చల్లదనంతో కూడిన, ఆరోగ్యవంతమైన, సుస్థిరమైన భవిష్యత్తు మనదే అవుతుంది.

# తీరప్రాంత పరిరక్షణలో నౌకాదళ అసమాన సేవలు

భారత నావికాదళం దేశం యొక్క సముద్ర సరిహద్దులను భద్ర పరచుటలో, ఓడరేవు సందర్శనల ద్వారా, భారతదేశం అంతర్జాతీయ సంబంధాలను విస్తరించుటంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. భారతదేశ నావికా దళం భారత సైనిక దళాల యొక్క సముద్ర విభాగం. భారతదేశ రాష్ట్రపతి నౌకాదళానికి సర్వ సైన్యాధ్యక్షుడు. కేవలం దేశ రక్షణకే కాకుండా మానవతా సహాయాలకు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నపుడు సహాయం కొరకు భారత ప్రభుత్వం నేవీని వినియోగిస్తుంది. ఉమ్మడి వ్యాయామాలు, మానవతావాద మిషన్లు, విపత్తు ఉపశమనం మొదలైనవి వారి కర్తవ్యాలు. భారత దేశంలో క్రీ. పూ. 2300లో ప్రస్తుత గుజరాత్ లోని మంగ్రోల్ దగ్గర మొట్టమొదటి నౌకాతీరం నిర్మించ బడినది. క్రీ.పూ. 4వ శతాబ్దంలో మౌర్య సామ్రాజ్యంలో మొదటిసారి నౌకా విభాగాన్ని ఏర్పరిచారు. చంద్రగుప్త మౌర్యుడి ప్రధాన మంత్రి అయిన చాణక్యుడు తాను రచించిన అర్థ శాస్త్రంలో నవాధ్యక్ష పేరుతో నదీ జలాల వినియోగం గురించి నిర్దేశించాడు. బ్రిటిషు ప్రభుత్వం భారత దేశాన్ని పాలిస్తున్నప్పుడు 1830లో రాయల్ ఇండియన్ నేవిని ఏర్పరిచారు. ఇది 1946 నాటికి 78 ఓడలు, 2000 మంది సిబ్బంది కలిగి ఉండేది. 26 జనవరి 1950 న భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చిన రోజున నౌకా దళానికి ఇండియన్ నేవిగా, వాహకాలకు ఇండియన్ నావల్ షిప్ గా పేరు పెట్టారు. 1961లో జరిగిన ఆపరేషన్ విజయ్ లో ఇండియన్ నేవి మొట్ట మొదటి సారి యుద్ధంలో పాల్గొన్నది. 1965లో జరిగిన భారత్ – పాక్ యుద్ధంలో నేవి ఎక్కువ పాల్గొనక పోయిన తీర ప్రాంతాల పరిరక్షణలో కీలకపాత్ర వహించింది. 1971లో జరిగిన భారత్ – పాక్ యుద్ధంలో నేవి విశిష్టమైన పాత్ర పోషించింది. ఈ యుద్ధంలో పాకిస్తాన్ దగ్గర ఉన్న అత్యంత ప్రమాదకరమైన పి ఎన్ ఎస్ ఘాజి జలాంతర్గామిని ధ్వసం చేసి సముద్రంలో ముంచి వేసిన ఘనత ఐ ఎన్ ఎస్– రాజ్ పుత్ కు దక్కుతుంది. ఐ ఎన్ ఎస్ నిర్ఘాట్, ఐ ఎన్ ఎస్ నిపత్ లు కరాచీ పోరను చుట్టిముట్టి మిగిలిన పాకిస్తాన్ పోర్టులతో రాకపోకలను, పాక్ సైన్యానికి సహాయాన్ని అడ్డుకొని భారత దేశానికి విజయాన్ని అందించడంలో ముఖ్యపాత్ర వహించాయి. 2004లో దక్షిణ భారత దేశాన సునామి సంభవించి నపుడు కొద్ది గంటల్లోనే నేవి 27 నౌకలు, 19 హెలీకాప్టర్లు, 06 యుద్ధ విమానా నౌకలు, 5000 మంది సిబ్బందితో ముందుగా సహాయ చర్యలు చేపట్టింది. నేవి చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున సహాయ చర్యలు చేపట్టడం ఇదే ప్రథమం. ఆధునిక భారతీయ నౌకాదళం హిందూ మహాసముద్ర ప్రాంతంలో తన స్థానాన్ని మెరుగు పరిచేందుకు వేగవంతమైన పునర్నిర్మాణంలో భాగంగా ఉంది. ఈ నివేదిక ప్రకారం 58,000 మంది సిబ్బంది, విమాన వాహక నౌక, పెద్ద రవాణా ఓడ, 15 యుద్ధ నౌకలు, 8 గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్లు, 24 కొర్వెట్టెలు, 13 సంప్రదాయ జలాంతర్గాములు, 1 అణు దాడి జలాంతర్గామి, 30 పెట్రోల్ ఓడలు, వివిధ సహాయక నౌకలు మొదలైనవి భారత నావికా దళంలో భాగం. భారత నావికా దళంలో తూర్పు కమాండ్ – విశాఖపట్నం, పశ్చిమ కమాండ్ – ముంబాయి దక్షిణ కమాండ్ – కోచి, అండమాన్ నికోబార్ నావల్ – పోర్ట్ బ్లెయిర్ అనే 4 కమాండ్ లు ఉన్నాయి. 1985 నుండి అణు జలాంత ర్గాములను నిర్మించడానికి కల్పాక్కం వద్ద ఉన్న అణు కేంద్రంతో కలసి నేవి కృషి చేస్తోంది. 1987లో భారత నౌకా దళంలో జలాంతర్గాముల విభాగాన్ని ఏర్పాటు చేశారు. జలాంత ర్గాముల నుండి టర్పీడో అను క్షిపణులను ప్రయోగిస్తారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన మొట్ట మొదటి సబ్ మెరైన్ – ఐ ఎన్ ఎస్ షల్కి. 8 డిసెంబర్ 1967లో భారత నౌకా దళంలో ప్రవేశ పెట్టబడిన తొలి జలాంతర్గామి – ఐ ఎన్ ఎస్ కల్వరి. జలయుద్ధం చేయాల్సి వచ్చినప్పుడు, భారత నావికా దళానికి ఎంతగానో ఉ పకరిస్తుందని భావిస్తున్న ఎలక్ట్రానిక్ టోర్పెడో 'వారుణాస్త్ర' స్వదేశీ పరిజ్ఞానంతో భారత్ అభివృద్ధి చేసిన జలాంతర్గామి విధ్వంసక టార్పెడో. భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థకు చెందిన నేవల్ సైన్స్ అండ్ టెక్నోలాజికల్ లేబొరేటరీ ఈ హెవీవెయిట్ టార్పెడోను అభివృద్ధి చేసింది. సముద్ర గర్భంలో... శత్రు దేశపు సబ్ మెరైన్ ధ్వంసం చేసే టార్పెడో ఇది. ఓడనుండి ప్రయోగించే రకపు వారుణాస్త్రను 2016 జూన్ 26న న భారత నౌకాదళంలో చేర్చుకున్నారు. యుద్ధ నౌక నుంచే ఈ హెవీ వెయిట్ టార్పెడోను సముద్రంలో దాగి ఉన్న శత్రు దేశపు జలాంతర్గామిపై ప్రయోగించవచ్చు. 95 శాతం స్వదేశీ పరిజ్ఞానంతో తయారైంది. ప్రపంచంలో జీపీఎస్ ఆధారంగా దూసుకుపోయే ఏకైక టార్పెడోగా వారుణాస్త్ర వినుతికెక్కింది. ఐ ఎన్ ఎస్ కల్వరి – 14 డిసెంబర్ 2017న, ఖండేరి సెప్టెంబర్ 2019న, కరంజ్ మార్చి 2021న, వేలా నవంబర్ 2021న, వాగిర్– నవంబర్ 2020లో ప్రారంభించ బడింది. 2023 జనవరి 23న వగీర్ జల ప్రవేశం చేయడంతో, భారత నౌకాదళంలో చేరి, భారతదేశం జలాంతర్గామి నిర్మాణ దేశంగా తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంది. వగీర్ అంటే ఇసుక సొరచేప. ఐఎన్ఎస్ వగీర్‌లో ప్రపంచంలోని అత్యుత్తమ సెన్సార్‌లు ఉన్నాయి.

# అమ్మపూజకు అనువైన మాసం ఆషాఢం

జ్యోతిష శాస్త్ర ప్రకారం ప్రతి మాసం నిర్ణయం ఆ మాసంలో పౌర్ణమి రోజున వచ్చే నక్షత్రం ఆధారంగా చేయబడుతుంది. చైత్ర పౌర్ణమి రోజున చంద్ర సంచారము చిత్తా నక్షత్రం అవుతుంది. కనుక ఆ మాసానికి చైత్ర మాసమని, విశాఖ నక్షత్రమందు సంచరించుట వల్ల వైశాఖ మాసం అని, ఇలా పన్నెండు మాసాలు పౌర్ణమిలలో చంద్రుని సంచారం ఆధారంగా పేర్లను నిర్ణయించారు. చంద్రుడు పౌర్ణమి రోజున పూర్వాషాఢ /ఉత్తరాషాఢ నక్షత్ర సమీపాన సంచరించే మాసం ఆషాఢ మాసం. దీనిని శూన్య మాసం అంటారు. వైశాఖ, జ్యేష్ట మాసాలు వివాహాలు, గృహ ప్రవేశాలు, ఉపనయనాలు వంటి శుభకార్యాలతో కళకళలాడితే అషాఢమాసం వాటన్నింటికీ విరామం ప్రకటించే మాసం. ఆషాఢ మాసము తెలుగు సంవత్సరంలో నాలుగవ నెల. ఈ నెలలో పౌర్ణమినాడు చంద్రుడు ఉత్తరాషాఢ/పూర్వాషాఢ నక్షత్రాల సమీపంలోనికి వచ్చే నెల, ఉత్తరాయణ పుణ్యకాలం పూర్తయి సూర్యుడు మిథునరాశి నుంచి కర్కాటకరాశి లోనికి ప్రవేశిస్తాడు. దాంతో దక్షిణాయనం మొదలవుతుంది. ఆషాఢ శుద్ధ ఏకాదశి నాడు విష్ణువు పాలకడలిపై యోగనిద్రలోకి వెళ్ళే సందర్భాన్ని "తొలి ఏకాదశి"గా పరిగణిస్తారు. ఆషాఢ శుద్ధ పౌర్ణమి రోజున "గురు పౌర్ణమి"గా వ్యవహరిస్తారు. మహా భాగవతాన్ని రచించిన వేద వ్యాసుడు జన్మించిన రోజును "వ్యాస పౌర్ణమి" అని కూడా అంటారు. వ్యాసుడు వేదాల్ని నాలుగు భాగాలుగా విభజించిన రోజు కూడా ఇదేనంటారు. ఆషాడం నుండే దక్షిణాయనం, వర్షరుతువు ప్రారంభం అవుతాయి. సూర్యుడు కర్కాటక రాశి లోనికి ప్రవేశించడంతో ప్రారంభమయ్యే దక్షిణాయనం, తిరిగి మకర రాశి గతుడు కావడం వరకు, ఆరు మాసాలు ఉంటుంది. సూర్యుడు భూమధ్య రేఖకు దక్షిణంగా సంచరిస్తారు. దక్షిణాయనం ప్రీతికరం. ఉత్తరాయణం కన్నా దక్షిణాయణం లోనే పండుగలు, పబ్బాలు అధికం. ఆషాడంలో ప్రధానంగా, శుక్ల పక్ష విదియ నాడు జగన్నాథ, బలభద్ర, సుభద్ర, రథయాత్రలో నిర్వహిస్తారు. "ఆషాఢ శుద్ధ పంచమ్యాం, వచ్చెనే వృద్ధ గౌతమి... అధవా తప్పి దారేణా, ద్వాదశ్యామది తప్పదు". అని లోకోక్తి ఉంది. గోదావరి తీర వాసుల్లో పంచమి తప్పితే ద్వాదశి గోదావరి వరద రాగలరని భావన, స్కంద పంచమి నాడు సుబ్రమణ్య స్వామిని ఆరాధించే దినంగా "కుమార



షష్ఠి"గా, "భాను సప్తమి" పర్వదినాలను ఆచరిస్తారు. దశమి నాడు మహాలక్ష్మి ఆరాధిస్తారు. ప్రధానంగా శుక్ల ఏకాదశి "తొలి ఏకాదశి" అంటారు. "మహా ఏకాదశి"గా "ప్రథమైకాదశి" గా "శయన ఏకాదశి" గా పిలువబడే ఈ దినం నాడు చాతుర్మాస దీక్షలు ప్రారంభిస్తారు. ఉ త్తరాయణంలో పండగలు పబ్బాలు అధికం. అయితే దక్షిణాయనంలో ఆరోగ్య పరిరక్షణార్థం, నియమాలు ఎక్కువగా పాటించాల్సిన సమయంలో, పూర్వీకులైన పెద్దలు, వ్రతాలు ఉత్సవాలు ఎక్కువ పెట్టారు. వాటికి బోణీ వంటిది తొలి ఏకాదశి. త్రైమూర్త్య స్వరూపుడైన గురువును పూజించే దినం "గురు పూర్ణిమ" లేదా "వ్యాస పూర్ణిమ". తెలంగాణలో ఆషాడంలో "బోనాల పండుగ" జరుపు కోవడం, అనాది నుండి వస్తున్నది. భోజనానికి వికృతి అయిన బోనాన్ని అమ్మవారికి నివేదించడం గ్రామీణ ఆచారం. హైదరాబాదు, సికింద్రాబాదు, తెలంగాణ, రాయలసీమలోని కొన్ని ప్రాంతాలలో ఆషాఢ మాసంలో బోనాలు పండుగ జరుపుకో బడుతుంది. మార్పు వల్ల, ఆరోగ్యానికి హాని చేకూర్చే వ్యాధుల నుండి కాపాడే, అన్నం, బెల్లం, పెరుగు, పసుపు నీళ్ళు, వేపాకులు, బోనాల్లో చేరుస్తారు. రైతులు వ్యవసాయ పనులలో నిమగ్నమయ్యే కాలమిది. గ్రామీణులు వ్యవసాయ పనులకు వెళుతూ, తీరిక లేకుండా పని చేయాల్సి ఉన్నందున, విత్తడానికి అనువైన కాలం అయినందున, వైవాహిక జీవితం ధ్యాస నుండి మళ్ళించేందుకు, అత్తవారింటికి అల్లుడు వెళ్లకూడదనే నియమం పెట్టారు. పూర్వకాలంలో వ్యవసాయమే జీవనాధారం. సంపాదన మాట అటు నుంచి తినడానికైనా కొన్ని గింజలు ఉండాలని, కొత్త వలపు మోజులో పడి జీవనాధారమైన వ్యవసాయాన్ని ఎక్కడ నిర్లక్ష్యం చేస్తారో. అనీ ఈ నిబంధన పెట్టారు. అంతే కాదు ఈ మాసంలోని వాతావరణంలో చాలా మార్పులు చోటు చేసుకుటాయి. చల్లని వాతావరణం వల్ల బ్యాక్టీరియా, వైరస్లు అంటువ్యాధులుగా బాగా ప్రబలుతాయి. ఇలాంటి సమయంలో కొత్త పెళ్ళి కూతురు గర్భం దాల్చితే, పుట్టబోయే బిడ్డమీద వాటి ప్రభావం ఉంటుందనేది శాస్త్రీయ నమ్మకం. పిండానికి తొలి మూడు నెలలు చాలా ముఖ్యం. ఆ సమయంలోనే అవయవాలు ఏర్పడతాయి. జన్మించిన సమయం కన్నా, గర్భధారణ సమయం ముఖ్యమని పూర్వకాలంలో భావించేవారు. ఆషాఢంలో గర్భం దాల్చితే తొమ్మిది నెలలకి అంటే చైత్రం పూర్తవుతుంది. ఆ సమయంలో ఎండకు పుట్టిన పిల్లలు, బాలింతలు తట్టుకోలేదని ఈ నియమం పెట్టారు. అలాగే ఒక నెల వియోగం తర్వాత కలుసుకుంటే అన్యోన్యత దాంపత్యాన్ని పొందుతారని అని కూడా అంటారు. కావున ఈ నెలలో వధువు పుట్టింట్లో ఉండడమే క్షేమమని, పెద్దలు ఆధారంగా పెట్టారు. దీన్ని అనారోగ్య మానంగా పేర్కొంటారు. అందుకే కొత్తగా వివాహం అయిన నవ వధువులు, అత్త వారిళ్ళలో కాకుండా, తల్లిగారిళ్ళలో నెల రోజులు ఉండే సంప్రదాయం, ఇంకా కొనసాగుతూనే ఉంది. ఆషాఢ మాసంలో నవదంపతులు కలవ కూడదనే ఆచారాన్ని మనదేశం లోని హైందవేతర మతస్తులు కూడా కొన్నిచోట్ల పాటిస్తుంటారు. ఈ మాసంలో పాదరక్షలు, గొడుగు, ఉప్పు, దానం చేస్తే మంచి ఫలితాలు లభిస్తాయి. స్నానం, దానం జపం సత్కర్మల ఆచరణకు ముఖ్యమైన మాసం. గృహ నిర్మాణ ఆరంభాలకు శుభ సూచకమైన మాసంగా చెప్పబడింది. ఆషాఢంలో గృహ నిర్మాణం ప్రారంభిస్తే భృత్య, రత్న, పశు ప్రాప్తి కలుగుతుందని మత్స్యపురాణం వివరిస్తున్నది. ఆషాడంలో ఒక్కసారైనా గోరింటాకు పెట్టుకోవడం, ములగ కూర తినడం, అనపప్పు వాడకాలు, ఆచారాలు ఉన్నాయి. రామ కిష్టయ్య సంగన భట్ల...

# మారక ద్రవ్యాల వినియోగానికి అడ్డుకట్ట అనివార్యం

ప్రపంచాన్ని మాదక ద్రవ్యాల ముక్తం చేయాలన్న లక్ష్యాన్ని సాధించేందుకు సహకారాన్ని, చర్యలను బలోపేతం చేసేందుకు ప్రతి ఏడాది 26 జూన్న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమరవాణా వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ డిసెంబర్ 7, 1987న చేసిన తీర్మానం 42/112 ద్వారా ప్రతి సంవత్సరం జూన్ 26వ తేదీని అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవంగా జరపాలని నిర్ణయించింది. ఈ తీర్మానం 1987 ఇంటర్నేషనల్ కాన్ఫెరెన్స్ ఆన్ డ్రగ్ అబ్యూస్ అండ్ ఇల్లిసిట్ ట్రాఫికింగ్ నివేదిక ఇతర అంశాల పై మరికొన్ని చర్యల కోసం సిఫార్సు చేసింది. ప్రపంచ వ్యాప్తంగా ది యునైటెడ్ నేషన్స్ ఆఫీస్ ఆన్ డ్రగ్స్ అండ్ క్రైమ్ (యూఎన్ఓడిసి) ఈ రోజున మత్తు పదార్థాల వల్ల ఏర్పడే సమస్యల పట్ల చైతన్యం కోసం అనేక అవగాహన కార్యక్రమాలను చేపట్టింది. ప్రతి ఏటా జూన్26న ప్రపంచ వ్యాప్తంగా మాదక ద్రవ్యాలను స్వాధీన పర్చుకుని దేశ దేశాల్లో బహిరంగంగా వాటిని తగులబెట్టడం, బహిరంగ సభలు, ప్రదర్శనల ద్వారా ప్రజలను చైతన్యపర్చడం మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించడం వంటి చర్యలను పెద్ద ఎత్తున ఐరాస ప్రోత్సహిస్తోంది. మాదకద్రవ్యాలు మానసికస్థితిపై ప్రభావం చూపడమే కాకుండా శరీరంలోని అన్ని అవయవాలను అస్తవ్యస్తం చేస్తాయి. వాటికి బానిసలై ఒక్కసారిగా దూరమైన వారి ప్రవర్తన చాలా భిన్నంగా ఉంటుంది. వీటికి అలవాటు పడి ప్రాణాలు కోల్పోతున్న వారెందరో. ఇంతకుముందు ఇరవై అయిదేళ్ల వయస్సులో వ్యసనాలకు లోనైన వారు ఇప్పుడు పదహారేళ్లకే ఈ పదార్థాలను వాడుతున్నారని నివేదికలు చెబుతున్నాయి. మత్తు పదార్థాల వాడకం వల్ల మెదడులో కొన్ని రసాయనాలు విడుదలవుతాయి. వాటిని ఎండార్ఫిన్స్ అంటారు. 'మత్తు' ఉంటేనే ఎండార్ఫిన్స్ విడుదలవుతాయి. అవి దొరకని సమయంలో వారు నీరసంగా కనిపిస్తారు. కుటుంబ విలువలు విచ్ఛిన్నం కావడం, కుతూహలం, పిచ్చెక్కిస్తున్న పోటీ, భావోద్వేగ సమస్యలు, నిత్య జీవిత సమస్యల ఒత్తిడులు, చేతిలో డబ్బు బాగా ఆడడం యువకులలో, పెద్దలలో, వృత్తి నిపుణులలో మాదక ద్రవ్యాల వినియోగం పెరుగుతుండడానికి మరికొన్ని కారణాలు. మహిళలు చాలా మంది కోక్‌కు అలవాటు పడిపోతున్నారు. దానిని ఒకసారి వాసన చూస్తే ఆకలి నశిస్తుంది. చాలా గంటల పాటు శక్తివంతంగా వుండేటట్లుగా చేస్తుంది. మహిళలు అనేక సమస్యల నుంచి తప్పించు కోవడానికి కూడా ఒక మార్గంగా మాదక ద్రవ్యాలను ఆశ్రయిస్తున్నారు. మాదక ద్రవ్యాల మీద ఆధారపడటం వల్ల జీవ రసాయనికంగా, మానసికంగా, సామాజికంగా దెబ్బతినడం, మందులలోని రసాయనిక పదార్థాలు నాడీ వ్యవస్థ మీద దాడి చేయడం, తీవ్రమైన ప్రవర్తనలు, కాలక్రమంలో ఆత్మీయులతో సంబంధాలు విచ్ఛిన్నం కావడం జరుగుతాయి. భారతదేశంలో కొకైన్‌పై వ్యసనపడుతున్న వారి సంఖ్య రానురానూ పెరుగుతోందని అధికారులు నిర్ధారిస్తున్నారు. UNODC వరల్డ్ డ్రగ్ రిపోర్ట్ ప్రకారం, 2020లో 275 మిలియన్ల మంది డ్రగ్స్ వాడారు. 36 మిలియన్ల మంది డ్రగ్స్ వినియోగ రుగ్మతలతో బాధపడుతున్నారు. డ్రగ్స్ ఆరోగ్యాన్ని నాశనం చేస్తున్నాయి మరియు భవిష్యత్తును దొంగిలిస్తున్నాయి, డ్రగ్స్ వాడకం మాత్రమే 2019లో దాదాపు అర మిలియన్ల మందిని చంపింది. గంజాయి చౌకగా దొరకడంతో చాలా మంది దీనికి బానిసలవుతున్నారు. మహారాష్ట్రకు చెందినవారే ఎక్కువగా ఈ పంట సాగుచేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో అమాయక గిరిజనులకు మాయమాటలు చెప్పి వారి భూములను తక్కువధరకు కౌలుకు తీసుకుని అందులో నిషేధిత గంజాయి పండించి దొడ్డిదారిన రూ. లక్షలు గడిస్తున్నారనే ఆరోపణలున్నాయి. రసాయనిక పరమైన మందులతో భారతదేశానికి వచ్చి గంజాయి లాంటి వాటిని తిరిగి తీసుకువెళ్లే విదేశీ పర్యాటకుల నుంచి వీటికి ఎక్కువ గిరాకీ లభిస్తోంది. 25 శాతం మంది శారీరక సమస్యలకు గురవుతారు. 42 శాతం ఒత్తిడికి, మానసిక సమస్యలతో బాధపడతారు. 25 శాతం మంది భార్యల నుండి విడాకులు కోరుతున్నారు. 40 శాతం నేరపూరిత ఆలోచనలతో గడుపుతున్నారు. యువత 45 శాతానికి పైగా సెక్స్ లో విఫలమవుతున్నారు. 24 శాతం మంది స్థూలకాయంలాంటి సమస్యలతో బాధపడుతుంటారు. మద్యం మత్తులోనే 90 శాతం నేరాలు. ఘోరాలు జరుగుతున్నాయి. మాదక ద్రవ్యాలు నల్ల బజారులో అందుబాటులో ఉంటున్నాయి. వివిధ ప్రాంతాలలో సంకేత నామాలతో చెలామణిలో ఉన్నాయి, నల్లమందు, మార్ఫిన్, హెరాయిన్, చరస్, గంజాయి, మారిజువానా, కొకైన్, ఎల్ఎస్‌డీ ఇందులో ముఖ్యమైనవి. వీటిని కొందరు అక్రమ వ్యాపారాలతో దొంగ రవాణాకు పాల్పడుతూ కోట్లాది రూపాయలను గడిస్తుంటే, యువత వానిని వినియోగిస్తూ చెడిపోతున్నారు. వీటికి అలవాటు పడిన విద్యార్థులు, యువకులు చదువులు వదిలి సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులవుతున్నారు. ఒకసారి దీనికి బానిసలైన తర్వాత వీటిని సంపాదించడానికి ఎంతటి అకృత్యాలు, నేరాలు చేయడానికైనా వారు వెనుకాడరు. మాదక ద్రవ్యాల నిరోధానికి భారత ప్రభుత్వం నార్కోటిక్స్, డ్రగ్స్ అండ్ సైకోట్రాపిక్ సబ్స్టెన్సస్ చట్టాన్ని చేసింది. ఈ మత్తు మందులు పండించేవారు, వ్యాపారం చేసేవారు, కలిగివున్నవారు చట్టపరంగా కఠినంగా శిక్షార్హులు. మారక ద్రవ్యాల వినియోగానికి అడ్డుకట్ట వేస్తూ, మాదక ద్రవ్యాలు తీసుకునే వారిని నేరస్థుల్లా చూడటం మానేసి, వారిని డీఅడిక్ట్ చేసేందుకు సహకారం అందించాల్సిన అవసరముంది.

దీనికి తల్లి తండ్రులు, డాక్టర్లు, సమాజం, మీడియా కూడా సహకారం అందించాలి.

# వరదాయిని వారాహి దేవి

ఆషాఢ శుద్ధ పాడ్యమి నుంచి ఆషాఢ శుద్ధ నవమి వరకు గల తిథుల రాత్రి సమయంలో వారాహీ అమ్మవారిని పూజిస్తారు. వీటిని గుప్త నవరాత్రులు అంటారు. వారాహి దేవి అమ్మవారి శక్తి రూపాలలో ఒకటి. ఈమెను సప్త మాతృకలలో ఒకావెంగా, దశ మహావిద్యలలో ఒకామెగా కొలుస్తారు. బ్రాహ్మి, మాహేశ్వరి, కౌమారి, వైష్ణవి, వారాహి., ఇంద్రాణీ, చాముండి, వంటి సప్త మాతృకలలో వారాహి ఒకరు. వారాహి దేవి వరాహ ముఖం అనగా పంది ముఖం కలిగి, చక్రం, కత్తి ధరించి భక్తులకు దర్శనమిస్తోంది. లలితా సహస్ర నామాలలో వారాహి దేవి నామం ఉండటం కనిపిస్తుంది. వారాహి దేవిని శైవులు, వైష్ణవులు, శాక్తేయులు పూజిస్తారు. పూర్వం హిరాణ్యాక్షుడు అనే రాక్షసుని సంహరించి, భులోకాన్ని ఉద్ధరించిన విష్ణువు అవతారవే వరాహమూర్తి. ఆ వరాహమూర్తికి ఉన్న స్త్రీతత్వమే వారాహి అంటారు. వారాహీ అమ్మవారు అంటే భూదేవి. వరాహుని స్త్రీతత్వమే వారాహి. శ్రీ వరాహస్వామి వారి స్త్రీతత్వముగా వారాహీ తల్లిగా మన పురాణాలు పేర్కొన్నాయి. మన ధర్మ సాహిత్య గ్రంథాల్లో శ్రీ వరాహస్వామికి తల్లి గా ప్రకటితమవుతుంది. దేవీ భాగవతం, మార్కండేయ పురాణం, వరాహ పురాణం వంటి పురాణాలలో ఈమె ప్రసక్తి కనిపిస్తుంది. ఆయా పురాణాలలో అంధకాసురుడు, రక్తబీజుడు,

శుంభ నిశుంభులు వంటి రాక్షసులను సంహరించడంలో ఆమె పాత్ర స్పష్టంగా కనిపిస్తుంది. లలితాదేవికి సైన్యాధిపతిగా వారాహిదేవిని వర్ణిస్తారు. అందుకే ఈమె ప్రస్తావన లలితా సహస్ర నామంలో కూడా కనిపిస్తుంది. వారాహి రూపం దాదాపుగా వరాహమూర్తినే పోలి ఉంటుంది. ఈమె శరీరఛాయను నల్లని మేఘ వర్ణంలో ఉన్నట్లు పేర్కొంటారు. సాధారణంగా ఈ తల్లి వరాహ ముఖంతో, ఎనిమిది చేతులతో కనిపిస్తుంది. అభయవరద హస్తాలత శంఖము, పాశము, హలము వంటి ఆయుధాలతో దర్శనమిస్తుంది. నామ స్తోత్రంలో వారాహీ ధరణీ ధ్రువా అని కనిపిస్తుంది. దేశంలోని వివిధ ప్రాంతాలలో ఈమె ఆలయాలు ఉన్నప్పటికీ చౌరాసి (ఒడిశా), వారణాసి, మైలాపూర్ (చెన్నై)లో ఉన్న ఈమె ఆలయాలకు ప్రాధాన్యత ఎక్కువ. వారాహి అమ్మవారు వారణాసికి గ్రామ దేవత. అంటే వారణాసిని ఎల్లప్పుడూ రక్షిస్తూ ఉండే దేవత. ఈమెకు వారణాసిలో ఒక విచిత్రమైన దేవాలయం ఉంది. ఆషాఢ శుద్ధ పాడ్యమి నుంచి ఆషాఢ శుద్ధ నవమి వరకు గల తిథుల రాత్రి సమయంలో వారాహీ అమ్మవారిని పూజిస్తారు. వీటిని గుప్త నవరాత్రులు అంటారు. ఆషాఢ శుద్ధ పాడ్యమి నుండీ వారాహీ నవరాత్రులు ప్రారంభం కానున్నాయి. అమ్మవారిని చిత్రాన్ని పరిశీలిస్తే, హలము (నాగలి), ముసలము (రోకలి) ధరించి కనిపిస్తుంది. నాగలిని భూమిని దున్నడానికి ఉపయోగిస్తే, రోకలిని ధాన్యం దంచడానికి వాడతారు. నుంచి పురాణాల ప్రకారం సస్య శామలం కావడానికి భూమాత రూపమైన వారాహీ దేవతను పూజించడం ఆనవాయితీగా ఉంది. అమ్మవారిని పూజిస్తే అన్ని కోరికలను నెరవేర్చు తుంది. భూతగాదాలను నివారిస్తుంది, పరిష్కరిస్తుంది. దేశం సుభిక్షంగా ఉండాలని, అందరూ చల్లగా ఉండాలని, ధర్మం వైపు మనం నడవాలని... అమ్మ మహా వారాహినిని పూజించడం సత్సాంప్రదాయం.

# కనీస వేతనం ఉద్యోగ భద్రత గ్రాటిటీ అమలుకై జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**-సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య**



నాగర్ కర్నూల్ జూన్ 25(వుదయం ప్రతినిధి) కనీస వేతనం ఉద్యోగ భద్రత గ్రాటిటి అమలు కోసం దేశవ్యాప్తంగా జూలై 9వ తేదీన జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శ్రీ శిశు సంక్షేమ అధికారి రాజేశ్వరి పీడీ గారికి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాలను ఉద్దేశించి పొదిల రామయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను విచ్చిన్నం చేసే అనేక చట్టాలను తీసుకువచ్చి కార్మిక వర్గాన్ని విచ్చిన్నం చేసిందని దీని మూలంగా 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా మార్చి కార్మికులకు హక్కులు లేకుండా ప్రశ్నించే తత్వాన్ని లేకుండా చేసిందని ఆయన అన్నారు.. అందులో భాగంగా 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించి అంగన్వాడీలను కార్మిక చట్టాల పరిధిలోకి తేవాలి.. అంగన్వాడీల పర్మినెంట్ పైన గుజరాత్ హైకోర్టు ఆదేశాలను సుప్రీంకోర్టు పరిగణలోకి తీసుకొని అంగన్వాడీ టీచర్లకు గ్రాటిటి అమలుపై నిర్ణయం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు అంగన్వాడీ టీచర్లకు మరి హెల్పర్లకు కనీస వేతనం 26,000 టీచర్లకు 32000 అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని నెలకు పెన్షన్ 9000 చెల్లించాలని ఐసిడిఎస్ ను బలహీన బలహీనపరిచే కార్పొరేట్ ప్రమేయం నగదు బదిలీ పిఎంపి మొబైల్ అంగన్వాడి సెంటర్లను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు.. దానిలో భాగంగా ఇతర సమస్యలు పరిష్కరించాలని దేశవ్యాప్తంగా జూలై 9 జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో అంగన్వాడి టీచర్లు హెల్పర్లు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా నాయకురాలు పార్వతమ్మ కృష్ణమ్మ వెంకటమ్మ అలివేల భాగ్యమ్మ సునీత కవిత అనిత వరలక్ష్మి కృష్ణవేణి లక్ష్మి శిరీష సుగుణ తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక ఇబ్బందుల్లో 1962 సిబ్బంది





నారాయణపేట టౌన్ జూన్ 25(వుదయం ప్రతినిధి) నెలల తరబడి జీతాలు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో 1962 సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటుందని ప్రభుత్వం దీనిని గ్రహించి వెంటనే జీతాలు చెల్లించాలని సిబ్బంది ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. అరకొర జీతాలు ఆర్థిక స్తోమత లేని మధ్య తరగతి కుటుంబాలు పలు జిల్లాలలో మూగ జీవాలకు వైద్యం అందిస్తున్న ప్రభుత్వం తమను మాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాహన సిబ్బంది పరిస్థితి చెప్పలేనిది, తీరనిది మాకు జీతా లు ఇవ్వండి మహాప్రభో అని జీతాలు రాని సంచార వైద్య లు, వాహన సిబ్బంది వేడుకుంటున్నారు.

ఈ సందర్భంగా పశు వైద్యురాలు మాట్లాడుతూ పాడి సంపద వరి రక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 1962 సంచారం పశు వైద్య వాహనాల్లో విధులు నిర్వహిస్తున్న వైద్యులు సిబ్బందికి కొన్ని నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడు తున్నాము అన్నారు. గత ప్రభుత్వం 2017 లో పశువులకు వైద్య సేవలు అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 100 వాహనాలు ఏర్పాటు చేసింది. 1962 సంచార పశు వైద్య వాహ నం ద్వారా పశువులకు సకాలంలో వైద్య సేవలు అందించడంతో గ్రామాల్లో పశు మరణాలు తగ్గుముఖం పట్టాయి. మూగజీవాలను కాపాడుతున్న మమ్మల్ని మాత్రం పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం గత ఏడాది 1962 వాహనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించకపోవడంతో మందుల కొరత ఏర్పడిందని ఉన్న మందులతో సిబ్బంది పశువులకు వైద్య సేవలు అందిస్తున్నా సిబ్బందికి సకాలంలో వేతనాలు అందడం లేదన్నారు. 1962 వాహనాల బలోపేతానికి నిధులు మంజూరు చేసి మందుల కొరత నివారించి సిబ్బందికి సక్రమంగా వేతనాలు చెల్లించాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. 2017 వ సంవత్సరం నుండి ఇంతవరకు ఎలాంటి ఇంక్రిమెంట్లు కూడా ఇవ్వలేదని, సమాన పనికి సమాన జీతం ఇన్వాలని కోరారు. ఈ ఆర్థిక సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కూడా మాకు ఎలాంటి నిధులు కేటాయించలేదని వారు గుర్తు చేశారు. జీతాలు వెంటనే చెల్లించాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తామని వారు ఈ సందర్భంగా ప్రభుత్వానికి హెచ్చరించారు. సకాలంలో జీతాలు ఇచ్చి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# నివాసాల మీదగా 11 కెవి విద్యుత్ లైన్ వద్దు:మందా సైదులు సిపిఎం పార్టీ మధిర మండల కార్యదర్శి



మధిర జూన్ 25 (వుదయం ప్రతినిధి) మధిర మండలం కంభంపాడు గ్రామానికి చెందిన ప్రజలు జనావాసాల మీదగా విద్యుత్ 11 కెవి లయన్ ఏర్పాటు చేయడానికి వ్యతిరేకిస్తూ దానిని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక విద్యుత్ శాఖ ఏడి కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఏడి కార్యాలయ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మధిర మండల కార్యదర్శి మందా సైదులు మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలిగించే విద్యుత్ లైను గ్రామం బయట నుండి ఏర్పాటు చేయాలని ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఎం గ్రామ నాయకులు బాజినేని వెంకట నరసయ్య, బడిత్య లాలు, అంగడాల అమరయ్య, షేక్ లాల్ సాహెబ్, నాగులు మీరా,రవి గ్రామస్తులు పాల్గొన్నారు.

# డ్రగ్స్. మహమ్మారి....

- అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దు..
- మాదక ద్రవ్యాల రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 25వుదయం ప్రతినిధి): బూర్గంపాడు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు బూర్గంపాడు ఎస్సై నాగ భిక్షు ఆధ్వర్యంలో యువత,విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్యసాధనకై కృషి చేయాలని బూర్గంపాడు ఎస్ఐ నాగ బిక్ష అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ అవగాహనా వారోత్సవాల్లో భాగంగా మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే ఆరోగ్య ప్రభావాలు,ఆర్థిక,సామాజిక దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తూ జిల్లా పోలీసు శాఖ తరఫున నిత్యం అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత,విద్యార్థులు మాదకద్రవ్యాలు లాంటి చెడు వ్యసనాలకు బానిసలై తమ అమూల్య జీవితాన్ని నాశనం చేసుకోవద్దని అన్నారు. విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలని అన్నారు. మత్తు పదార్థాలైన గంజాయి,డ్రగ్స్ వంటివి తీసుకుంటే ఆరోగ్యంపై పడే హానికర ప్రభావాలతో పాటు ఆర్థిక నష్టాలు,సమాజంలో గుర్తింపు గౌరవం ఉండదని సూచించారు. ఈ డ్రగ్స్ నిర్మూలన కొరకు జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలని అన్నారు. యవత,విద్యార్థులు మత్తు పదార్థాలకు, గంజాయికి దూరంగా ఉంటూ భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో ఉండాలని పిలుపునిచ్చారు.

మండలంలో ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లయితే వెంటనే పోలీసులు వారికి సమాచారం అందించాలని అన్నారు. అనంతరం మిషన్ పరివర్తన్ మాదక ద్రవ్యాల సమాజ నిర్మూలనే లక్ష్యంగా తయారు చేయాలని అన్నారు. డ్రగ్స్. మహమ్మారి బారిన పడకుండా ప్రతి ఒక్కరూ సైనికుల వలె పాటుపడాలన్నారు.

ఈ కార్యక్రమంలో బూర్గంపాడు ఎస్సై టు నాగ బిక్షు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గుగ్గులో చినియా, వారి సిబ్బంది విద్యార్థులు, లెక్చరర్స్ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ, జూన్ 25(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రంలోని పీఎం శ్రీ ఎంపీపీ ఎస్ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం తనిఖీ చేశారు. ముందుగా ప్రాథమిక పాఠశాలలోని తరగతి గదులను సందర్శించి అక్కడున్న ఉపాధ్యాయులు, విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఈ విద్యా సంవత్సరానికి గాను ఎంత శాతం విద్యార్థుల ఎన్ రోల్ మెంట్ అయిందని, కొత్త యూనిఫామ్స్ విద్యార్థులకు ఇచ్చారా, ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారనే వివరాలను ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో పాఠ్యాంశాలు చెబుతున్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఉన్నత పాఠశాలలోని 6, 9వ తరగతు లను కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. పాఠశాల ప్రాంగణంలోని మధ్యాహ్న భోజనం వంట గది వద్ద వంటలు కలెక్టర్ పరిశీలించారు. అక్కడే ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ చిన్నారుల హాజరు ను పరిశీలించి కేంద్రంలో అందిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులతో కొద్దిసేపు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో డాక్టర్ కె.నారాయణ, స్థానిక తహసిల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, ఎంఈవో రాజేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గంటల వీరయ్యకుంటపై మంత్రి బంధువు కన్ను

**కబ్జాకు అడ్డుగా ఉన్న హరితహారం చెట్ల నరికివేత**

**జేబితో చెరువు కట్ట స్వల్పంగా ధ్వంసం**

**పట్టించుకోని అధికారులు**





చంద్రుగొండ, జూన్ 25వుదయం ప్రతినిధి): భద్రాద్రికొత్తగూడెం జిల్లా, చంద్రుగొండ మండలం, అయ్యన్నపాలెం గ్రామంలో గంటలవీరయ్యకుంటపై రాష్ట్ర మంత్రి సమీపబంధువు కన్ను పడింది. చెరువును నేరుగా ఆక్రమిస్తే ఇబ్బందులు వస్తాయనే ఆలోచనతో ముందస్తుగా చెరువు కట్టపై, ప్రక్కకు ఉన్న హరితహారం చెట్లను జేసిబి సహాయంతో పట్టపగలే బుధవారం తొలగించాడు. అదును చూసి కొంచం, కొంచంగా చెరువు కట్టను సైతం తవ్వడం ప్రారంభించగా అటుగా గ్రామస్తులు, ఆయకట్టు రైతులు గమనించటంతో జేసిబిని, ట్రాక్టర్లను తన పొలం ప్రక్కగా ఉన్న రైతుల భూముల ను ఆక్రమించేందుకు జేసిబితో గట్టుపై ఉన్న పెద్ద, భారీ వృక్షాలను సైతం నేలమట్టం చేశాడు. ఇదంత మండల కార్యాలయాలకు కూతవేటు దూరంలోనే ఉన్నా కనీసం మండల స్థాయి అధికారులు కన్నెత్తి చూడకపోవడంపై గ్రామస్తులు, ఆయకట్టు రైతులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మంత్రి సమీప బంధువు చెరువు, భూముల ఆక్రమణ చేస్తుండటంతో అధికారులు సైతం అటువైపు వెళ్లేందుకు భయపడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. సామాన్యులు చిన్న మొక్కను నరికితే కేసులు పెట్టే అధికారులు హరితహారం చెట్లను పెద్ద సంఖ్యలో నరికి, ముక్కలు, ముక్కలుగా రంపాలతో చేసిన పట్టంచుకోకపోవడం వెనుక ఎవరిహస్తం ఉందనేది బహిరంగ రహస్యంగా మారింది. గ్రామంలో పట్టపగలే ఇదంత నడుస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన వ్యక్తిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, ఆయకట్టు రైతులు కోరుచున్నారు

# పాస్టర్ల ఫెలోషిప్ ప్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే



దమ్మపేట, జూన్ 25వుదయం ప్రతినిధి): అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం మందలపల్లి గ్రామం లోని బైబిల్ మిషన్ చర్చ్ ప్రార్థనా మందిరం లో జరిగిన ఫాస్టర్స్ ఫెలోషిప్ సమావేశంలో సంఘస్తుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జారే అదినారాయణ ఫెలోషిప్ సమావేశంలో క్రైస్తవుల ఐక్యత ఆధ్యాత్మిక సేవల ప్రాధాన్యత గురించి ప్రసంగించారు అనంతరం ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ తనద్వారా చక్కని సందేశాన్ని అందించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాజీ ఎంపీపీ సోయం ప్రసాద్ ,పర్వతనేని ప్రసాద్ ,

చిన్నశెట్టి యుగంధర్ ,పగడాల రాంబాబు ,చిన్నశెట్టి చిట్టిబాబు , మాజీ సర్పంచ్ మడకం రాజేష్ దమ్మపేట యస్, ఐ, బాల స్వామి, ఫాస్టర్స్ సంఘం అధ్యక్షులు, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ ఉద్యోగుల ప్రభుత్వ వాటాను వెంటనే జమ చేయాలి



మధిర జూన్ 25 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, మధిర మండల శాఖ ఆధ్వర్యంలో ప్రారంభమైన రెండవ రోజు సభ్యత్వ క్యాంపైన్ లో బాగంగా నేడు పలు పాఠశాల సందర్శించి ఉపాధ్యాయులను ఉద్దేశించి ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి, ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఏ వినోద్ రావు లు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణ కోసం డీఈవో, డివై ఈవో, ఎంఈఓ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయును వినియోగించుకోవాలని, అవసరమైనచోట్ల కొన్ని అదనపు పోస్టులు మంజూరు చేయాలని ప్రత్యేక యంత్రాంగం ద్వారా మాత్రమే పర్యవేక్షణ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తామని ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో ప్రకటించినవిషయాన్ని గుర్తు చేస్తూ రద్దు చేయాలని కోరారు, సిపిఎస్ ఉద్యోగుల ప్రభుత్వ వాటాను తక్షణమే జమ చేయాలని కోరారు. ఈ క్యాంపెన్ లో మండల అధ్యక్ష కార్యదర్శులు బి నాగరాజు, ఈ వీరయ్య లు మాట్లాడుతూ తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటులో విధివిధానాలు విషయంలో ఇప్పటికే ఇచ్చిన సంఘ ప్రాతినిధ్యాలను పరిగణలోకి తీసుకోవాలని, ఉద్యోగుల ఈ-కుబేర్ పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలని కోరారు. ఈ కాంపెయిన్ లో మండల ఉపాధ్యక్షులు షేక్ ఇబ్రహీం, కాజ సునీత, కోశాధికారి బైర్ల చెన్నయ్య, మండల కార్యదర్శులు షేక్ లాల్ అహ్మద్, మల్ల రాజు, కే ఆదాము వూట్ల కొండలరావు, కూరపాటి రమేష్, డి.కవిత, చేడె రాణి, శిరీషావాణి, శోభారాణి,టి స్వాతి, సంధ్యాలక్ష్మి, యస్.శైలజ, వాసిరెడ్డి లక్ష్మి ప్రసన్న, వై చిన్ని,స్వర్గం శ్రీనివాసరావు, పోతినేని రాజేష్, ఎస్ వి స్వామి, ఈ జగన్నాథరావు, సూరయ్య, పి రాము, త్రినేత్ర,లంకా నాగేశ్వరరావు, ముగునూరి విజయ్ కుమార్, నిమ్మగడ్డ గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.


# సీఎం చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్న పేట ఎమ్మెల్యే



నారాయణపేట టౌన్ జూన్ 25(వుదయం ప్రతినిధి) రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రాన్ని నారాయణపేట ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి అందుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు ఆమె ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు. అంతేకాక నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులు సమస్యల గురించి చర్చించినట్లు సమాచారం.

# స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ విజయ డంకా మోగించడం ఖాయం

**కాంగ్రెస్ నాయకులు బాణావత్ శంకర్ నాయక్**



వెల్దండ జూన్ 25 (వు దయం ప్రతినిధి) త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయ డంకా మోగించడం ఖాయమని కాంగ్రెస్ నాయకులు బాణావత్ శంకర్ నాయక్ పేర్కొన్నారు బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు...రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలన్నిటిని అంచలంచలుగా పూర్తి చేస్తున్నారని ప్రధానంగా రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, పేదలకు సన్న బియ్యం పంపిణీ , రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు అందజేసి పేదలకు బాసటగా నిలిచారని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం అన్ని విధాల అభి వృద్ధి చెందుతుందని అన్నారు. వెల్దండ మండ లంలో సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి స్థానాలను కైవసం చేసుకుంటామని దిమా వ్యక్తం చేశారు.

## తెలంగాణ కబడ్డీ జట్లకు శుభాకాంక్షలు తెలిపిన కాసాని...




కుత్బుల్లాపూర్, జూన్ 25,(వుదయం ప్రతినిధి),తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్ జూన్ 28 నుండి జూలై 1 వరకు హరిద్వార్ లో జరగనున్న అండర్-18 నేషనల్ కబడ్డీ చాంపియన్ షిప్ 2025లో పాల్గొననున్న తెలంగాణ బాయ్స్, గర్ల్స్ జట్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ టోర్నమెంట్‌ను ఏకేఎఫ్ఐ, ఉత్తరాఖండ్ కబడ్డీ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి.

## అటవీ శాఖ అధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



జయశంకర్ భూపాలపల్లి జూన్ 25(వుదయం ప్రతినిధి) జిల్లాస్థాయి అటవీ శాఖ అధికారులను మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు మహాదేవపూర్ కు నూతనంగా వచ్చిన అటవీశాఖ ఫ్లాన్స్ కార్డ్ డి ఎఫ్ ఓ జోగెందర్,సబ్ డిఎఫ్ఓ సందీప్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్కూ0 అశోక్, మైనార్టీ బ్లాక్ అధ్యక్షులు ఆశ్రర్ ఖురేషి, కాంట్రాక్టర్ మల్లారెడ్డి, తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన



జన్నారం, జూన్ 25(వుదయం విలేకరి) మత్తు పదార్థాలకు యువత బానిసై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని జన్నారం ఎస్సై గొల్లపెల్లి అనూష అన్నారు.జన్నారం పట్టణంలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో బుధవారం రోజున పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని,బాగా చదువుకొని తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీసులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శివరాజం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాలెం డిగ్రీ కళాశాల విద్యార్థులకు గోల్డ్ మెడల్



నాగర్ కర్నూల్ జూన్ 25(వుదయం ప్రతినిధి)తెలంగాణ ఆంటీ నార్కోటిక్స్ డ్రగ్స్ ఆద్వర్యంలో వివిధ అంశాలలో నిర్వహించిన పోటీలలో బిజినపల్లి మండలం పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ సైన్స్ కళాశాల (ఎ) విద్యార్థులకు గోల్డ్, సిల్వర్,బ్రాంజ్ మెడల్ రావడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రాములు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్లోగన్ మరియు పోస్టర్ మేకింగ్ లలో డ్రగ్స్ నిర్మూలన అనే అంశంపై ఉపన్యాసం పోటీలలో మా కళాశాలకు చెందిన విద్యార్థులు మెడల్స్ సాధించినట్లు తెలిపారు. బుధవారం విద్యార్థులకు మెడల్స్ అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ కు బానిస కావడం మత్తులో వారు అవాంఛనీయ సంఘటనలకు పాల్పడడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు యువత తప్పుదారి పట్టడంపై దృష్టి సారించాలని సూచించారు.మాదక ద్రవాల వాడకం నిషేధానికి కట్టుబడి ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాంటీ డ్రగ్స్ కమిటీ కో. ఆర్డినేటర్ శివ దొడ్ల, సభ్యులు డా. నాగరాజు, డా.స్వప్న, వైస్ ప్రిన్సిపల్ డా.పద్మజ, అధ్యాపకులు డా. సుష్మ, డా.రాధా కుమారి, డా. నాగలింగం, యాదగిరి,మహేశ్వర్ జి, సీనియర్ అసిస్టెంట్ కవిత, జూనియర్ అసిస్టెంట్ కురుమయ్య, రికార్డ్ అసిస్టెంట్ బాలస్వామి, ఆఫీస్ సబార్డినేట్ నగేష్ పాల్గొన్నారు.

## అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి... ఎంపీడీవో జ్యోతిలక్ష్మి



శాలిగౌరారం, జూన్ 25, (వుదయం ప్రతినిధి): అంటువ్యాధులు ప్రబలకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో జ్యోతిలక్ష్మి అన్నారు. బుధవారం రోజు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ మండల సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ... వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మురుగునీరు నిల్వ ఉండకుండా మురికి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, ఇందిరమ్మ ఇళ్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మొక్కలు నాటడం కోసం స్థలాలను గుర్తించాలని, నీటి వృధాను అరికట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఏపీవో జంగమ్మ, హౌసింగ్ ఏఈ ,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పాల్గొన్నారు.

## ఘనంగా మిరియాల నారాయణ గుప్తా జయంతి వేడుకలు



మధిర జూన్ 25 (వుదయం ప్రతినిధి): మధిర మున్సిపాలిటీ పరిధిలో గల శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపం లో బుధవారం నాడు కీర్తిశేషులు మధిర గాంధీ,బిరుదాంకితులు దేశభక్త, మిరియాల నారాయణ గుప్తా జయంతి వేడుకలు కళ్యాణ మండపంలో శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపం అధ్యక్షుడు కురువెళ్ల కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి మిర్యాల నారాయణ గుప్తా విగ్రహానికి పూల మాల తో నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండప అధ్యక్షుడు కురువెళ్ల కృష్ణ, శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండప ప్రధాన కార్యదర్శి నాళ్ళ శ్రీనివాసరావు, శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం కోశాధికారి కుంచం మల్లీశ్వరి, ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ రామనాథం, రిటైర్డ్ ఎండిఓ మాధవరపు నాగేశ్వరరావు, ఇరుకుళ్ళ లక్ష్మి నరసింహారావు, మిరియాల రుత్విక్ గుప్త,పల్లపోతు ప్రసాదరావు, సముద్రాల లక్ష్మీపతిరావు, కపిలవాయి జగన్మోహన్రావు, కుంచం కృష్ణారావు, నేరెళ్ల శ్రీనివాసరావు, నాళ్ల గోపాలకృష్ణ, మైలవరపు వీరభద్రరావు, కొల్లా శ్రీనివాసరావు, వేములపల్లి విశ్వనాథం, మిట్టపల్లి పుల్లారావు, కొత్త మాసు వెంకటేశ్వరరావు,, యాసాల రాము, వ్యాసాల శ్యాము,చారు గుండ్ల విజయ్ కుమార్ , పబ్బతి రమేష్ , మాధవరపు రమేష్ బాబు, నంబూరు మురళీకృష్ణ, బాబ్లా, పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొని మిరియాల నారాయణ గుప్తా చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి మిరియాల నారాయణ గుప్త సేవలను కొనియాడారు.

## డ్రగ్ రహిత సూర్యాపేట గా మారుద్దాం...... జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

**మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను పాడు చేసుకోవద్దు........ ఎస్పీ నరసింహ**




సూర్యాపేట జూన్ 25(వుదయం) అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగం అక్రమ రవాణా, వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించే వారోత్సవాలను పురస్కరించుకొని బుధవారం కలెక్టరేట్ లో సెల్ఫీ పాయింట్ వద్ద ఫోటోలు దిగిన అనంతరం కలెక్టర్ తేజస్ మాట్లాడుతూ డ్రగ్ రహిత సూర్యాపేట లక్ష్యంగా ముందుకు సాగుతున్న క్రమంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు ప్రజలు యువత విద్యార్థులు కలిసికట్టుగా ముందడుగు వేయాలని అన్నారు. డ్రగ్స్ బారిన పడకుండా పోలీస్ శాఖ చేస్తున్న కృషి అభినందనీయమని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా అయామ్ యాంటీ డ్రగ్ సోల్జర్ అనే సెల్ఫీ పాయింట్ వద్ద కలెక్టర్, ఎస్పీ ఇతర అధికారులు సిబ్బంది ఫోటోలు దిగారు. ప్రతి అధికారి సెల్ఫీ పాయింట్ వద్ద ఫోటో దిగి మాధ్యమాలలో యువతకు అవగాహన కలిగేలా పెట్టాలని విస్తృత ప్రచారం లో అందరూ పాల్గొనాలని కలెక్టర్, ఎస్పీ కోరారు. రేపు 26-6-2025 ఉదయం జరగబోయే ర్యాలీలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## పాఠశాలలలో విద్యార్థులపై కక్ష సాధింపు చర్యలు ఉండవు..

**ఎస్ ఆర్ డీజి జోనల్ ఇన్చార్జి సతీష్**



భద్రాద్రి కొత్తగూడెం జూన్ 25( వుదయం ప్రతినిధి):చుంచుపల్లి మండలం లో గల ఎస్,ఆర్ , డిజి స్కూల్ నందు చదువుతున్న విద్యార్థి పాఠశాల ఉపాధ్యాయులు హోం వర్క్ చేయలేదని మందలించడం తో విద్యార్థి మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడటంతో కొత్తగూడెం లో చర్చనీయాంశంగా మారింది. స్కూల్ యాజమాన్యం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చుంచుపల్లి మండలంలో ఎస్,ఆర్ ,డిజి పాఠశాలలో చదువుతున్న 10 వ తరగతి విద్యార్థి హోం వర్క్ చేయలేదని మంగళవారం ఉపాధ్యాయులు మందలించడం జరిగిందని తెలిపారు. సుజాతనగర్ మండలం సర్వారం గ్రామానికి చెందిన విద్యార్థి మనస్తాపానికి గురై ఇంటి వద్దనే ఎలుకలు వంటి కీటకాలు చంపే మందు ని తాగి బుధవారం స్కూల్ బస్సు ఎక్కడని బాధిత విద్యార్థి తెలిపాడని అన్నారు. బస్సు లో ఉన్నటువంటి తోటి విద్యార్థుల ద్వారా సమాచారం తెలిసిన వెంటనే విద్యార్థి తల్లిదండ్రులకు వెంటనే సమాచారం అందించి తక్షణమే చుంచుపల్లి మండలం లో గల హాస్పిటల్ నందు వైద్యం అందించే ప్రయత్నం చేశామన్నారు. తల్లిదండ్రుల కొరినట్లుగానే కొత్తగూడెం లోని ప్రముఖ హాస్పటల్ కి తీసుకు వెళ్లినట్లుగా తెలిపారు. ప్రస్తుతానికి విద్యార్థి ఆరోగ్యం బాగానే ఉందని అన్నారు. మెరుగైన వైద్యం అందించాలని విద్యార్థి తల్లిదండ్రులు హైదరాబాద్ తీసుకు వెళ్తున్నట్లు సమాచారం ఉందన్నారు. బాగా చదివి విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉండాలనే ఆశించి బాగా చదవాలని చెప్పేందుకు మాత్రమే విద్యార్థులను మందలించడం జరుగుతుందని ఎస్,ఆర్, డిజి స్కూల్ సిబ్బంది పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్ మెరుగు పడాలనే చూస్తామని ఏ యొక్క విద్యార్థిపై కక్షసాధింపు చర్యలు పాఠశాలలో ఉండవని ఎస్,ఆర్ ,డిజి పాఠశాల జోనల్ ఇంచార్జ్ సతీష్ అన్నారు.

# మహిళలు అభివృద్ధి సాధించేందుకే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు.

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.**
**మహిళలు ఏదైనా చేయడానికి ముందుకొస్తే శిక్షణ అందించుటకు ప్రోత్సహిస్తా. కలెక్టర్ స్నేహ శబరిష్.**
**మహిళా వ్యాపారవేత్తలకు ఆర్థిక బలాన్ని వీహబ్ అందిస్తుంది.**
**వీ హబ్ సీఈవో సీత.**





పరకాల జూన్ 25 (వుదయం ప్రతినిధి): దామెర మండలం ల్యాదేల్ల లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పరకాల స్కిల్ డెవలప్మెంట్, మినీ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ ఫర్ వుమెన్ ప్రాంగణంలో ఓరియంటేషన్ ప్రోగ్రాం

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, వి-హబ్ సీఈవో సీతా, ఇతర అధికారులు

హనుమకొండ: పరకాల నియోజకవర్గానికి చెందిన మహిళలు ఆర్థికంగా అభివృద్ధిని సాధించేందుకు పరకాల మహిళా స్కిల్ డెవలప్మెంట్, మినీ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ ను దృఢ సంకల్పంతో ఏర్పాటు చేస్తున్నట్లు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా దామెర మండలం ల్యాదెల్లల్లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పరకాల మహిళా స్కిల్ డెవలప్మెంట్, మినీ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ లో పరకాల నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కార్యక్రమం ( ఓరియంటేషన్ ప్రోగ్రాం )ను సెర్ప్, వి-హబ్, డి ఆర్ డి ఏ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఆవరణలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, ఇతర అధికారులతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మొక్కలు నాటారు. జ్యోతి ప్రజ్వలన చేసి అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటిలోఒక మహిళ ప్రాథమికంగా చిన్న పారిశ్రామికవేత్తగా అంచెలంచలుగా ఎదగడానికి ఇది ఒక పునాది అని పేర్కొన్నారు. ఆలోచన, ఉత్సాహం ఉంటే సరిపోదని దానికి ఎంతోమంది సహకారం అవసరమని అన్నారు. ఒకరోజు పేపర్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను పారిశ్రామిక వేత్తలుగా, కోటీశ్వరులను చేయాలనే వివరాలతో కూడిన వార్తను తాను చదివిన తర్వాత పరకాల నియోజకవర్గంలోని మహిళలను ఆర్థికంగా ఎదిగే విధంగా తోడ్పాటు అందించాలని బలమైన సంకల్పం తనలో కలిగిందన్నారు. ఇదే విషయాన్ని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లగా అండగా నిలిచారని పేర్కొన్నారు. దీనిలో భాగంగానే జిల్లా కలెక్టర్, డిఆర్డిఏ, వి-హబ్ అధికారులతో పలుమార్లు సుదీర్ఘంగా చర్చించి పరకాల మహిళా స్కిల్ డెవలప్మెంట్, మ్యానుఫ్యాక్చరింగ్ తో పాటు మహిళా డెయిరీ, ఏర్పాటుకు కార్యరూపం తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, డిఆర్డిఏ, వీ హబ్ అధికారులు తాను ఊహించిన దానికంటే ఎక్కువగా పనిచేశారని, అందుకు వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించాలనే ఆలోచన తనదని, దాన్ని కార్యరూపం దాల్చేలా చేసింది జిల్లా కలెక్టర్, డిఆర్డిఓ, ఇతర అధికారుల కృషి, సహకారంతోనే సాధ్యమవుతుందన్నారు. మహిళా శక్తిని తట్టుకునే శక్తి ఈ ప్రపంచంలో దేనికి లేదని, సాధ్యము కాదు అని అన్నారు. ఒక ఇంట్లో మహిళ ఆలోచనా విధానంతోనే ఆ కుటుంబంలోని భవిష్యత్ తరాలు బాగుంటాయని పేర్కొన్నారు. అందుకే మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు ఆలోచన చేసి ముందుకు సాగాలని అన్నారు. తాను తొలిసారిగా 1994లో ఎమ్మెల్యేగా ఎన్నికై వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు పేర్కొన్నారు. 1999లోను దేశంలో మరెక్కడా లేని విధంగా పాకాల మహిళా బ్యాంకును ఏర్పాటు చేశామని, ఇప్పుడు దాని మూలధనం రూ. ఐదు కోట్ల టర్నోవర్ తో విజయవంతంగా ముందుకు సాగుతుందన్నారు. ఆనాడే ప్రతి మండలంలో మహిళా సమైక్య భవనాలను నిర్మించామన్నారు. పాకాల మహిళా బ్యాంక్ నేటికి విజయవంతంగా సాగుతుందంటే మహిళల క్రమశిక్షణ, అంకితభావమేనని అన్నారు. పరకాల నియోజకవర్గానికి చెందిన మహిళలు ఆర్థిక పురోభివృద్ధిని సాధించేందుకు స్కిల్ డెవలప్మెంట్, డెయిరీ, స్టిచ్చింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నుండి అన్ని సౌకర్యాలు అందించడానికి తనతో పాటు అధికారులు ఉన్నారని, ఇక మీరే అభివృద్ధి చెందాలని మహిళలను ఉద్దేశించి అన్నారు. మహిళా స్కిల్ డెవలప్మెంట్, మినీ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ లో తయారయ్యే వస్తువులు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయడానికి కూడా వి-హబ్ తోడ్పాటునందిస్తుంద న్నారు. పరకాల నియోజకవర్గంలోని మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, కలెక్టర్, అధికారుల సహకారంతో దేశంలోనే పరకాల మహిళా స్కిల్ డెవలప్మెంట్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ కు ప్రత్యేక గుర్తింపు పొందే విధంగా తీర్చిదిద్దుతామన్నారు. దీనికి మహిళల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. మహిళా డెయిరీ ని వచ్చే నెలలో ప్రారంభించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మహిళలు సాధికారతను సాధించాలని అన్నారు. మహిళలు అత్యున్నత స్థాయికి ఎదుగుతారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళల అభివృద్ధికి విహబ్ ను ఏర్పాటు చేసిందన్నారు. వి హబ్ ద్వారా మహిళలు చేసే బిజినెస్ ను ప్రోత్సహించాలి, మార్గ నిర్దేశం, మార్కెటింగ్ చేయడానికి, నిధులు సమకూర్చడం చేస్తుందన్నారు. వి హబ్ వివిధ కార్యక్రమాలను చాలా విజయవంతంగా నిర్వహిస్తుందన్నారు. ఖమ్మం లో తాను పనిచేసినప్పుడు వి హబ్ భాగస్వామ్యం తో మహిళా ఫెడరేషన్ ద్వారా మిర్చి కొనుగోలు చేసి సంవత్సరానికి రెండు కోట్ల రూపాయలు ఆ మహిళా సంఘాలకు వచ్చాయన్నారు. మహిళలు ఏదైనా చేయాలనుకుంటే లిమిట్స్ లేవన్నారు. మహిళలు ఏదైనా చేయడానికి ముందుకు వచ్చినట్లయితే శిక్షణ ఇవ్వడానికి, తప్పకుండా ప్రోత్సహిస్తామని చెప్పారు. ప్రపంచ కుబేరులలో టాప్ 5 లో ఉన్న వారెన్ బఫెట్ ను ఒకరు అడిగిన ప్రశ్నకు సమాదానమిస్తూ మహిళా సాధికారత ఆ రోజుల్లో ఉంటే తాను ఈ స్థాయికి వచ్చేవాడిని కానని అన్నారట. దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చు మహిళా సాధికారతకు ఎంత ప్రాముఖ్యత ఉందని అన్నారు. మహిళా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కు పేరొందిన శిక్షణ సంస్థలను వచ్చేటట్లు ఎమ్మెల్యే కృషి చేశారని పేర్కొన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వీ హబ్ సీఈవో సీత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా వ్యాపారవేత్తలకు ఆర్థిక బలాన్ని వీ హబ్ అందించి ప్రోత్సహిస్తుందన్నారు. మహిళలు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించే విధంగా తమ వంతు భాగస్వామ్యాన్ని అందిస్తామన్నారు. లాదేళ్లలో ఏర్పాటు చేస్తున్న పరకాల మహిళా స్కిల్ డెవలప్మెంట్, మినీ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ జాతీయస్థాయిలో రోల్ మోడల్ గా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను మాట్లాడుతూ పరకాల మహిళా స్కిల్ డెవలప్మెంట్, మినీ మ్యానుఫ్యాక్చరింగ్, మహిళా డెయిరీ ఏర్పాటు గురించిన వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, పరకాల ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ, దామెర తహసిల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, వీహబ్ ప్రతినిధులు, పరకాల నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# 1.కోటి 43లక్షల అంచనా వ్యయంతోపలు సీసీ & బి.టి రోడ్ల ప్రారంభోత్సవ





పినపాక నియోజకవర్గం జూన్ 25(వుదయం ప్రతినిధి): పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు మోతే ఇరవైండి గ్రామంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాలకు ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే పాయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఇరవెండి & మోతె గ్రామపంచాయితీల పరిధిలో సుమారు 1కోటి 43లక్షల అంచనా వ్యయంతోపలు సీసీ & బి.టి రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమాలనిమిత్తంస్థానిక అధికారులు మరియు మండలకాంగ్రెస్ పార్టీ శ్రేణుల నేతృత్వంలో ముఖ్యఅతిధిగా హాజరై...నిర్మాణపనుల ప్రారంభాలకు శ్రీకారంచుట్టిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులుపాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# పేట అభివృద్ధికి ఎంపీ అరుణ 600 కోట్ల మంజూరు

**కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్**

నారాయణపేట టౌన్ జూన్ 25(వుదయం ప్రతినిధి) ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎంపీ డికె అరుణ ఏడాది పాలన పూర్తి అయిందని అందుకు అభినందనలు తెలిపారు. నారాయణపేట జిల్లాకు మొదటి సంవత్సరంలోనే దాదాపు 600 కోట్లతో కొత్తగా జిల్లా కేంద్రం మీదుగా వెళ్తున్న జాతీయ రహదారి ఎన్ హెచ్ 167 ను నాలుగు వరుసలుగా మార్చేటందుకుగాను వికసిత భారత్ లో భాగంగా అరుణమ్మ ఏడాది పాలనలోనే మంజూరు చేసినందుకుగాను నారాయణపేట జిల్లా ప్రజల తరపున పాలమూరు ఎంపీ డికె అరుణమ్మ కి ధన్యవాదములు తెలుపుతూ జిల్లా ప్రజలకు న్యాయం చేసిన ఎంపీ అరుణమ్మకు



కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ ధన్యవాదములు తెలిపారు. పాలమూరు పార్లమెంటరీ పరిధిలో విస్తరించబడి ఉన్న నారాయణపేట జిల్లా ప్రజలు గత పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీ అరుణమ్మకు అత్యధిక ఓట్లు వేసినందుకుగాను రుణం తీర్చుకున్నారని అంతేకాకుండా మొదటి ఏడాదిలోనే విరామము లేకుండా పాలమూరు పార్లమెంటరీ పరిధిలో నారాయణపేట జిల్లాలో అనేక పల్లెలకు విస్తృతంగా పర్యటిస్తూనే అటు ఢిల్లీలో కూడా సంబంధిత మంత్రిత్వ శాఖల ద్వారా కృష్ణా వికారాబాద్ రైల్వే లైన్ జీవో 69 అమలు, అతిపెద్ద నేషనల్ హైవే ఎన్ హెచ్ 44 కు అభివృద్ధి పరుచుటలో గాని నిరంతరం శ్రమిస్తున్న ప్రజా శ్రమజీవి ఎంపి అరుణమ్మ దొరకడం పేట ప్రజల అదృష్టం కేంద్ర సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ అన్నారు.

# మృతి చెందిన మహిళా సంఘ సభ్యులకు ప్రమాద బీమా మంజూరు

నాగర్ కర్నూల్ జూన్ 25(వుదయం ప్రతినిధి) మున్సిపాలిటీ పరిధిలో ప్రమాదవశాత్తు మరణించిన ఇద్దరు మహిళా సంఘ సభ్యులకు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న ప్రమాద బీమా రూ.10 లక్షలు మంజూరు అయినట్లు నాగర్ కర్నూలు స్త్రీనిది మేనేజర్ పి.విక్రమ్ కుమార్ తెలిపారు. మునిసిపాలిటీ పరిధిలోని దేశిటిక్యాల గ్రామంలో ఆద్య సంఘం సభ్యురాలు కే .భాగ్య ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కు గురై మరణించగా, పట్టణానికి చెందిన చాందిని మహిళా సంఘ సభ్యురాలు అస్ర బేగం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.వారి



ఇరువురికి ప్రమాద బీమా పథకం ద్వారా ప్రభుత్వం స్త్రీనిధి నుంచి ఒక్కో సభ్యురాలి కుటుంబానికి రూ.10 లక్షలు ప్రమాద బీమా మంజూరు చేసిందని అదేవిధంగా బ్యాంకు లింకేజీ,స్త్రీనిది రుణాల బకాయి నిల్వ ను కూడా మాఫీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. త్వరలో వారికి ఉన్నతాధికారుల ద్వారా చెక్కులు పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. అదేవిధంగా లోన్ బీమా పథకం లో భాగంగా జిల్లా వ్యాప్తంగా మొదటి విడతగా 20 మంది సభ్యులకు13.06లక్షలు సంఘాల పొదుపు ఖాతాలో జమ చేసిందనీ ఆయన తెలిపారు.

# నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి.

**డఫోడిల్స్ స్కూల్ యజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.**

**ఎంఈఓ కు ఏఐ ఎఫ్ డిఎస్ నేతల వినతి పత్రం.**

నర్సంపేట జూన్ 25(వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు విక్రయిస్తూ ప్రభుత్వాన్ని విద్యార్థులను మోసం చేస్తున్న ప్రైవేట్ పాఠశాల యజమాన్యాల పై కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ఏఐఎఫ్డిఎస్ నర్సంపేట ఎంఈఓ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు విద్యను ఒక వ్యాపారంగా మార్చుకొని లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారన్నారు.ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ పాఠశాలల్లోనే అనుమతులు లేకుండా పాఠ్యపుస్తకాలను విక్రయిస్తున్నారని మండిపడ్డారు. ప్రధానంగా ఢఫోడల్సపాఠశాల యజమాన్యం ఎలాంటి ప్రభుత్వం అనుమతులు లేకుండా పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్నారన్నారు. విద్యాతో తల్లిదండ్రులను మోసం చేస్తున్న ఈ



పాఠశాల పర్మిషన్ వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కల్లేపల్లి రాకేష్ , ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. .

# మట్టి, ఇసుక రవాణా దారులపై చర్యలు చేపట్టాలని... తాసిల్దార్, ఎస్సై కు ప్రెస్ క్లబ్ తరపున వినతి పత్రం అందజేత...





పినపాక నియోజకవర్గం జూన్ 25(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు తాసిల్దార్, ఎస్సై కి ప్రెస్ క్లబ్ ఆఫ్ మన బూర్గంపాడు వెల్ఫేర్ సొసైటీ (రి. నెం.198/24)తరపున మట్టి, ఇసుక రవాణా దారులపై చర్యలు చేపట్టాలని కోరుతూ వినతి పత్రం అందజేసిన జర్నలిస్టులు ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డొంకనచంద్రశేఖర్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో బూర్గంపాడు మండల పరిధిలోని గోదావరి సమీపంలో అక్రమ ఇసుక రవాణా జరుగుతోందని, ఇరవెండి, మోతే, సారపాక, భాస్కర్ నగర్, రెడ్డిపాలెం, సోంపల్లి, బుడ్డగూడెం, ఉప్పుసాక తదితర ప్రాంతాలలో అక్రమ మట్టి, ఇసుక రవాణా నివారణ చేయాలని కోరారు. జర్నలిస్టు లు అక్రమ ఇసుక మట్టి రవాణా జరుగుతున్న సమయంలో కవరేజ్ కి వెళ్ళిన నేపథ్యంలో అక్రమార్కులు దురుసుగా ప్రవర్తిస్తూ మాట్లాడుతూ జర్నలిస్టును చులకన భావంతో చూస్తూ మాటలు జారుతూ ఉన్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మట్టి, ఇసుక అక్రమ రవాణా జరిగితే దానిపై తాము సమాచారం అందజేస్తామని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే తాసిల్దార్ కార్యాలయంలో మజ్జిదళాలు చేతివాటం సూచిస్తున్నారని, అందువల్ల సామాన్యులు నేరుగా అధికారుల్ని కలిసే అవకాశం లేకుండా పోయిందని వారిపై చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ని కోరారు.

రాబోయే రోజుల్లో మట్టి ఇసుక రవాణా జరిగితే ఆ ట్రాక్టర్ల పై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తూ కఠిన చర్యలు తీసుకోవాలని ప్రెస్ క్లబ్ తరఫున కోరుతున్నాట్లు తెలిపారు.

సానుకూలంగా స్పందించిన ఎస్సై ఈ రాజేష్, తాసిల్దార్ శిరీష తప్పకుండా తాము చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

# కొడుకులా మజాకా కన్న తల్లిని పట్టించుకోని కన్నకొడుకులు.

**గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉంటున్న తల్లి వెల్డి లచ్చమ్మ**

చెన్నరావుపెట. జూన్ 25(వుదయం ప్రతినిధి): చెన్నారావుపేట మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన వెల్డి లచ్చమ్మ వయసు 75, తన ఇద్దరి కుమారులు కొన్ని సంవత్సరాల క్రితం ఎవరికి వారు వేరు వేరు ఇల్లులు కట్టుకున్నారు.తమ ఇల్లు పూర్తయిన తర్వాత తనకు నివాసం కల్పిస్తానని తెలపడంతో ఆ తల్లి వేరొకరి ఇంట్లో కిరాయికి ఉంటూ ఇన్ని రోజులు జీవనం కొనసాగించింది.కొన్ని రోజుల క్రితం కిరాయికి ఉన్నవారు వెళ్ళిపో అనడంతో తనకు నివాసం కల్పించమని కొడుకులను అడగగా ఎవరు స్పందించని పరిస్థితుల్లో ఆ తల్లి దిక్కు తోచని స్థితికి చేరింది. ఈ పరిస్థితుల్లో తను ఎక్కడ ఉండాలో తెలియక గ్రామపంచాయతీ కార్యాలయంలోని వరండాలో ఉంటూ తనకు న్యాయం చేయమని అధికారులను వేడుకుంటుంది.ఆ తల్లి సుమారు నాలుగు రోజుల నుండి గ్రామపంచాయతీ కార్యాలయంలోని నివసిస్తున్నట్లు స్థానికులు తెలిపారు.ఆ






తల్లి ఈ పరిస్థితి ఏ తల్లికి కూడా రావద్దని ఆవేదన వ్యక్తపరిచింది. ఇటీవల కాలంలో సుప్రీంకోర్టులో, హై కోర్టులో ఇలాంటి కేసులు వచ్చిన సందర్భంలో కన్నవారికి దిమ్మ తిరిగేలా తీర్పులు వెల్లడించింది. తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వహణ మరియు సంక్షేమ చట్టం-2007ను అనుసరించి కన్నవారు తల్లిదండ్రుల సంరక్షణకు సహకరించకపోతే వారసత్వంగా వారికి వచ్చిన ఆస్తిని తిరిగి తల్లిదండ్రులు పొందేటువంటి హక్కు ఉంది.

ఒకవేళ స్థానిక పోలీసులు ఇలాంటి చట్టాలపై అవగాహన కల్పిస్తే ప్రతి ఒక్కరూ కన్నవారిని కనీసం ఆస్తుల కోసమైనా సంరక్షిస్తారేమో ఏది ఏమైనా ఆ తల్లికి న్యాయం చేసేలా అధికారులు చొరవ చూపాలని గ్రామస్తుల వేడుకుంటున్నారు

# ప్రభుత్వ బడులలో తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పించాలి

**బీఆర్ఎస్వీ జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య**





అలంపూర్ జూన్ 25 (వుదయం ప్రతినిధి) బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో నిర్వహించిన బడి - బాట కార్యక్రమంలో భాగంగా బుధవారం అలంపూర్ నియోజకవర్గం ఐజ మండల కేంద్రంలో పలు ప్రభుత్వ పాఠశాలను సందర్శించి కురువ పల్లయ్య విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. ఐజ మండల కేంద్రంలోని భరత్ నగర్ లోని ప్రాథమిక పాఠశాల, సంత బజార్ లోని ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్, అదే విధంగా గర్ల్స్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి పలు సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యంగా లేదని, అన్నం మెత్తమెత్తగా ఉంది. అన్నం సరిగా లేకపోవడం, ఉడకక పోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా పాఠశాలలో సరిపడా బాత్రూమ్స్ టాయిలెట్స్ లేవు. భరత్ నగర్ లోని ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ గోడ లేదు. గర్ల్స్ హై స్కూల్ పాఠశాలలో 43 మంది విద్యార్థులకు గాను నాలుగే బాత్రూం లు ఉ ండడం వల్ల తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ ప్రభుత్వ బడులను గాలికి వదిలేసి ఇవాళ కార్పొరేట్ విద్యను ప్రోత్సహిస్తుంది. కార్పొరేట్ విద్య మీద ఉన్నంత సోయి ప్రభుత్వ బడులపైన, ప్రభుత్వ విద్య పైన లేకపోవడం సిగ్గుచేటు దుర్మార్గం అన్నారు. తక్షణమే ప్రభుత్వ బడులకు మౌలిక సదుపాయాలు, బాత్రూమ్స్, టాయిలెట్స్, సరిపడా టీచర్లను రిక్రూట్మెంట్ తక్షణమే చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే స్కూల్లో విద్యార్థులు దోమలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కనీసం బ్లీచింగ్ చల్లలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉ ందని అని అన్నారు. తరగతి గదిలో విద్యార్థులకు ఏదుర్కునే ఇబ్బందులపై ఆరా తీశారు. అలాగే మధ్యాహ్న భోజనం వసతి సౌకర్యాలను పరిశీలించారు. వర్షాకాల నేపథ్యంలో పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భోజనం సౌకర్యాన్ని వేడివేడిగా అందించాలని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా పాఠశాలలో మౌలిక సదుపాయ వసతులు ఏర్పాటు చేసి విద్యార్థులకు అండగా నిలవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ టౌన్ అధ్యక్షుడు వీరేష్, దర్జీ వీరేష్, నాగర్ దొడ్డి కిరణ్, రాజు, రియాజ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేంసూరు మండలంలో డిసిసిబి బ్యాంకులను ప్రారంభించిన మంత్రి తుమ్మల, మట్టా.

సత్తుపల్లి జూన్ 25 (వుదయం ప్రతినిధి) వేంసూరు మండల పరిధిలోని అడసర్ల పాడు కందుకూరు గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన డిసిసిబి బ్యాంకులను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ తో కలిసి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో డిసిసిబి సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు ఏఎంసి వైస్ చైర్మన్ ఒగ్గు వెంకటప్ప రెడ్డిడిసీసీబీ డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లగుల్ల నరసింహారావు వెల్డి జగన్ మోహన్ రావు జిల్లా నాయకులు పుచ్చకాయల సోమిరెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు కాస్ర చంద్రశేఖర్ రెడ్డి సత్తుపల్లి రామిరెడ్డి ఎండి ఫైజుద్దీన్ బొమ్మన బోయిన వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# పచ్చటి గ్రామాలను మున్సిపాలిటీలుగా మార్చే నిర్ణయం పై ప్రజాభిప్రాయ సేకరణ చేయాలి - నవ భారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్

సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు టౌన్ జూన్ 25(వుదయం ప్రతినిధి): పచ్చటి గ్రామాలను మున్సిపాలిటీలుగా మార్చే నిర్ణయం పై ప్రజాభిప్రాయ సేకరణ చేయాలనినవ భారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ డిమాండ్ చేయడం జరిగింది పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని అనేక గ్రామాలను మున్సిపాలిటీలుగా మారుస్తూ ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయం సరికాదని ప్రజల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుంటే బావుండేదని మెట్టుశ్రీధర్



అభిప్రాయపడటం జరిగింది గ్రామాలల్లో చిన్న సన్నకారు రైతులు రైతు కూలీలి వ్యవసాయం పై ఆధారపడి జీవిస్తున్నారని గ్రామ పంచాయతీ హొదాను కొల్పోతే గ్రామీణ ఉపాధి హామీ పథకాలు వర్తించవని మరియు గ్రామ కంఠం భూములలో ఇంటి నిర్మాణం చేపట్టాలన్న వ్యవసాయ రుణాల విషయంలో వెసులుబాట్లు కోల్పోయే ప్రమాదం ఉందని కాబట్టి ప్రజల అభిప్రాయలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం ముందుకు సాగాలని మెట్టుశ్రీధర్ కోరడం జరిగింది

# డ్రగ్ మహమ్మారిని తరిమి కొట్టండి.




రామన్నపేట జూన్ 25(వుదయం ప్రతినిధి) సర్కిల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయక్. స్థానిక రామన్నపేట గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాన్ని ఆబ్కారి శాఖ, కళాశాల ఎన్ఎస్ఎస్ మరియు యాంటీ డ్రగ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాహత్ ఖానం అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు యువకులు డ్రగ్ మహమ్మారి నుంచి తమకు తాము కాపాడుకోవాలని తమ జీవితాలను తామే సరిదిద్దుకోవాలని కోరారు ప్రిన్సిపల్ ఆచార్య రాహత్ ఖానం ఉపన్యాసిస్తూ విద్యార్థులు తెలిసి తెలియని వయసులో చెడు వ్యసనాలకు లోనై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, మంచి ప్రవర్తనతో చెడు అలవాట్లకు దూరంగా ఉండి శ్రద్ధగా చదివి ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని కోరారు. ఎస్సై శంకర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు అమ్ముతూ గాని సేవిస్తూ గాని కనపడిన అధికారులకు తెలియజేయాలని కోరారు. మరొక ఎస్సై శివ కృష్ణ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు సేవించడం వల్ల శారీరకంగా, మానసికంగా ,ఆర్థికంగా, సామాజికంగా నష్టపోవాల్సి వస్తుందని, వాటికి ముందు నుండే దూరంగా ఉండాలని కోరారు కళాశాల యాంటీ డ్రగ్ కమిటీ కన్వీనర్ డాక్టర్ పి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, వాటిని తెలుసుకొని విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు రేష్మ క్లింటన్, శివకృష్ణ తదితరులు ప్రసంగించారు. తెలుగు అధ్యాపకులు డాక్టర్ కృష్ణ కౌండిన్య చక్కటి పాటతో మాదకద్రవ్యాల సేవించడం వల్ల కలిగే కష్టనష్టాలని వినసొంపుగా పాడి వినిపించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం అనిత మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మహమ్మారి నిర్మూలనలో మొదటగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమానికి అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జె చిన్నబాబు అనుసంధాన కర్తగా వ్యవహరించారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు డాక్టర్ సునీత , డాక్టర్ బ్రహ్మం, డాక్టర్ రాచమల్లు శ్రీను అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ సి సి క్యాడేట్స్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులు పాల్గొన్నారు

# నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి.!

## –జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో హమాలిలంత పాల్గొనాలి



హనుమకొండ, జూన్ 25(వుదయం జిల్లా ప్రతినిధి) : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న జూలై 9న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో జిల్లాలోని హమాలి కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు. ఈరోజు జిల్లా లేబర్ అధికారికి యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేసారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ... దశాబ్దాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చి కార్మికులకు నష్టం చేసే విధంగా రూపొందించారని ఆయన అన్నారు. దీనితో కార్మికులకు సమిష్టి వేరసారాల హక్కు యూనియన్ పెట్టుకునే హక్కు సామాజిక భద్రత లాంటివి లేకుండా పోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హమాలి అందరికీ వెల్ఫేర్ పాండ్ ఏర్పాటు చేయాలని 50 సంవత్సరాలు పైబడిన వారికి తొమ్మిది వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ప్రమాదంలో మరణించిన హమాలిలకు 25 లక్షలు నష్టపరిహారం సహజమరణానికి ఐదు లక్షలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. హమాలీలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఆయన కోరారు ప్రభుత్వమే హమాలీలకు గుర్తింపు కార్డులు ఈఎస్ఐపిఎఫ్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. ఈ సమస్యల సాధన కోసం రుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో జిల్లాలోని హమాలి కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు సంఘాల మొగిలి జిల్లా నేతలు ఇనుగాల సుదర్శన్ ల్యాదల విజేందర్ మంతపురి సదానందం మామిళ్ల రాజయ్య తదితరులు పాల్గొన్నారు

# మట్టిని ఇసుకగా తయారుచేసి సొమ్ము చేసుకుంటున్న ఇసుకాసురులు.

## –నెంబర్ ప్లేట్, డ్రైవింగ్ లైసెన్స్ సరైన పత్రాలు లేని ట్రాక్టర్లతో ఇసుక దందా.
## –ఇందిరమ్మ ఇండ్ల పేరుతో వాగులు వంకలు దోపిడీ , బీభత్సం! 736 ఇండ్లకోసం
## –వాగులు తవ్వితే... భావితరాల భవిష్యత్తే ప్రశ్నార్థకం!



(పాలేరు) జూన్25(వుదయం ప్రతినిధి) తిరుమలాయపాలెం మండలంలో సుమారు 736 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరయ్యాయి. కానీ ఈ నిర్మాణాల పేరిట వాగులను విద్వాంసంగా తవ్వేస్తూ ఇసుకాసురుల గ్యాంగ్ రెచ్చిపోతోంది. ఒక ఇంటికి కనీసం 12 నుంచి 15 ట్రాక్టర్ల వరకు ఇసుక అవసరం ఉంటే... మొత్తం మీద వందల కొద్దీ ట్రాక్టర్లు వాగులను మింగేస్తున్నాయి. ఈ స్థాయిలో కొనసాగితే... వాగులు కాదు, ప్రకృతి శ్మశానంగా మారే ప్రమాదం ముంచుకొస్తోంది. వాగులపై కాదు గోదావరి ఇసుకపై ఆధారపడాలి..! ఇసుక అవసరానికి ప్రత్యామ్నయం ప్రభుత్వానిదే. గోదావరి ఇసుకను , లబ్ధిదారులకు అధికారిక టోకెన్లు జారీ చేస్తే... వాగుల దోపిడీకి చుక్కెదురవుతుంది. కానీ అది చేయకుండా స్థానిక వనరులపై దాడులు కొనసాగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. టోకెన్లు యాప్ ద్వారా జీపీఎస్ తప్పనిసరి. ఇకనైనా ప్రభుత్వం పేపర్ టోకెన్లను రద్దు చేసి... యాప్ ద్వారా వాహన నంబర్ ఆధారంగా టోకెన్లు జారీ చేయాలి. ప్రతి ట్రాక్టర్‌కు జిపిఎస్ ట్రాకింగ్ అమలు చేయాలి. అప్పుడే అక్రమ రవాణా నియంత్రణ సాధ్యమవుతుంది. లేదంటే టోకెన్ల పేరుతో వాగుల తవ్వకాలు మాఫియా నృత్యం కొనసాగుతూనే ఉంటుంది. వాగులకు టోకెన్లు ఇవ్వడం ఏంటి. ప్రభుత్వ వైఖరి పట్ల ప్రజల్లో ఆగ్రహావేశాలు గట్టిపడుతున్నాయి. అసలు వాగుల నుంచి టోకెన్లు ఇవ్వడం ఏంటని, భావితరాలకు ప్రభుత్వం ఏమందించాలనుకుంటుందో అర్థం కావడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రకృతిని నాశనం చేసే విధానాన్ని ప్రోత్సహించడం దారుణమని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వాగుల దోపిడీకి గండ్లు వేయాలి..!

ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి. వాగులకు టోకెన్లు ఇవ్వడం పూర్తిగా రద్దు చేయాలి. అక్రమ రవాణాను పూర్తిగా నిలిపివేయాలి. జీపీఎస్ ట్రాకింగ్ లబ్ధిదారుల గడపగడపకు ఇసుక నిజమైన లబ్ధిదారులకు మాత్రమే... ప్రభుత్వ గోదావరి ఇసుకను ధరకట్టి అట్టి ధరలకే... వాహనాలకు జి పి ఎస్ ట్రాకింగ్ అమర్చిన తర్వాత... నేరుగా ఇంటి గడప వరకు సరఫరా చేసే విధానం అమలు చేయాలని రైతులు, పర్యావరణ సంస్థలు, గ్రామస్తులు ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. వాగుల వెంట ఉన్నటువంటి మట్టిని తీసి అట్టి మట్టిని నీటి ద్వారా శుద్ధిచేసి నాణ్యమైనటువంటి ఇసుకకు బదులుగా వాగు వెంట ఉన్నటువంటి మట్టిని తీసి అట్టి మట్టిని నీటి ద్వారా శుద్ధి చేసి నాణ్యతలేని ఇసుకను తయారు చేసి నిరుపేద ప్రజలను మభ్యపెట్టి డబుల్ బెడ్ రూమ్ వచ్చిన మండలంలోని డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ఇసుక కావాలని చెప్పిన వెంటనే నాణ్యత లేని ఇసుకను ఇసుక మాఫియా గ్యాంగ్ ఇదే మంచి ఇసుక అని అధిక ధరలకు ప్రజలకు అంటగడుతున్నారు ఇట్లాంటి మోసాలు ఎన్నో జరుగుతున్న మండలంలోని అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న తీరును చూసి ప్రజలు నిర్ఘాంత పోతున్నారు ఇట్టి మాఫియా చేసే మోసాలను ఎప్పుడెప్పుడు అరికడతారా అని వారి గోడును వెళ్ళబుచ్చు కుంటున్నారు . ఇప్పటికైనా రెవిన్యూ, మైనింగ్ అధికారులు, స్పందించి మాఫియాని అరికట్టాలి అంటున్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు, 24 గంటలు రాత్రి పగలు లేకుండా ఇసుకను గ్రామాలలో అతివేగంతో నంబర్ ప్లేట్లు లేని టాక్టర్లు, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మత్తు పానీయాలు తీసుకొని యువత రోడ్డు పై విచ్చలవిడిగా మద్యం సేవించి, మత్తు పదార్థాలు సేవించి , ట్రాక్టర్లు రోడ్లపై అధిక స్పీడుతో గ్రామాల నుంచి వెళ్లడం వలన ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు, మమ్ములను పట్టుకునే వారే లేరు అంటున్న ఇసుక మాఫియా గ్యాంగ్, ఇట్టి విషయాలను తక్షణమే అరికట్టాలని మండలం లోని గ్రామాల ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.

# డాక్టర్ అశోక్ ను ఫోన్ ద్వారా పరామర్శించిన సినీ నటి ఊర్వశి శారద



మహబూబాబాద్, జూన్ 25(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండలోనీ ఒక ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొంది మానుకోటకు చేరుకున్న ప్రముఖ సామాజికవేత్త, హోమియోపతి వైద్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ ను జాతీయ ఫిలింఫేర్ అవార్డు గ్రహీత ప్రముఖ సినీనటి, పద్మశాలి బిడ్డ ఊర్వశి శారద ఫోను ద్వారా పరామర్శి0చి త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. డాక్టర్ అశోక్ త్వరగా కోలుకొని మళ్లీ సమాజసేవలో పునరంకితం కావాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని అడ్వకేట్స్ కాలనీలో డాక్టర్ అశోక్ ను పరామర్శించిన వారిలో పలువురు పద్మశాలి, బిసి, ప్రజా సంఘాల నాయకులు ఉన్నారు.

# గాయపడిన వ్యక్తిని పరామర్శ, ఆర్థిక సాయం



వెల్దండ 25 జూన్ (వు దయం ప్రతినిధి) మండల పరిధిలోని పోతే పెల్లి గ్రామానికి చెందిన రామస్వామి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్నాడు సమాచారం తెలుసుకున్న టిఆర్ఎస్ యువ నాయకుడు తగుల్ల కొండలు యాదవ్ రామస్వామిని పరామర్శించి రూ.3000 ఆర్థిక సహాయం చేయడం అంద చేశారు వెంబడి అంజి యాదవ్,శివ యాదవ్,మహేష్ యాదవ్,శేఖర్ చారి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అకౌంట్లో రూ.139,75,20,743 కోట్లు రైతు భరోసా నిధులు జమ

## –జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జూన్25(వుదయం ప్రతినిధి) భూపాలపల్లి జిల్లాలో 1,16,099 మంది రైతుల అకౌంట్లో రూ.139,75,20,743 కోట్లు రూపాయలు రైతు భరోసా నిధులు జమ జరిగినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం తెలిపారు.రైతులకు సాగు అవసరాలకు ఉపయోగపడేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 16వ తేదీ నుండి రైతు భరోసా నిధులు నేరుగా రైతుల ఖాతాలకు జమ చేస్తున్నట్లు తెలిపారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా పథకం కింద ఈ నిధులు పంపిణీ చేసినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ సాయంతో రైతులు విత్తనాలు, ఎరువులు, ఇతర సాగు అవసరాలకు వినియోగాయానికి అవకాశం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు.

# వ్యాస రచన పోటీలలో సంకీర్తన జిల్లా స్థాయికి ఎంపిక



జయశంకర్ భూపాలపల్లి జూన్ 25(వుదయం ప్రతినిధి) వ్యాస రచన పోటీలలో సంకీర్తన జిల్లా స్థాయికి ఎంపికైనట్లు మహాదేవపూర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండం రాజిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ నిరోధక దినోత్సవం సందర్భంగా మండల విద్యాధికారి ప్రకాష్ బాబు ఆధ్వర్యంలో మహాదేవపూర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి వ్యాస రచన పోటీలలో బాలుర పాఠశాల 9వ విద్యార్థిని సల్పాల సంకీర్తన మొదటి స్థానంలో నిలిచింది అని అన్నారు నేడు (గురువారం) జిల్లాలో జరిగే పోటీలలో పాల్గొననుందని రెండవస్థానంలో బాలికల పాఠశాల నుండి 10వ తరగతి విద్యార్థిని అన్విత ఎంపికైందని పేర్కొన్నారు విద్యార్థులలో,సమాజంలో యువతలో మాదక ద్రవ్యాల ప్రభావం వల్ల కలగబోయే అనర్థాలు మరియు వాటి నిరోధకత అవగాహనా కల్పించడంలో భాగంగా ఈ పోటీలు నిర్వహించడం జరిగిందని వెల్లడించారు పాఠశాల ప్రధానోపాధ్యాయునితో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు అని తెలిపారు.

# జర్నలిస్ట్ శ్రీకాంత్ రెడ్డి పై దాడి హేయమైన చర్య



జయశంకర్ భూపాలపల్లి జూన్ 25(వుదయం ప్రతినిధి) ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని నార్లపూర్ గ్రామానికి చెందిన జర్నలిస్ట్ శ్రీకాంత్ రెడ్డిపై దాడి చేయడం హేయమైన చర్యని,ప్రభుత్వం నిందితులను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని టియుడబ్ల్యూజె (ఐజెయు) భూపాలపల్లి జిల్లా కోశాధికారి చింతల కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు.టియుడబ్ల్యూజె జిల్లా కమిటీ ఆదేశాలతో బుధవారం మండలంలోని కొయ్యూర్ ప్రెస్ క్లబ్ లో మండల ప్రధాన కార్యదర్శి శనిగల లక్ష్మన్ తో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు శ్రీకాంత్ రెడ్డిపై మంగళవారం సాయంత్రం కొంతమంది దుండగులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లుగా తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండే జర్నలిస్టులపై దాడులు నిరంతరం కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఏదైనా సమస్య ఉంటే కూర్చొని మాట్లాడాలే తప్ప, దాడులు చేయడం ఎంతవరకు సమంజసంని ప్రశ్నించారు. శ్రీకాంత్ రెడ్డిపై దాడికి పాల్పడిన వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.లేనివక్షంలో సంఘాలకు అతీతంగా జర్నలిస్టులమంతా ఏకమై ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# కాంగ్రెస్ సేవాదళ్ ను విస్తృతం చేయాలి.!

## –ఎమ్మెల్యే కడియం శ్రీహరి
## –ఎమ్మెల్యే కడియం శ్రీహరి ని మర్యాద పూర్వకముగా కలిసిన సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్



హనుమకొండ జూన్ 25(వుదయం జిల్లా ప్రతినిధి) : స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే, మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి ని బుధవారం రోజున హనుమకొండ లోని ఎమ్మెల్యే గృహములో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలలో తీసుకెళ్లాలని బొచ్చు చందర్ కు సూచించారు. రానున్న స్థానిక ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లను గెలిపించుటకు కృషి చేయాలని చెప్పారు. హనుమకొండ జిల్లాలో కాంగ్రెస్ సేవాదళ్ ను విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిన్నాల గోనాద్, హనుమకొండ నియోజవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు తాళ్లపల్లి రాజు, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా జనరల్ సెక్రెటరీ తాటికొండ ప్రసాద్, కాంగ్రెస్ సేవాదళ్ ఇన్స్పెక్టర్ పి. యాదగిరి, పరకాల నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాస్, జల్లెల్ల కృష్ణమూర్తి, కొక్కిరాల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క రైతుగా ప్రశ్నినిస్తున్న కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంబురాలు దేనికి

## –భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



జయశంకర్ భూపాలపల్లి జూన్ 25(వుదయం ప్రతినిధి) ఒక్కరైతుగా ప్రశ్నినిస్తున్న కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంబురాలు దేనికి అని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ కార్యక్రమంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ రైతులను మోసం చేసినందుకా నిరుద్యోగ భృతి ఇవ్వకుండా నిరుద్యోగులను వంచించినందుకా మహిళలను,వృద్ధులను, వితంతువులను, వికలాంగులను దగా చేసినందుకా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు సంబరాలు జరుపుకుంటుందో చెప్పాలని ఓ రైతుగా ప్రశ్నిస్తున్నానని అన్నారు సంబరాలు జరుపుకుంటే మా బిఆర్ఎస్ పార్టీ జరుపుకోవాలి అని అన్నారు రైతు బంధు రైతు భీమా రైతులకు ఇచ్చి ప్రాజెక్టులు కట్టింది కేసీఆర్ అని ప్రతి ఇంటికి, ప్రతి ఎకరాకు నీరిచ్చి 24గంటలు కరెంట్ ఇచ్చింది కేసీఆర్ అన్నారు వృద్ధులకు,వితంతువులకు,వికలాంగులకు పెన్షన్లు పెంచింది కేసీఆర్ అన్నారు అందుకు సంబురాలు జరుపుకోవాల్సింది మేము, పాలాభిషేకాలు చేయాల్సింది కేసీఆర్ కి అని తెలిపారు పది ఏండ్ల పరిపాలనలో రైతులకి అండగా ఉన్నందుకు, దళితులకు దళితబంధు ఇచ్చి సమాన హోదా కల్పించినందుకు, గిరిజనులకు పోడు భూముల పట్టాలిచ్చినందుకు,ఎడారి లాంటి తెలంగాణను కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టి తెలంగాణ రాష్ట్రాన్ని పచ్చని మాగాణి చేసినందుకు మేము జరుపుకోవాలి సంబురాలు అని తెలంగాణ రాష్ట్ర కీర్తిని పెంచినందుకు కేసీఆర్ కి చేయాలి పాలాభిషేకాలు అని, ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసిన మీరు మీకెందుకీ సంబురాలు, పాలాభిషేకాలు అంటూ కాంగ్రెస్ పార్టీ వైఖరిపై మండిపడ్డారు పత్రిక స్వేచ్ఛను హరిస్తూ ములుగు జిల్లా తాడ్వాయి మండల విలేకరి శ్రీకాంత్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చేసిన దాడిని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు ములుగు ఎస్పీ ని ఈ సందర్భంగా ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ రైతు సంబురాల పేరిట చేస్తున్న పాలాభిషేకాలు ఎందుకోసం,ఎవరికీ చేస్తున్నారు అంటూ ప్రశ్నించారు అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకీ రేపు జరగబోయే ఎన్నికలలో ప్రజలు బిఆర్ఎస్ పార్టీని గెలిపించి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కర్రు కాల్చి వాత పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు కార్యకర్తలు గండ్ర అభిమానులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం:

## –సీపీఐ జిల్లా కార్యదర్శి లక్ష్మన్




బెల్లంపల్లి, జూన్25 (వుదయం ప్రతినిధి) ప్రజా సమస్యలపై సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలు చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మన్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కార్యదర్శి సాలిగామ సంతోష్ అధ్యక్షతన భగత్ సింగ్ భవన్లో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో జిల్లా మహాసభ లో చేసిన తీర్మానాలను ప్రజలకు వివరించారు. తాండూరు మండలానికి మంజూరురైన జూనియర్ కాలేజిని వెంటనే ప్రారంభించాలని, ఆలాగే ఐబీలో ప్రజల సౌకర్యార్థం సులబ్ కాంప్లెక్స్ నిర్మించి పార్టీలకు అతీతంగా అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మంచిర్యాల జిల్లా నాలుగో మహా సభలో రెండవసారి ఏకగ్రీవంగా జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన రామడుగు లక్ష్మణ్ తో పాటు కౌన్సిల్ సభ్యులు సాలిగామ సంతోష్, భయ్యా మోగిలి, కొండు బానేశ్ లను నాయకులు ఘనంగా సన్మానించారు. సమావేశంలో నరాల ప్రహ్లాద్, మలిశెట్టి సత్యనారాయణ, వాసాల నాగరాజు,పట్టీ శంకర్, దాసరి లక్ష్మి, పుట్ట బిమక్క, సముద్రాల ఆనంద్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రంథాలయానికి పుస్తకాలను బహుకరించిన తెలంగాణ రాష్ట్ర రచయితల సంఘం అధ్యక్షుడు

**-కామెడీ సతీష్ రెడ్డి.**



పరకాల జూన్ 25 (వుదయం ప్రతినిధి): పరకాల శాఖ గ్రంథాలయానికి ఉపాధ్యాయులు తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్య క్షులు కామిడి సతీష్ రెడ్డి సుమారు 5000 రూపాయాల విలువ అయిన వివిధ రకాల పుస్తకాలు కొనుగోలు చేసి గ్రంథ పాలకులు డీ. రాజేంద్ర ప్రసాద్ కి అంద చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విద్యావేత్త ఎస్.వి విద్యా సంస్థల అధినేత డా. సిరికొండ శ్రీనివాస చారి మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని స్వాతంత్రోద్యమం లో గ్రంథాలయాల పాత్ర ఎనలేనిది అని అన్నారు. ఉపాధ్యాయులు కవి కామిడి సతీష్ రెడ్డి పరకాల గ్రంథాలయం కి స్వంతముగ పుస్తకాలు కొనుగోలు చేసి అందించడం అభినందనీయం అన్నారు.ప్రతీ ఒక్కరు గ్రంథాలయం కి వచ్చి పుస్తకాలు చదివి ఉత్తమ పాఠకులుగా ఎదగాలని అన్నారు పుస్తక ప్రియులు సతీష్ రెడ్డి ని స్ఫూర్తిగా తీసుకుని పరకాల గ్రంథాలయానికి తమ వంతుగా పుస్తకాలు బహుకరన చేయాలని గ్రంథాలయాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రంథాలయం అభివృద్ధి కమిటీ ముఖ్య సలహా దారులు యడ్ల సుధాకర్ జర్నలిస్ట్ రేపాల నర్సింహ రాములు రంగ స్థల కళాకారులు ఏర్కొండ రామ దాసు బి.ఎం. ఎస్ సీనియర్ నాయకులు ఆడగాని జనార్దన్ రావు గ్రంథాలయ సిబ్బంది అరుణ పాఠకులు నూతన్ యాట రాజేందర్ రవి సురేష్ నవీన్ శ్రీనివాస్ అజయ్ సుమలత మేఘన శ్రీకాంత్ పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా మహాసభ వాయిదా

**ఆహ్వాన సంఘం అధ్యక్షులు గడిపె మల్లేశ్.**



హుస్నాబాద్ జూన్ 25 (వుదయం ప్రతినిధి): ఈ నెల 27 వ తేదీ శుక్రవారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని కె.జె.ఆర్ గార్డెన్ లో జరగాల్సిన సిపిఐ సిద్దిపేట జిల్లా 4వ మహాసభ అనివార్య కారణాల వల్ల వాయిదా వేయడం జరిగిందని మహాసభ ఆహ్వాన సంఘం అధ్యక్షులు, సిపిఐ మండల కార్యదర్శి గడిపె మల్లేశ్ తెలిపారు. హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి,సింగిరెడ్డి అమరుల భవన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో గడిపె మల్లేశ్ మాట్లాడుతూ ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి పార్టీని బలోపేతం చేసుకోవడం కోసం సంస్థాగతంగా నిర్మాణాన్ని పెంచడం కోసం గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు నిర్వహించే మహాసభలలో భాగంగా ఈ నెల 27న హుస్నాబాద్ లో జరగాల్సిన సిపిఐ జిల్లా మహాసభ వాయిదా వేయడం జరిగిందని మహాసభను ఎప్పుడు నిర్వహించేది తదుపరి తేది ప్రకటిస్తామని గడిపె మల్లేశ్ తెలిపారు విలేఖరుల సమావేశంలో ఆహ్వాన సంఘం కార్యదర్శి, సిపిఐ టౌన్ కార్యదర్శి ఎగ్గోజు సుదర్శన్ చారి, కోశాధికారి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యెడల వనేష్,ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్,భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ సిపిఐ మండల సహాయ కార్యదర్శి పోదిల కుమారస్వామి పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**-యాంటీ డ్రగ్స్ అవగాహన వారోత్సవాల్లో ఎస్ ఐ అబిలాష్**



హుస్నాబాద్ కోహెడజూన్ 25 (వుదయం ప్రతినిధి): యాంటీ డ్రగ్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లా పరిషత్ కోహెడ స్కూల్ లో ఏర్పాటు చేసిన డ్రగ్స్, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం కు లికోహెడ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి అభిలాష్ హాజరై విద్యార్థులతో మాట్లాడి మత్తు పదార్థాల వినియోగం వలన కలుగు నష్టాల పై అవగాహన కల్పించారు మరియు వ్యాసరచన, డ్రాయింగ్ కాంపిటీసన్ నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.రాష్ట్రవ్యాప్తంగా యాంటీ డ్రగ్ అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలంటూ సూచించారు. చిన్న వయసులోనే అవగాహన కల్పించడం ద్వారా విద్యార్థులు మత్తు పదార్థాలు, గంజాయి వంటి వాటికి దూరంగా ఉంటారన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మిన, సరఫరా చేసిన, సేవించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్కూల్ టీచర్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# జర్నలిస్ట్ శ్రీకాంత్ రెడ్డి పై దాడికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలి



జయశంకర్ భూపాలపల్లి జూన్ 25(వుదయం ప్రతినిధి) జర్నలిస్ట్ శ్రీకాంత్ రెడ్డి పై దాడికి పాల్పడ్డ వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ బుధవారం ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు ములుగు జిల్లా తాడ్వాయి మండలం నార్లపూర్ గ్రామానికి చెందిన జర్నలిస్ట్ శ్రీకాంత్ రెడ్డి పై మంగళవారం సాయంత్రం కొంతమంది కలసి దాడి చేయటం సరికాదని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండే జర్నలిస్టులపై దాడులు నిరంతరం కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఏదైనా సమస్య ఉంటే కూర్చొని మాట్లాడాలే తప్ప, దాడులు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. శ్రీకాంత్ రెడ్డి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తుందని, దాడికి పాల్పడిన వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు పోలీసులను కోరారు. లేనిపక్షంలో తెలంగాణ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. శ్రీకాంత్ రెడ్డి పై జరిగిన దాడిని ప్రతి ఒక్కరు ఖండించాలని పీక కిరణ్ పిలుపునిచ్చారు.

# బి కే ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా మట్టెదుల పండుగ వేడుకలు





నారాయణపేట టౌన్ జూన్ 25(వుదయం ప్రతినిధి)భారతీయ కిసాన్ సంగ్ ఆధ్వర్యంలో మట్టెద్దుల అమావాస్య వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. నారాయణపేట, దామరగిద్ద మండలం క్యాతన్ పల్లి గ్రామంలో మట్టెద్దుల అమావాస్య పురస్కరించుకొని క్యాతంపల్లి వీరభద్రేశ్వర స్వామి దేవాలయం లో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బి కే ఎస్ ఉపాధ్యక్షులు శరణయ్య స్వామి మట్టేదుల పూజ నిర్వహించి ఆశీర్వదించి రైతులకు పంటలు మంచిగా పండాలని ఈ సంవత్సరం పంటల దిగుబడి అధికంగా రావాలని సకాలంలో వర్షాలు పడి అధిక పంటలు పండాలని వారు కోరారు. భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా, నారాయణపేట జిల్లా మాజీ ఉపాధ్యక్షులు బాలచందర్ రెడ్డి, జిల్లా కోశాధికారి రంగారెడ్డి, సహాయ కార్యదర్శి మల్లికార్జున్, దామరగిద్ద మండల అధ్యక్షుడు మద్దెలబిడుపు సుభాష్, ఉపాధ్యక్షుడు మొగల్ మడక రాజు, ఉట్కూరు మండల%శీ% పగిడిమారి గ్రామ అధ్యక్షుడు మన్నె నాగార్జున, దామరగిద్ద హరీష్,రైతులు పాల్గొన్నారు. సమావేశంలో గత 15 రోజుల నుండి వర్షాలు రాక ఇబ్బంది పడుతున్న సందర్భంగా పొలాల్లో మొక్కలు వాడుదశకు రావడం జరుగుతుంది కాబట్టి వారందరూ వర్షం కొరకు ఎదురుచూస్తున్న సందర్భంగా భగవంతుడు ఈ ప్రాంతానికి వర్షం ఇవ్వాలని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో ఎవరికైనా రైతు భరోసా డబ్బులు రానీయడల సంఘానికి సంబంధించిన గ్రామ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, మండల కార్యవర్గం, జిల్లా కార్యవర్గానికి ఫిర్యాదు చేసి రైతుల పేర్లు నమోదు చేయిస్తే ప్రభుత్వం ద్వారా రైతు భరోసా రాని అభ్యర్థుల పేర్లను ప్రభుత్వానికి వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకుపోయి న్యాయం చేస్తామని వారు ఈ సందర్భంగా రైతులకు హామీ ఇచ్చారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి.



పరకాల జూన్ 25 (వుదయం ప్రతినిధి): దామర మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. లబ్ధిదారులకు విడుదల వారీగా రూ 5 లక్షలు అందజేయడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు ఇళ్లను నిర్మించుకోవాలని,అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు.ఉచిత ఇసుకను పంపిణీ చేస్తామని,అలాగే ప్రభుత్వఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు.

# ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడండి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బండ శ్రీధర్ రెడ్డి**



భద్రాద్రి కొత్తగూడెం జూన్ 25 (వుదయం ప్రతినిధి)ఆర్టిఐ హియరింగ్ లో భాగంగా రెవెన్యూ డివిజన్ కార్యాలయం కొత్తగూడెం ఆర్డీవో మధును సమాచార హక్కు సాధన స్రవంతి వారు మర్యాదపూర్వకంగా కలిసి మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని , ప్రభుత్వ భూములను ఆక్రమించి, అక్రమ కట్టడాలను చేపడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించే వారికి అండగా ఉన్న అధికారులు ఎంతటి ఎవరైనా, వారిపై శాఖాపరమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ విషయంపై ఆర్డీవో సానుకూలంగా స్పందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బోడికల ప్రేమ్ దయాల్,గండ్ర జితేందర్ రెడ్డి , వాసాల మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# జన్నారంలో వీపీ సింగ్ 94వ జయంతి వేడుకలు



జన్నారం, జూన్ 25(వుదయం విలేఖరి) జన్నారంలో విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ 94వ జయంతి వేడుకలను బీసీ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు.బుధవారం రోజున వి పి సింగ్ జయంతి పురస్కరించుకొని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ కడార్ల నరసయ్య వీపీ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వీపీ సింగ్ భారతదేశ ఏడవ ప్రధానమంత్రిగా 1989-1990 మధ్యకాలంలో పనిచేశాడని,మండల్ కమిషన్ నివేదిక ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీలకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని పోరాడిన ప్రధాని ఆయన అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీకేయుపిఎస్ మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడేపు లక్ష్మీనారాయణ,మండల బీసీ సంఘం అధ్యక్షుడు గూడ అశోక్,ఖానాపూర్ నియోజకవర్గ కో కన్వీనర్ ఆంధ్ర పురుషోత్తం,దాసరి తిరుపతి,గుడ్ల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# వైబ్రేట్ అకాడమీ అవార్డు గెలుచుకున్న విద్యార్థులు!



హనుమకొండ, జూన్ 25(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీఎస్సీ చదువుతున్న విద్యార్థులు బెంగళూరులోని వైబ్రేట్ అకాడమీ వారు నిర్వహించిన రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ వారి ఇంటర్వ్యూ కి సమాధానాలు చెప్పడం ద్వారా గిఫ్టును నలుగురు విద్యార్థులు హృతిక్ రాజు, అశోక్, సాత్విక్, జయంత్ వెయ్యి రూపాయల చొప్పున గెలుచుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుంకరి జ్యోతి తెలిపారు. బుధవారం తన చాంబర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ , వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, విభాగం అధ్యాపకులు డాక్టర్ జితేందర్, డాక్టర్ సరిత, విద్యార్థులను.

# గత సంవత్సరం 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గంగిశెట్టి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు.



పరకాల జూన్25 (వుదయం ప్రతినిధి): హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు గత విద్యా సంవత్సరము 2024-25 లో హనుమకొండ జిల్లా నడికూడ మండలంలోని ప్రభుత్వ సెక్టార్లలో పదవ తరగతి పరీక్షలో ఉత్తమ ప్రతిభను కనబరిచి మంచి మార్కులు సాధించిన మొదటి పదిమంది విద్యార్థులకు ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ మెమొంటోలు,శంకర్ నారాయణ డిక్షనరీలు మండల విద్యాధికారి,స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రతి సంవత్సరము ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అమూల్యమని,విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని తెలిపారు.బహుమతులు పొందిన మొదటి పదిమంది విద్యార్థులు ఎం.వర్షిత్ నడికూడ,కే.భవిత రాయపర్తి,బి ప్రణయ్ నడికూడ, ఎం అక్షయ నడికూడ,ఈ వినోద్ నార్లాపూర్,బి.సాయితేజ కౌకొండ, సిహెచ్.ప్రేంజిత్ కుమార్ చర్లపల్లి, టి.ఉమేష్ చంద్ర వరికోల్,టి.గణేష్ నడికూడ,బి.రఘు,లకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ

**-నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



నారాయణపేట టౌన్ జూన్ 25(వుదయం ప్రతినిధి) రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న ప్రాధాన్యత మరోసారి రైతు భరోసా నిధుల విడుదలతో వెల్లడైంది అని నారాయణపేట జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్ అన్నారు. 2025 వానాకాలం లో సాగుకు సిద్ధమవుతున్న ఈ సమయంలో రైతులకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచేలా ప్రభుత్వం రైతు భరోసా నిధులను జమ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు అని ఆమె అన్నారు.ఈ నిధుల ద్వారా విత్తనాలు, ఎరువులు, ఇతర సాగు అవసరాలకు సంబంధించి రైతులకు మద్దతు లభించనుండటంతో, చాలా మంది రైతులు ముందుగానే అవసరమైన వ్యవసాయ సామాగ్రిని సిద్ధం చేసుకుంటున్నారు. ఈ విధంగా సాగుకు ముందు పెట్టుబడి సాయంగా రైతులకు రైతు భరోసా నిధులు అందడం ఎంతో మేలు జరుగుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.రైతు భరోసా నిధుల విడుదల ద్వారా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు కృతజ్ఞతలు తెలిపారు. సాగులో జాప్యం కాకుండా సకాలంలో సహాయం అందించడం అభినందనీయమని రైతులు పేర్కొన్నారు. రైతు అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కొనసాగిస్తున్న చర్యలు భవిష్యత్తులో వ్యవసాయాన్ని మరింత స్థిరంగా, లాభదాయకంగా మార్చనున్నాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో 2025 సంవత్సరం వానాకాలం సీజన్ కు గానూ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయడం సోమవారం నుంచి ప్రారంభించింది. ఎకరానికి సంవత్సరం కు 12 వేల రూ. ల చొప్పున వానాకాలం 2025 సీజన్ కు 6 వేల రూ ల చొప్పున రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు ఆమె తెలిపారు. జిల్లాలో జూన్ 25 వ తేదీ మధ్యాహ్నం 12 గంటల వరకు1,79,371 మంది రైతుల ఖాతాల్లో రూ.260 కోట్ల 93 లక్షల నిధులు విజయవంతంగా జమయ్యాయని కలెక్టర్ తెలిపారు. వానాకాలం 2025 రైతు భరోసా నిధుల పంపిణీపై మండలాల వారీగా వివరాలు జూన్ 25 మధ్యాహ్నం 12 గంటల వరకు జిల్లాలో వానాకాలం 2025కు సంబంధించిన రైతు భరోసా నిధుల పంపిణీ విజయవంతంగా కొనసాగుతోంది. మొత్తం 13 మండలాల నుంచి 183500 మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్దిపొందేందుకు అర్హులుగా గుర్తించబడ్డారు. ఇందుకోసం 262 కోట్ల 19 లక్షల రూపాయల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడానికి చర్యలు తీసుకోగా, కాగా ఇప్పటి వరకు 179371 మంది రైతులకు 260 కోట్ల 93 లక్షల రూపాయల నిధులు విజయవంతంగా జమయ్యాయి. ప్రభుత్వం అందజేసిన ఈ నగదును జిల్లా లోని రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలుకు వాడుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ పేదవిద్యార్థులకు సివిల్ సర్వీసులో ఉచిత శిక్షణ కర పత్రాన్ని ఆవిష్కరించిన.

**-వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు..**



పర్వతగిరి జూన్ 25 ( వృదయం ప్రతినిధి ) : హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయం లోబుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ పేద విద్యార్థులకు టీజీ ఎస్సి ఎస్సి ఆధ్వర్యంలో సివిల్ సర్వీసులో ఉచిత శిక్షణ కలపత్రాన్ని ఎమ్మెల్యే నాగరాజు ఆవిష్కరించినారుఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ అధ్యయన కేంద్రం బంజార హిల్స్ రోడ్ నెం 14 కె.బి.ఆర్ పార్క్ కు ఎదురుగా, హైదరాబాద్ నందు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ (యు.పి.ఎస్.సి) సివిల్ సర్వీస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (సి.యస్.ఎ.టి) 2025-26 విద్యా సంవత్సరం ప్రవేశానికి సంబంధించి నిర్వహించే ప్రిలిమినరీ పరీక్షలకు చెందిన నిరుద్యోగులైన, అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బి.సి. మైనారిటీ వర్గాల వారు ఏదైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ ఉత్తీర్ణులై వార్షిక ఆదాయం 3 లక్షలు మించకుండా ఉన్నటువంటి వారు %http://tsstudycircle.co.in% వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో మాత్రమే జులై 7 వరకు దరఖాస్తు జేసుకోవలసిందిగా కోరారు.దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 13.07.2025 న ఎంపిక పరీక్షా నిర్వహించడం జరుగుతుంది. ప్రవేశ పరీక్షలో పొందిన మెరిట్ ఆధారంగా అర్హులైన అభ్యర్థులకు ప్రవేశం కల్పించి యస్సీ స్టడీ సర్కిల్ బంజార హిల్స్ హైదరాబాద్ లో సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ పరీక్షకు 10 మసాలా పాటు ఉచిత వసతి భోజనంతో కూడిన శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. కావునా అర్హులైన అభ్యర్థులు తెలంగాణ రాష్ట్రప్రభుత్వంకల్పించిన ఈసదవకాశాన్ని సద్వినియోగం పరుచుకోవాలని కోరారు. ఈఆవిష్కరణకార్యక్రమంలోతెలంగాణ యస్సీ స్టడీ సర్కిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ సంచాలకులు డాక్టర్.కె. జగన్ మోహన్, వెంకటేశ్వర్లు, సందేల కార్నెల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ గా పదోన్నతి పొందిన డా.బి . సునీతకు సన్మానం



హనుమకొండ, జూన్ 25(వుదయం జిల్లా ప్రతినిధి) : పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ పీజీ కళాశాల (స్వయంప్రతిపత్తి) హనుమకొండ తెలుగు అసోసియేట్ ప్రొఫెసర్ డా. బి . సునీత ప్రొఫెసర్ గా పదోన్నతి పొందిన సందర్భంగా కళాశాల స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో అభినందన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్ట్ నెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి అధ్యక్షత వహించి మాట్లాడుతూ డా.బి.సునీత కు ప్రొఫెసర్ గా పదోన్నతి కల్పిస్తూ కళాశాల విద్య కమీషనర్ ఉత్తర్వులు అందించారని, ఇది కళాశాలకు గర్వకారణమని, వారు విద్యా వ్యవస్థ కు చేసిన సేవలు సర్వదా ప్రశంసనీయమని అన్నారు.సన్మాన గ్రహీత డా. బి.సునీత మాట్లాడుతూ తాను ఈ కళాశాలలో పనిచేస్తూ ప్రొఫెసర్ గా పదోన్నతి పొందడం చాలా ఆనందాన్ని,సంతోషాన్ని కలిగించిందనీ అన్నారు. తనకు సన్మానం చేసిన సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులవారికి,స్టాఫ్ క్లబ్ కు,ఉపన్యాసక బృందానికి,బోధనేతర సిబ్బందికి కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నాననీ అన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ , స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో డా. బి.సునీతను శాలువా,పుష్ప గుచ్ఛం అందించి ఘనంగా సన్మానించడం జరిగింది.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా . జి.సుహాసిని, ఐ క్యూ ఏ సీ కోఆర్డినేటర్ డా . డి. సురేష్ బాబు,స్టాఫ్ క్లబ్ సెక్రటరీ అకడమిక్ కో ఆర్డినేటర్ డా. ఎం.అరుణ,అధ్యాపకులు మధు,సుజాత, మమత,రాజేశ్వరి,లక్ష్మీకాంతం, రత్నమాల,శ్రీనివాస్,సామ్యూల్ ప్రవీణ్ మార్,పద్మ,రామకృష్ణారెడ్డి,రేణుక,సువర్ణ,రమేష్ కుమార్,రాంరెడ్డి, కవిత,బాలరాజు, అరుణ,సారంగపాణి,నవనీత,శ్రీలత, ప్రశాంతి,రాజిరెడ్డి,లకన్ సింగ్,జ్యోతిర్మయి, యుగంధర్, జ్యోతి,సుభాషిణి, ప్రతిభ,సుమలత మరియు భోధన బోధనేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.




# బిజినెస్



## హార్లే డేవిడ్సన్ లవర్స్‌కు శుభవార్త.. అదిరే ఫీచర్స్‌తో నయా బైక్ రిలీజ్



మానవ జీవితంలో ద్విచక్ర వాహనాలు ప్రముఖ భాగంగా మారాయి. అవి లేకుండా రోజు గడవలేని పరిస్థితి నెలకొంది. యువత నుంచి పెద్దల వరకూ, పురుషులతో పాటు మహిళలు తమ అవసరాలను అనుగుణంగా ఉండే ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేస్తున్నారు. చదువు పూర్తి చేసుకుని, ఉద్యోగంలో చేరిన యువత తొలి ప్రాధాన్యం కూడా ద్విచక్ర వాహనమే. ఈ నేపథ్యంలో పలు టూవీలర్ కంపెనీలు వివిధ రకాల మోడళ్లను మార్కెట్ లోకి విడుదల చేస్తున్నాయి. నాణ్యత, మన్నిక కలిగిన వాహనాలను తయారు చేస్తూ కొనుగోలుదారుల మన్ననలు పొందుతున్నాయి. అలాంటి కంపెనీల్లో హార్లే డేవిడ్సన్ ఒకటి. ప్రస్తుతం ఈ కంపెనీ మన దేశంలో తన 2025 మోటారు సైకిల్ లైనప్ ధరలను ప్రకటించింది. మోటారు సైకిళ్లను ఇష్టపడే వారందరికీ హార్లే డేవిడ్సన్ బైక్ లు సుపరిచితమే. సాధారణ బైక్ లతో పోల్చితే వీటి ధర కొంచెం ఎక్కువగా ఉంటుంది. దీంతో చాలామంది రైడర్లు తమ జీవితంలో ఒక్కసారైనా వాటిని నడపాలని కోరుకుంటారు. డిజైన్, లుక్, సామర్థ్యం, నాణ్యత పరంగా హార్లే డేవిడ్సన్ బైక్ లు ఎప్పుడూ ముందు స్థానంలో ఉంటాయి. వీటిపై కూర్చుని డ్రైవింగ్ చేస్తుంటే ఒకరకమైన రాజసం కనిపిస్తుంది. ప్రస్తుతం ఈ కంపెనీ తన 2025 మోడళ్లను అధికారికంగా విడుదల చేసింది. దేశ వ్యాప్తంగా ఉన్న షోరూమ్ లలో ప్రీ బుకింగ్ లు కూడా మొదలయ్యాయి. ప్రముఖ టూ వీలర్ కంపెనీ హీరో మోటాకార్ప్ తో హార్లే డేవిడ్సన్ కు భాగస్వామ్యం కొనసాగుతోంది. ప్రస్తుతం మన దేశంలో విడుదల చేయనున్న వాహనాలపై మార్కెట్ లో ఆసక్తి నెలకొంది. వీటిలో ఎంట్రి లెవల్ అయిన ఎక్స్ 440 ధరను రూ.2.39 లక్షలుగా నిర్దారణ చేశారు. ఇక 2025 మోడళ్లలకు సంబంధించి నైట్ స్టర్ రూ.13.51 లక్షలు, నైట్ స్టర్ స్పెషన్ రూ.14.29 లక్షలు, స్పోర్ట్ స్టర్ ఎస్ రూ.16.70 లక్షలు పలుకుతున్నాయి. హెరిటేజ్ క్లాసిక్ రూ.23.85 లక్షలు, ఫ్యాట్ బోయ్ రూ.25.90 లక్షలు, పాన్ అమెరికా స్పెషల్ రూ.25.10 లక్షలు, బ్రేక్ అవుట్ రూ.37.19 లక్షలుగా ప్రకటించారు. ఇక సీవీవో మోడల్స్ లోని స్ట్రీట్ గ్లైడ్, రోడ్ గ్లైడ్ లను త్వరలోనే ప్రారంభించనున్నారు. వాటి ధరలు కూడా వెల్లడించాల్సి ఉంది. హార్లే డేవిడ్సన్ తన కొత్త లైనప్ మోడళ్లను అనేక ప్రత్యేకతలతో తీసుకువచ్చింది. ముఖ్యంగా డిజైన్ ను ఛ్చాలా ఆకర్షణీయంగా రూపొందించింది. పాత లైనప్ కు కొన్ని మార్పులు చేసి ఆధునాతనంగా మార్పులు చేసింది. ఇంజిన్, లుక్, టెక్నాలజీలపై శ్రద్ధ చూపింది. రైడర్లకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు, డ్రైవింగ్ సులభం చేసేందుకు కొత్త టెక్ ఫీచర్లను తీసుకువచ్చింది. ఈ కొత్త బైక్ లపై మార్కెట్ లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆ తరహా మోడళ్లకు మన దేశంలో ఆదరణ పెరుగుతున్న నేపథ్యంలో హార్లే డేవిడ్సన్ మార్కెట్ లో ఇతర వాహనాలకు మంచి పోటీ ఇస్తుందని భావిస్తున్నారు.

## పిఎఫ్ ఫండ్ ఆటో సెటిల్‌మెంట్ రూ. 5 లక్షలకు పెంపు




ఉద్యోగ భవిష్య నిధి సంస్థ ఇపిఎఫ్ఒ సభ్యులకు శుభవార్త. ముందస్తు పిఎఫ్ ఫండ్‌కు సంబంధించి ఆటో సెటిల్‌మెంట్ పరిధిని సవరించింది. ప్రస్తుతం రూ.లక్షగా ఉన్న మొత్తాన్ని రూ.5 లక్షలకు పెంచింది. ఇప్పుడు మీరు మీ పిఎఫ్ ఫండ్ నుండి అడ్వాన్స్ తీసుకోవాలనుకుంటే, మీరు ఎక్కువ సమయం వేచి ఉండాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం ఆటో సెటిల్మెంట్ పరిమితిని రూ. 1 లక్ష నుండి రూ. 5 లక్షలకు పెంచింది. ఈ సమాచారాన్ని కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రి మన్సుఖ్ మాండవియా అందించారు. అంటే ఇకపై రూ.5 లక్షల వరకు క్లెయిమ్‌లు త్వరితగతిన సెటిల్ కానున్నాయి. అత్యవసర సమయాల్లో పిఎఫ్ ఫండ్ క్లెయిమ్స్ చేసే ఈపీఎఫ్ఓ సభ్యులకు దీనివల్ల లబ్ధి చేకూరనుందని కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ ప్రకటించారు. కొవిడ్ సమయంలో ఆటోసెటిల్‌మెంట్ విధానాన్ని తొలిసారి ఈపీఎఫ్ఓ తీసుకొచ్చింది. తద్వారా ప్రజలు వీలైనంత త్వరగా తమ నిధులను పొందగలిగారు. గతంలో ఈ పరిమితి రూ. 1 లక్ష వరకు ఉండేది. కానీ ఇప్పుడు దానిని రూ. 5 లక్షలకు పెంచారు. అత్యవసర పరిస్థితుల్లో అకస్మాత్తుగా డబ్బు అవసరమైన వారికి ఇది ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది. సాధారణ పీఎఫ్ సెటిల్‌మెంట్‌ను వేగవంతం చేసేందుకు ఆటో ప్రాసెసింగ్‌ను ఈపీఎఫ్ఓ తీసుకొచ్చింది. మానవ ప్రమేయం లేకుండా క్లెయిమ్‌లను పరిష్కరించడమే ఈ ఆటో సెటిల్‌మెంట్ ముఖ్య ఉద్దేశం. వివాహం, ఉన్నత విద్య, ఇంటి కొనుగోలు చేయడం కోసం ఈపీఎఫ్ ఆటో-సెటిల్‌మెంట్ సౌకర్యాన్ని ప్రవేశపెట్టింది. దీని సాయంతో ఇకపై రూ.5 లక్షల వరకు మానవ ప్రమేయం లేకుండా ఆన్‌లైన్‌లో వేగంగా క్లెయిమ్ పొందొచ్చు. ఆటో సెటిల్‌మెంట్ అనేది ఐటీ వ్యవస్థతో పని చేస్తుంది. అర్హత ఉండి.. కేవైసీ, బ్యాంక్ వ్యాలిడేషన్ పూర్తయినట్లయితే ఐటీ టూల్స్ పేమెంట్‌ను ఆటోమేటిక్‌గా ప్రాసెస్ చేస్తాయి. దీనివల్ల క్లెయిమ్ సెటిల్‌మెంట్ 3-4 రోజుల్లో పూర్తి అవుతుంది. ఇపిఎఫ్ఒ తాజా డేటా ప్రకారం, ఏప్రిల్ 2025లో 19.14 లక్షల మంది కొత్త సభ్యులు చేరారు. ఇది మార్చి 2025తో పోలిస్తే 31.31 శాతం పెరుగుదల. గత సంవత్సరం ఏప్రిల్ 2024తో పోలిస్తే 1.17 శాతం ఎక్కువ. ఇందులో అత్యధికంగా 18 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు గల యువత ఉన్నారు. ఈ వయస్సులోనే, 4.89 లక్షల మంది ఇపిఎఫ్ఒలో చేరారు, ఇది మొత్తం కొత్త సభ్యులలో 57.67 శాతం. రాష్ట్రాల వారీగా గణాంకాల విషయానికొస్తే, మహారాష్ట్ర అన్ని రాష్ట్రాలను అధిగమించి అత్యధిక సంఖ్యలో కొత్త పిఎఫ్ సభ్యులను చేర్చుకుంది. ఇది కాకుండా, ఏప్రిల్ 2025లో ఇపిఎఫ్ఓను విడిచిపెట్టి తిరిగి ప్రవేశించిన 15.77 లక్షల మంది కూడా ఉన్నారు. ఇది ఉపాధి అవకాశాలు, పిఎఫ్ గురించి అవగాహన రెండూ పెరుగుతున్నాయనడానికి బలమైన సూచన.




## ఆయుధ తయారీలో భారత్ మార్క్.. పెరుగుతున్న తయారీ కేంద్రాలు

ఒకప్పుడు రష్యా, అమెరికా, ఫ్రాన్స్ వంటి దేశాల నుంచి రక్షణ దిగుమతులపై ఎక్కువగా ఆధారపడిన భారతదేశం ప్రస్తుతం స్వయం సమృద్ధి పొందుతున్న సైనిక శక్తిగా అభివృద్ధి చెందుతోంది. 'ఆత్మనిర్భర్ భారత్', 'మేక్ ఇన్ ఇండియా' వంటి కార్యక్రమాల వల్ల దేశంలో ఇప్పుడు దాని సొంత ట్యాంకులు, క్షిపణులు, ఫైటర్ జెట్‌లు, ఫిరంగి, జలాంతర్గాములను ఉత్పత్తి చేస్తున్నారు. రక్షణ సామర్థ్యాల్లో భారత వృద్ధిని తెలియజేస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. భారతదేశంలో హైదరాబాద్, పూణే, జబల్పూర్, బెంగళూరు, నాగ్‌పూర్ మరియు కొచ్చి వంటి నగరాలు వాటి ఐటీ, పారిశ్రామిక బలానికి మాత్రమే కాకుండా ఆధునిక ఆయుధాల ఉత్పత్తికి కీలక కేంద్రాలుగా కూడా వేగంగా గుర్తింపు పొందుతున్నాయి. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీఓ), హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్(హెచ్ఏఎల్), భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ వంటి ప్రధాన రక్షణ సంస్థలు, అనేక ప్రైవేట్ సంస్థలు ఈ ప్రాంతాల్లో తయారీ కేంద్రాలను నెలకొల్పాయి. ఇటీవల బెంగళూరులోని హెచ్ఏఎల్ అభివృద్ధి చేసిన 'తేజస్' ఫైటర్ జెట్‌ను భారత వైమానిక దళంలో చేర్చారు. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన తేజస్, క్షిపణి లాంచర్లు, స్మార్ట్ రాడార్ వ్యవస్థలు, సూపర్‌సోనిక్ సామర్థ్యాలతో సహా అధునాతన లక్షణాలతో రూపొందించారు. భారతదేశ వైమానిక పోరాట నౌకాదళాన్ని మరింత బలోపేతం చేయడానికి హెచ్ఏఎల్ ఇప్పుడు మరింత అధునాతన వెర్షన్ 'తేజస్ మార్క్ 2'పై పని చేస్తోంది. తమిళనాడులోని అవడిలో ఉత్పత్తి చేసిన అర్జున్ ట్యాంక్, పాకిస్తాన్ ట్యాంకుల కంటే యుద్ధంలో అత్యుత్తమమైనదిని పరిగణిస్తున్నారు. అలాగే జబల్పూర్‌లోని గన్ క్యారేజ్ ఫ్యాక్టరీ 'ధనుష్' ఫిరంగిని అభివృద్ధి చేసింది. దీనిని 'స్వదేశీ బోఫోర్స్' అని పిలుస్తారు. అలాగే హైదరాబాద్‌లో డీఆర్‌డీఓ, భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) సంయుక్తంగా ఆకాశ్ మరియు నాగ్ క్షిపణులను ఉత్పత్తి చేస్తున్నాయి. ఆకాశ్ క్షిపణి వాయు రక్షణ కోసం రూపొందించారు.

బ్రహ్మోస్ క్షిపణి ప్రారంభంలో భారతదేశం, రష్యా మధ్య జాయింట్ వెంచర్ అయినప్పటికీ ఇప్పుడు దీనిని దేశీయంగా తయారు చేస్తున్నారు. భారతదేశపు మొట్టమొదటి స్వదేశీ విమాన వాహక నౌక, ఐఎన్ఎస్ విక్రాంత్, కొచ్చిలో నిర్మించారు. అదనంగా విశాఖపట్నంలో నిర్మించిన అణు జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిహంత్‌ను స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తుంది. భారతదేశం సముద్రంలో సూపర్ పవర్‌గా మారుతుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే చండీగఢ్, కాన్పూర్‌లోని ఆయుధ కర్మాగారాల్లో ఇప్పుడు ఐఎన్ఎస్ఏఎస్ రైఫిల్, ఏకే-203, కార్బైన్‌ల వంటి చిన్న ఆయుధాలను తయారు చేస్తున్నారు.

## దిగివస్తున్న బంగారం ధరలు..! తులం ధర ఎంతుందంటే..



బంగారం ధరలు ఆల్‌టైమ్ గరిష్టంలో ట్రేడ్ అవుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా.. తులం పసిడి ధర లక్ష మార్కు దాటి పరుగులు పెట్టింది. ఈ క్రమంలోనే బంగారం ధర రెండు రోజుల నుంచి దిగివస్తూ కాస్త ఊరటనిస్తోంది. కాగా.. ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య యుద్ధం, అంతర్జాతీయంగా ఈక్విటీ మార్కెట్లపై ఒత్తిడి, ముడిచమురు ధరలు పెరగడం వంటి అంశాలు పసిడి ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. అటు వెండి ధరలు కూడా గరిష్ట స్థాయిల్లోనే కొనసాగుతున్నాయి. అయితే.. బులియన్ మార్కెట్‌లో పసిడి, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది.. వీటి ధరలు ఒక్కోసారి తగ్గితే.. మరికొన్ని సార్లు పెరుగుతూ వస్తుంటాయి. తాజాగా.. బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి. జూన్ 25 2025 బుధవారం ఉదయం వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.99,210 ఉండగా.. 22 క్యారెట్ల ధర 90,940 లుగా ఉంది. వెండి కిలో ధర రూ.1,08,900లుగా ఉంది. బంగారం తులంపై రూ.10, వెండి కిలోపై రూ.100 మేర ధర తగ్గింది. అయితే.. ఈ ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.99,210 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.90,940 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,18,900లుగా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,210 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.90,940లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,18,900 లుగా ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,360, 22 క్యారెట్ల ధర రూ.91,090 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,08,900లుగా ఉంది.ముంబైలో 24 క్యారెట్ల ధర రూ.99,210, 22 క్యారెట్ల ధర రూ.90,940 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,08,900లుగా ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.99,210 లు ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.90,940 లుగా ఉంది. వెండి ధర కిలో రూ.1,18,900 లుగా ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.99,210, 22 క్యారెట్ల ధర రూ.90,940 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,08,900 లుగా ఉంది.

## రుణ డిమాండ్‌లో మందగింపు రిటైల్ క్రెడిట్‌లో 5 శాతం తగ్గుదల

రుణాలు జారీలో మందగింపు చోటు చేసుకుంది. ఈ ఏడాది మార్చితో ముగిసిన త్రైమాసికంలో రిటైల్ రుణాల జారీలో 5 శాతం తగ్గుదల చోటు చేసుకుందని ట్రాన్స్‌యూనియన్ సిబిల్ ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. ముఖ్యంగా గృహ రుణాలు, క్రెడిట్ కార్డుల వ్యయాలు తగ్గాయని విశ్లేషించింది. మరోవైపు అన్‌సెక్యూర్డ్ రుణాల్లో మాత్రం 30 శాతం పెరుగుదల ఉండటం ఆందోళకరం. గడిచిన మార్చి త్రైమాసికంలో గృహ రుణాల్లో సంఖ్యా పరంగా 7 శాతం పతనం చోటు చేసుకోగా.. విలువ పరంగా 1 శాతం తగ్గుదల చోటు చేసుకుంది. ఆస్తుల రుణాల్లోను వరుసగా 1 శాతం, 15 శాతం చొప్పున మందగిస్తుంది. విలువ పరంగా క్రెడిట్ కార్డుల వ్యయాలు ఏకంగా 32 శాతం క్షీణించాయి. ద్విచక్ర వాహన రుణాలు సంఖ్యా పరంగా 1 శాతం తగ్గగా.. విలువ పరంగా 2 శాతం పెరిగాయి. మరోవైపు వ్యక్తిగత రుణాలు విలువ పరంగా 6 శాతం పెరిగాయి. వాహన రుణాలు 1 శాతం, కన్స్యూమర్ డ్యూరెబుల్స్ రుణాలు 6 శాతం చొప్పున పెరిగాయని ట్రాన్స్‌యూనియన్ సిబిల్ వెల్లడించింది. ''ముఖ్యంగా యువ రుణ గ్రహీతలతో నెమ్మదిస్తున్న క్రెడిట్ డిమాండ్, వినియోగ రుణాల డిమాండ్‌పై ప్రతికూలాలను ప్రతిబింబిస్తుంది. ఇది సాధారణంగా యువ రుణగ్రహీతలకు ఉత్పత్తుల ఎంపిక. వ్యక్తిగత రుణాలు, క్రెడిట్ కార్డుల కోసం రుణాల స్థిరీకరణ, ఇప్పటికీ అభివృద్ధి చెందుతున్న ధోరణి అయినప్పటికీ, సానుకూలంగా ఉంది. బాధ్యతాయుతమైన రుణ పద్ధతుల ద్వారా మద్దతు ఇవ్వబడిన మెరుగైన తిరిగి చెల్లింపు ప్రవర్తనను ప్రతిబింబిస్తుంది.'' అని ట్రాన్స్‌యూనియన్ సిబిల్ సీఈఓ భవేష్ జైన్ తెలిపారు.

## ఇండిగో అదిరిపోయే ఆఫర్.. కేవలం రూ.1,499కే విమాన టికెట్

ఆసియాలోని అతిపెద్ద విమానయాన సంస్థల్లో ఒకటైన ఇండిగో మంగళవారం తన వార్షిక "మాన్‌సూన్ సేల్"ను ప్రకటించింది. దేశీయ విమాన టిక్కెట్ల ధర రూ.1,499. అంతర్జాతీయ విమాన టిక్కెట్ల ధర రూ.4,399. ఈ పరిమిత కాల అమ్మకం ఇండిగో దేశీయ, అంతర్జాతీయ విమానాలలో ప్రయాణించే ప్రయాణికులు ఎంచుకున్న వివిధ రకాల యాడ్-ఆన్‌లపై ప్రత్యేక తగ్గింపులను కూడా అందిస్తుంది. ఈ సంవత్సరం జూలై 1 - సెప్టెంబర్ 21 మధ్య ప్రయాణానికి జూన్ 24 - జూన్ 29 మధ్య చేసిన బుకింగ్‌లకు ఈ ఆఫర్ చెల్లుబాటు అవుతుంది. ఈ సేల్ ప్రారంభమయ్యే వరకు కస్టమర్లు అన్నీ కలిసిన వన్-వే దేశీయ విమానాలను రూ.1,499 నుండి ప్రారంభ ధరలతో, అంతర్జాతీయ విమానాలను రూ.4,399 నుండి ప్రారంభ ధరలతో బుక్ చేసుకోవచ్చు. అదనపు సౌకర్యం, అదనపు లెగ్‌రూమ్ కోసం ప్రయాణికులు బుకింగ్ సమయంలో ఇండిగోస్ట్రెచ్ సదుపాయాన్ని ఎంచుకోవచ్చు. ఛార్జీలు రూ.9,999 నుండి ప్రారంభమవుతాయి. ప్రయాణికులు తగ్గింపు ధరకు విమానాలను ఎంచుకోవడంతో పాటు 50 శాతం వరకు తగ్గింపుతో యాడ్-ఆన్ సేవలను కూడా పొందవచ్చు. దేశీయ విమానాలకు ప్రీ-పెయిడ్ అదనపు సామానుపై ప్రయాణికులు ఇప్పుడు 50 శాతం వరకు తగ్గింపును పొందవచ్చు. అంతర్జాతీయ విమానాలకు 15 కిలోలు, 20 కిలోలు, 30 కిలోల బ్యాగ్ అలవెన్సులపై కూడా తగ్గింపును పొందవచ్చు.

# జాతీయం – అంతర్జాతీయం

## జులై 9 సార్వత్రిక సమ్మెకు వామపక్షాల మద్దతు

న్యూఢిల్లీ: జులై 9నాటి సార్వత్రిక సమ్మెకు తమ పూర్తి మద్దతును ఐదు వామపక్షాలు తెలియచేశాయి. పది కేంద్ర కార్మిక సంఘాలు, అఖిల భారత స్థాయిలో రంగాలవారీగా స్వతంత్ర సమాఖ్యలు, సంస్థలతో కూడిన కార్మిక సంఘాల సంయుక్త వేదిక ఈ సమ్మెకు పిలుపిచ్చింది. ఆ సమ్మెకు మద్దతును తెలియ చేస్తూ సీపీఐ(ఎం), సీపీఐ, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్, ఆర్ఎస్పీ, అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్‌ల నేతలు వరుసగా ఎం.ఎ.బేబీ, డి.రాజా, దీపంకర్ భట్టాచార్య, మనోజ్ భట్టాచార్య, దేవరాజన్‌లు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. సంఘటితమయ్యే, సమిష్టి చర్యలు చేపట్టే హక్కుతో సహా కార్మికుల మౌలిక ప్రజా స్వామ్య హక్కులను తీవ్రంగా కుదించడానికి ఉద్దేశించిన కార్పొరేట్ ఎజెండాలో కీలక భాగమైన లేబర్ కోడ్‌ల అమలుకు వ్యతిరేకంగా ఈ సార్వత్రిక సమ్మెకు పిలుపిచ్చారు. మూడో సారి అధికారంలోకి వచ్చిన బీజేపీ నేతృత్వం లోని ప్రభుత్వం తన నయా ఉదారవాద ఎజెండాను దూకుడుగా అమలు చేయడానికి చూస్తోంది. అందులో లేబర్ కోడ్‌లు ప్రధాన మైన భాగంగా వున్నాయి. కీలకమైన జాతీయ వనరులను ముఖ్యంగా రక్షణ, కమ్యూనికేషన్స్ వంటి



వ్యూహాత్మక రంగాలను ప్రయివేటీకరించే దిశగా చాలా దూకుడుగా ప్రభుత్వం ముందు కెళుతోంది. ఈ కార్మిక వ్యతిరేక విధానాల పట్ల తలెత్తే వ్యతిరేకతను అణచివేయాలని చూస్తోం ది. రైతాంగం, వ్యవసాయ కార్మికులు, విస్తృత స్థాయిలో ప్రజానీకం వ్యక్తం చేస్తున్న ఆందోళన లతో సహా కార్మిక సంఘాలు లేవనెత్తిన డిమాండ్లను జులై 9 నాటి సార్వత్రిక సమ్మె పునరుద్ఘాటిస్తోంది. ఈ సార్వత్రిక సమ్మెకు సంయుక్త కిసాన్ మోర్చా, వ్యవసాయ కార్మిక సంఘాలు తమ మద్దతును ఇప్పటికే ప్రకటిం చాయి. ఆ రోజున పెద్దసంఖ్యలో ప్రజలను సమీకరించాలని పిలుపునిచ్చాయి. కార్మికులను విభజించేందుకు, విద్వేషాన్ని వ్యాప్తి చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా కార్మిక లోకం ఐక్యతను బలోపేతం చేయడానికి రైతాంగం సంఘీభావ చర్యలతో పాటూ ఈ సార్వత్రిక సమ్మె దోహదపడుతుంది. సార్వత్రిక సమ్మెకు మద్దతునివ్వాల్సిందిగా వామపక్షాలు ప్రజలకు పిలుపునిచ్చాయి. సమ్మెను జయ ప్రదం చేసేందుకు చురుకుగా ప్రచారం చేయాలని, పెద్ద సంఖ్యలో ప్రజలను సమీకరించాలని పార్టీల శాఖలన్నింటికీ పిలుపునిచ్చాయి.

## అండమాన్ సముద్రంలో భూకంపం..

అండమాన్ సముద్రంలో భూకంపం సంభవించింది. బుధవారం తెల్లవారుజామున భూమి ఒక్కసారిగా కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 4.2గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. తెల్లవారుజామున 1:43 గంటల ప్రాంతంలో ప్రకంపనలు నమోదైనట్లు తెలిపింది. భూమికి 20 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు పేర్కొంది. ఈ ప్రకంపనలతో సముద్రంలో అల్లకల్లోలం నెలకొంది. కెరటాలు ఒక్కసారిగా ఉవ్వెత్తున ఎగసిపడ్డాయి. తీర ప్రాంతాల్లో కూడా ప్రకంపనలు చోటు చేసుకున్నట్లు తెలిసింది. ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించి ఇప్పటి వరకూ ఎలాంటి సమాచారం లేదు.

## పసిఫిక్ మహాసముద్రం పాలైన 3 వేల వాహనాలు

మెక్సికోకు వేలాది వాహనాలను రవాణా చేస్తున్న ఓ భారీ కార్గో నౌక అగ్నిప్రమాదానికి గురైన కొన్ని వారాల అనంతరం ఉత్తర పసిఫిక్ మహాసముద్రంలో మునిగిపోయింది. ఈ నౌకలో సుమారు 800 ఎలక్ట్రిక్ వాహనాలతో పాటు మొత్తం 3,000 కొత్త వాహనాలు ఉన్నట్లు సమాచారం. లండన్‌కు చెందిన జోడియాక్ మారిటైమ్ అనే సంస్థ 'మార్నింగ్ మిడాస్' అనే ఈ నౌక నిర్వహణ వ్యవహారాలు చూస్తోంది. అలస్కాలోని అలూషియన్ దీవుల సమీపంలో అంతర్జాతీయ జలాల్లో ఈ దుర్ఘటన చోటుచేసుకుందని సంస్థ వెల్లడించింది. అసోసియేటెడ్ ప్రెస్ (ఏపీ) కథనం ప్రకారం.. మంటల వల్ల జరిగిన నష్టం, ప్రతికూల వాతావరణం, నౌకలోకి నీరు చేరడం వంటి కారణాలతో తీరానికి 415 మైళ్ల దూరంలో, సుమారు 16,404 అడుగుల లోతున నౌక మునిగిపోయింది. ఈ ఘటన అనంతరం ఆ ప్రాంతంలో ఇప్పటివరకు ఎలాంటి కాలుష్య ఆనవాళ్లు కనిపించలేదని యూఎస్ కోస్ట్ గార్డ్ ప్రతినిధి, ఆఫీసర్ కామెరాన్ స్నెల్ తెలిపారు.

## కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయిల్ తూట్లు

కాల్పులు విరమణ ఒప్పందానికి ఇరు దేశాలు అంగీకరించిన కొన్ని గంటలకే ఇరాన్‌పై దాడులకు ఇజ్రాయిల్ ఆదేశించింది. ఇరాన్ కాల్పుల విరమణ ఉల్లంఘనకు తీవ్రంగా స్పందించనున్నామని ఇజ్రాయిల్ పేర్కొంది. కాల్పుల విరమణకు ఇరుదేశాలు అంగీకరించాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన కొన్ని గంటల తర్వాత ఇజ్రాయిల్ ఈ ప్రకటన విడుదల చేసింది.తమ దేశంపై ఇరాన్ క్షిపణుల దాడికి దిగినట్లు ఇజ్రాయిల్ ఆరోపించింది. అయితే క్షిపణుల ప్రయోగాన్ని ఇరాన్ ఖండించింది. ఇజ్రాయిల్ దురాక్రమణ చర్యకు ప్రతిస్పందనగా తీవ్ర హెచ్చరిక ఉంటుందని పేర్కొంది. ఇరాన్ కాల్పుల విరమణ ఉల్లంఘనకు వ్యతిరేకంగా సెంట్రల్ టెహ్రాన్‌లోని ప్రభుత్వ లక్ష్యాలపై దాడులు చేయడం ద్వారా తీవ్రంగా స్పందించాలని తాను సైన్యాన్ని ఆదేశించినట్లు ఇజ్రాయిల్ రక్షణ మంత్రి ఇజ్రాయిల్ కాట్జ్ ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దశలవారీగా



24 గంటల కాల్పుల విరమణ ప్రక్రియను ప్రకటించారు. ఈ ఒప్పందానికి ఇజ్రాయిల్, ఇరాన్‌లు అంగీకరించాయి. తొలుత ఇరాన్ అంగీకరించలేదని, కానీ తాజా దాడుల తర్వాత జాతీయ భద్రతా కౌన్సిల్ ఒప్పందాన్ని అంగీకరిస్తూ ఒక ప్రకటన విడుదల చేసిందని పేర్కొంది. కాల్పుల విరమణ ప్రకటించిన తర్వాత ఇజ్రాయిల్‌పై క్షిపణి దాడులను ఖండించినట్లు ఇరాన్ అధికారిక మీడియా తెలిపింది. గత కొన్ని గంటలుగా ఇరాన్ నుండి ఎటువంటి క్షిపణులను ప్రయోగించలేదని వెల్లడించింది.



## జూలై 1 నుంచి టికెట్ ధరల పెంపు?

న్యూఢిల్లీ: రైల్వే ప్రయాణికులకు ఇది షాకింగ్ న్యూస్. జూలై 1వ తేదీ నుంచి రైల్వే టికెట్ ధరలు పెరగనున్నాయి. నాన్ ఎసి మెయిల్/ఎక్స్‌ప్రెస్ ట్రైన్ టికెట్ ధరపై కిలోమీటర్‌కు పైసా, ఎసి తరగతి టికెట్ ధర కిలోమీటర్‌కు రెండు పైసలు పెరుగనుంది. ఈ విషయాన్ని కొన్ని అంగ్ల వెబ్‌సైట్లు వెల్లడించాయి. దీనిపై అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది. చాలా రోజుల తర్వాత రైల్వే టికెట్ ధరలు సవరిస్తున్నారు. తత్కాల్ టికెట్ బుక్ చేసుకోవాలంటే.. ఆధార్ అథంటికేషన్ తప్పని సరి అని రైల్వే శాఖ (%×అఉఖుఅ ఘుఅశ్రీఖుఎం%) ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మార్పు జూలై 1 నుంచి అమలులోకి రానుంది. దీంతో పాటే సమరించిన టికెట్ ధరలు కూడా అమలులోకి వస్తాయని తెలుస్తోంది. సబర్బన్ టికెట్ ధరలు, 500 కిలోమీటర్ల వరకూ సెకండ్ క్లాస్ ప్రయాణానికి ఈ పెంపు వర్తించదు.. 500 కిలోమీటర్లు దాటితే పైసా చొప్పున చెల్లించాలి. సెలవారీ టికెట్ ధరల్లోనూ ఎలాంటి మార్పు ఉండబోదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

## దిగొచ్చిన అమెరికా కాళ్ళబేరానికి వచ్చిన ట్రంప్

పన్నెండు రోజులుగా పశ్చిమాసియాతో పాటు యావత్ ప్రపంచాన్ని వణికించిన ఉద్రిక్తతలు తాత్కాలికంగా చల్లారినట్టు కనిపిస్తున్నాయి. ఇరాన్ ఎదురుదాడులతో బెంబేలెత్తిన అమెరికా కాల్పుల విరమణ పాటించాలని ఇరు దేశాలను కోరింది. పశ్చిమాసియాలోని ఖతార్, ఇరాక్‌లోని అమెరికన్ మిలటరీ స్థావరాలపై సోమవారం రాత్రి ఇరాన్ పరిమిత స్థాయిలో క్షిపణుల దాడికి దిగిన కొద్ది గంటల్లోనే ట్రంప్ ఈ కాల్పుల విరమణ ప్రకటన చేయడం గమనార్హం. తమ అణు స్థావరాలపై అమెరికా బాంబు దాడులకు ప్రతీకారంగా ఇరాన్ ఈ క్షిపణి దాడులకు పాల్పడింది. అయితే ట్రంప్ ఈ ప్రతిపాదన చేసిన తర్వాత కూడా ఇజ్రాయిల్ దాడుల్ని కొనసాగించింది. దీనితో ఇరాన్ మరోసారి ఇజ్రాయిల్‌పై మిస్సైల్స్‌తో విరుచుకుపడింది. దీనితో అమెరికా అధ్యక్షుడు ఇజ్రాయిల్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. దీనితో తప్పనిసరై ఇజ్రాయిల్ కాల్పుల విరమణను ప్రకటించింది. అయితే కాల్పుల విరమణ సమయంపై ట్రంప్ పక్షపాతధోరణితో కాలనిర్ణయం చేశారు. అమెరికా కాలమానం ప్రకారం అర్ధరాత్రి 12 గంటలు దాటిన తర్వాత ఇరాన్ కాల్పుల విరమణ అమలు చేయాలనీ, మధ్యాహ్నం 12 గంటల తర్వాత ఇజ్రాయిల్ కాల్పుల విరమణ అమలు చేస్తుందని షరతులు పెట్టారు. ఈ ఒప్పందం అమలయ్యే సమయంలో ఇరు పక్షాలు పరస్పరం శాంతియుతంగా, గౌరవప్రదంగా వ్యవహరించాలని చెప్పారు. అయితే ప్రపంచశాంతి దృష్ట్యా కాల్పుల విరమణకు ఇరాన్ అంగీకరించింది. ఆ తర్వాత కూడా ఇజ్రాయిల్ మళ్లీ దాడులకు తెగబడింది. ఈ ఉల్లంఘనపై ఇరాన్ తీవ్రంగా స్పందించింది. ఇజ్రాయిల్‌కు ధీటుగా సమాధానం చెప్పింది. అటుతిరిగి, ఇటుతిరిగి మళ్లీ ఇరాన్ అమెరికా సైనిక స్థావరాలపై దాడి చేస్తుందనే ఆందోళనతో ట్రంప్ ఇజ్రాయిల్‌ను తీవ్రంగా మందలించారు.

## వెంటనే పైలట్లను వెనక్కి పిలవాలి.. ఇజ్రాయెల్‌కు సీరియస్ వార్నింగ్ ఇచ్చిన ట్రంప్



ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నప్పటికీ, ఇరు దేశాలు పరస్పర దాడులకు పాల్పడటంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇరాన్‌తో పాటు ఇజ్రాయెల్ కూడా ఉల్లంఘించిందని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా ఇజ్రాయెల్‌ను ఉద్దేశించి, తక్షణమే తమ పైలట్లను వెనక్కి పిలవాలని, బాంబు దాడులు నిలిపివేయాలని ఆయన గట్టిగా హెచ్చరించారు.ది హేగ్‌లో జరిగే నాటో సదస్సుకు బయలుదేరే ముందు మీడియాతో మాట్లాడిన సందర్భంగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన తర్వాత కూడా ఇరాన్, ఇజ్రాయెల్ దేశాలు మళ్లీ దాడులు చేసుకున్నాయనే విషయాన్ని ఆయన ధృవీకరించారు. "ఇరాన్‌తో పాటు ఇజ్రాయెల్ కూడా కాల్పుల విరమణను ఉల్లంఘించింది. ఇజ్రాయెల్ చర్య పట్ల నేను సంతోషంగా లేను. టెల్ అవీవ్ శాంతించాలి. అదే నేను కోరుకుంటున్నా" అని ట్రంప్ స్పష్టం చేశారు. "ఇజ్రాయెల్.. ఆ బాంబులను వేయొద్దు. అలా చేస్తే అది తీవ్ర ఉల్లంఘనే అవుతుంది. మీ పైలట్లను తక్షణమే వెనక్కి రప్పించండి" అని డొనాల్డ్ ట్రంప్ స్పష్టంగా పేర్కొన్నారు. ఇరాన్‌పై దాడుల విషయంలో గతంలో ఇజ్రాయెల్‌కు మద్దతుగా నిలిచిన ట్రంప్, గత రెండు వారాల వ్యవధిలో మిత్రదేశమైన ఇజ్రాయెల్‌కు ఇలా బహిరంగంగా, సూటిగా హెచ్చరికలు జారీ చేయడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం.

## నిబంధనలకు పాతర అడుగడుగునా ఉల్లంఘించిన సిమెన్స్

న్యూఢిల్లీ: లోకోమోటివ్ రైలు ఇంజిన్ ప్రారంభం సందర్భంగా గత నెల 26న దాహోద్‌లో ఓ కార్యక్రమం జరిగింది. ప్రధాని నరేంద్ర మోడీ, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ దీనికి హాజరయ్యారు. తొమ్మిది వేల హార్స్‌పవర్ కలిగిన ఈ లోకోమోటివ్ ఇంజిన్ దేశంలోనే మొట్టమొదటిదని వైష్ణవ్ గొప్పగా చెప్పారు. ఈ ఎలక్ట్రిక్ ఇంజిన్‌లో రీజనరేటివ్ బ్రేకులు ఎలా పనిచేస్తాయో కూడా ఆయన వివరించారు. ఇలాంటి బ్రేకులను మన దేశంలో ఉప యోగించడం ఇదే మొదటిసారి అని అన్నారు. దాహోద్ ప్రజలు ఈ ఘనతను సాధ్యం చేశా రంటూ కొనియాడారు. కానీ వాస్తవానికి భారతీయ రైల్వేలు 1990వ దశకం నుండే రీజనరేటివ్ బ్రేకులతో కూడిన లోకోమోటివ్ ఇంజిన్లను ఉపయోగిస్తున్నాయి. 2000వ సంవత్సరం ప్రారంభం నుండి పశ్చిమ బెంగాల్‌లోని చిత్తరంజన్ లోకోమోటివ్ వర్క్స్‌లో ఇలాంటి 'మేడ్ ఇన్ ఇండి యా' ఎలక్ట్రిక్ లోకోమోటివ్ ఇంజిన్ల తయారీ ప్రారంభమైంది. ఇంజిన్ల తయారీలో రైల్వే సిబ్బందికి శిక్షణ అందించే విషయంలో ఒప్పందంలో చోటుచేసుకున్న మార్పులపై సిమెన్స్ మౌనం వహించింది. లోకోమోటివ్ ఇంజిన్లలోని కీలక భాగాలు గుజరాత్‌లో తయారు కావాల్సి ఉండగా పొరుగున ఉన్న మహారాష్ట్రలో తయారయ్యాయి. గుజరాత్‌లోని దోహాద్ లో అన్ని హంగులతో కేంద్రాన్ని ఏర్పాటు చేసినప్పటికీ అది కేవలం అసెంబ్లింగ్, టెస్టింగ్, ప్రారంభ పనులకే పరిమిత మైంది. అసలు ఈ ప్రాజెక్టు కోసం బిడ్లు ఎవరు దాఖలు చేశారో కూడా ప్రభుత్వం చెప్పలేదు. అయితే న్యాయంగా, పారదర్శకంగా, పోటీతత్వంతో ప్రక్రియను పూర్తి చేశామని మాత్రం చెప్పుకొచ్చింది. సిమెన్స్ కంపెనీ గతంలో కూడా భారతీయ రైల్వేలతో కలిసి పనిచేసింది. అయితే ఇప్పటి వరకూ రైల్వే మంత్రిత్వ శాఖతో ఆ కంపెనీ కుదుర్చుకున్న ఒప్పందాలలో దాహోద్ కాంట్రాక్టే పెద్దది.సిమెన్స్ తయారు చేసే లోకోమోటివ్ ఇంజిన్ గంటకు 75 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుందని, 4,600 టన్నుల బరువును లాగుతుందని గుజరాత్ ప్రభుత్వం ప్రకటించింది. అయితే తన ఇంజిన్ గంటకు 120 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ప్రయాణిస్తుందని, 5,800 టన్నుల బరువును లాగుతుందని సిమెన్స్ చెబుతోంది.

ఇక్కడ ఓ విషయాన్ని గమనించాల్సి ఉంది. రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ గతంలో సిమెన్స్ లోకోమోటివ్ కంపెనీకి మన దేశంలో వైస్ ప్రెసిడెంటుగా పనిచేశారు. అయితే టెండర్ ప్రక్రియలో మంత్రి ప్రమేయం ఏమీ ఉండదని రైల్వే మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

## గల్ఫ్‌కు విమాన సర్వీసులు పునరుద్ధరణ

ఇరాన్–ఇజ్రాయిల్ దేశాల మధ్య యుద్ధం ముగియడంతో గల్ఫ్ మీదుగా వెళ్లే విమాన సర్వీసులను పునద్ధరిస్తున్నట్లు ఎయిరిండియా మంగళవారం వెల్లడించింది. యూరప్, ఉత్తర అమెరికాలోని తూర్పు తీర ప్రాంతాలకు సర్వీసులను యథవిధిగా నిర్వహిస్తున్నట్లు ఎయిర్ ఇండియా పేర్కొంది. యూరప్, కెనడా వెళ్లే మార్గాల్లో పలు విమానాల రాకపోకలు ఆలస్యం కానున్నాయని, ఆయా మార్గాల విమాన సర్వీసుల వివరాలు తమ వెబ్ సైట్ ద్వారా ప్రయాణికులుకు అందుబాటులో ఉంటాయని తెలిపింది. ఖతార్‌లోని అమెరికా ఎయిర్‌బేస్‌పై ఇరాన్ క్షిపణి దాడుల నేపథ్యంలో గల్ఫ్ మీదుగా వెళ్లే విమాన సర్వీసులను రద్దు చేస్తున్నట్లు ఇంతకుముందు ఎయిరిండియా ప్రకటించింది. ఇరాన్–ఇజ్రాయిల్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకొని ఇరుదేశాలు క్షిపణులతో భీకరదాడులు చేసుకున్నాయి. శాంతి శాంతి అంటూ కొంగజపం చేసిన యూఎస్ ప్రెసిడెంట్ ట్రంప్.. అనుహ్యంగా ఇరాన్ లోని అణు స్థావరాలపై బాంబులతో దాడి చేసింది. ఈక్రమంలో అమెరికా దాడులు పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను మరింత పెంచాయి. దీంతో పశ్చిమాసియాలో యుద్ధోన్మాదం పెరిగిపోయింది. ఈక్రమంలో ఇరాన్ తోపాటు పలు దేశాలు తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ప్రకటించాయి. ఈనేపథ్యంలో ప్రయాణికుల భద్రత దృష్ట్యా గల్ఫ్ మీద తమ ఎయిర్ సర్వీసులను నిలిపివేస్తున్నట్లు ఎయిరిండియా ప్రకటించింది. తాజాగా ఇరాన్–ఇజ్రాయిల్ మధ్య కాల్పుల విరమణతో..రెండు దేశాల మధ్య వార్ కు బ్రేక్ పడింది. తాజా పరిణామాలతో గల్ఫ్ దేశాలకు విమాన సర్వీసులను భారత్ తోపాటు యూరప్ దేశాలు కూడా పునరుద్ధరించాయి.

## ఎస్‌డిజి ర్యాంకింగ్స్‌లో తొలిసారి టాప్ 100లో భారత్

న్యూఢిల్లీ : సుస్థిర అభివృద్ధి లక్షాల (ఎస్‌డిజి)సాధనలో పురోగతి ర్యాంక్ పొందిన 193 దేశాల్లోని మొదటి 100 దేశాల్లో భారత్ మొదటిసారి స్థానం సంపాదించింది. యుఎన్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ సల్యూషన్స్ నెట్‌వర్క్‌కు చెందిన 10వ, తాజా సస్టైనబుల్ డెవలప్‌మెంట్ రిపోర్టు (ఎస్‌డిఆర్)ప్రకారం 2025 ఎస్‌డిజి ఇండెక్స్‌లో 67 స్కోరుతో 99వ స్థానంలో ఉండగా, చైనా 74.4 పాయింట్లలో 49 వ స్థానంలో, అమెరికా 75.2 పాయింట్లతో 44 వ స్థానంలో ఉన్నాయి. భారత్ దేశం పొరుగున ఉన్న భూటాన్ 70.5 పాయింట్లతో 74 వ స్థానంలో , నేపాల్ 68.6 పాయింట్లతో 85 వ స్థానంలో , బంగ్లాదేశ్ 63.9 పాయింట్లతో 114 వ స్థానంలో , పాకిస్థాన్ 57 పాయింట్లతో 140 వ స్థానంలో ఉన్నాయి. అలాగే భారతదేశానికి సమీపాన ఉన్న మాల్దీవులు , శ్రీలంక దేశాలు వరుసగా 53, 93 స్థానాల్లో నిలిచాయి. 2015 లో ఐక్యరాజ్యసమితి సభ్య దేశాలు ఆమోదించిన 17లక్షాలలో 2030 నాటికి కేవలం 17 శాతం మాత్రమే సాధించబడుతుందని అంచనా వేయడంతో , ప్రపంచ స్థాయిలో ఎస్‌డిజి పురోగతి నిలిచిపోయిందని నివేదిక పేర్కొంది. " సంఘర్షణలు, వ్యవస్థాపరమైనరి దుర్బలత్వాలు, పరిమిత ఆర్థిక అవకాశాలు ప్రపంచం లోని అనేక ప్రాంతాల్లో ఎస్‌డిజి పురోగతికి ఆటంకం కలిగిస్తాయి" అని ప్రపంచ ప్రఖ్యాత ఆర్థిక వేత్త జెఫ్రిసాచ్స్ ప్రధాన రచయితగా ఉన్న ఈ నివేదిక పేర్కొంది. యూరోపియన్ దేశాలు, ముఖ్యంగా నార్డిక్ దేశాలు ఎస్‌డిజి సూచికలో అగ్రస్థానంలో కొనసాగుతున్నాయి. ఫిన్లాండ్ మొదటి స్థానంలో, స్వీడన్ రెండో స్థానంలో , డెన్మార్క్ మూడోస్థానంలో ఉన్నాయి.

## 'నన్ను తాకితే.. 35 ముక్కలుగా నరుకుతా'..

ఇటీవల మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జరిగిన రాజా రఘువంశీ హత్య కేసు దేశం మొత్తాన్ని కుదిపేసింది. వివాహం జరిగిన కొద్ది రోజుల్లోనే భార్య సోనమ్ తన భర్త రాజా రఘువంశీని హత్య చేసిన ఘటన సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ ఘటన మరవకముందే.. ఇప్పుడు, ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో ఇలాంటి ఓ సంఘటన వెలుగులోకి వచ్చింది. ఇది మరోసారి రాజా రఘువంశీ హత్య కేసును గుర్తు చేసింది. పెళ్లి అనంతరం మొదటి రాత్రి ఎంతో ఉత్సాహంగా ఉన్న వరుడికి.. వధువు దిమ్మతిరిగే షాకిచ్చింది. మొదటి రాత్రి.. గదిలోకి పాల గ్లాసుతో రావాల్సిన వధువు కత్తితో వచ్చి హల్ చల్ చేసింది. "నన్ను తాకితే.. నిన్ను 35 ముక్కలుగా నరికివేస్తా" అని బెదిరించింది. వివరాల్లోకి వెళితే.. ప్రయాగ్‌రాజ్‌లోని నైని ప్రాంతంలో నివసించే కెప్టెన్ నిషాద్, సితార అనే యువతిని ఏప్రిల్ 29న వివాహం చేసుకున్నాడు. పెళ్లి వరకు అంతా బాగానే ఉంది.. కానీ, పెళ్లి తర్వాత మొదటి రాత్రి జరిగినది వరుడికి ఊహించనిది. హనీమూన్ రోజు రాత్రి సితార తనను కత్తితో బెదిరించి.. "నన్ను ముట్టుకుంటే, నిన్ను 35 ముక్కలుగా నరికివేస్తాను. నేను వేరొకరి దానిని" అని చెప్పిందని నిషాద్ పేర్కొన్నాడు. ఈ ఘటన తర్వాత సితార మంచం మీద పడుకోగా, నిషాద్ సోఫాలో పడుకున్నాడు. వరుసగా మూడు రాత్రులు, సితార కెప్టెన్‌ను కత్తితో బెదిరిస్తూనే ఉంది. చివరికి, అతను తన తల్లిదండ్రులకు జరిగిన దాని గురించి చెప్పాడు. ఆ తర్వాత ఈ విషయం వెలుగులోకి వచ్చింది. కెప్టెన్ నిషాద్ తల్లితండ్రలు సితారను నిలదీయగా.. 'నేను అమన్‌ను ప్రేమిస్తున్నాను. అతనితోనే జీవించాలనుకుంటున్నాను. అతను మాత్రమే నన్ను ముట్టగలడు, మరెవరూ కాదు' అని చెప్పింది. దీంతో వారు సితార తల్లిదండ్రులను పిలిపించి పెద్ద మనుషుల ముందు పంచాయతీ పెట్టారు. సితార ఎక్కడికీ వెళ్లకూడదని, ఇక్కడే కోడలిగా ఉండాలని.. తన ప్రేమికుడిని మరచిపోవాలని పంచాయితీలో ఆమెకు నచ్చజెప్పారు. అయినప్పటికీ, సితార తన భర్తను వేధిస్తూనే వచ్చింది. చివరికి భార్య వేధింపులు భరించలేక నిషాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కానీ ఈలోగా, సితార తన ప్రియుడితో కలిసి ఇంట్లో నుంచి పారిపోయింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి ఆమెను పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు.

# చక్కని ఆరోగ్యం



## రోజూ ఉసిరి రసం తాగితే శరీరంలో జరిగే మ్యాజిక్..

మార్నింగ్ ఉసిరి రసం తాగడం వల్ల బరువు తగ్గొచ్చు. ఉసిరి రసంలో కొంచెం మిరియాల పొడి కలిపి తీసుకుంటే మంచి ఫలితాలు ఉంటాయి. ఉదయాన్నే ఉసిరి రసం తాగడం వల్ల డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. ఉసిరి రసం ఇన్సులిన్ స్థాయిలను స్థిరంగా ఉంచుతుంది. ఉసిరి రసం తాగితే జీవక్రియ రేటు పెరుగుతుంది.తెల్ల జుట్టును నల్లగా మార్చడానికి ఉసిరికాయ, ఆమ్లా రసం ఒక వరంలా పనిచేస్తుంది. ఆమ్లా రసంలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల, ఆమ్లా రసం తాగడం వల్ల మెలనిన్ ఉత్పత్తిని ప్రేరేపించడానికి, జుట్టును పునరుజ్జీవింపజేయడానికి, జుట్టును వేర్ల నుండి సహజంగా నల్లగా మార్చడానికి సహాయపడుతుంది. తెల్ల జుట్టును నల్లగా మార్చడానికి, ఒక గ్లాసు నీటిలో రెండు చెంచాల ఆమ్లా రసం కలిపి తాగడం ప్రయోజనకరంగా ఉంటుంది. మీ జుట్టు వేర్ల నుండి నల్లగా, ఒత్తుగా పెరగడానికి ఈ రసాన్ని మూడు నుండి నాలుగు నెలల పాటు నిరంతరం తీసుకోండి.అంతేకాదు.. ఖాళీ కడుపుతో ఉసిరి రసం తాగడం వల్ల జీర్ణ ఆరోగ్యం మెరుగుపడుతుంది. పోషకాల శోషణ సామర్థ్యం మెరుగుపడుతుంది. దీంతో పోషకాల లోపం దరి చేరదు. ఉసిరి రసంలో విటమిన్ సి కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది రోగనిరోధకశక్తిని బలంగా మార్చుతుంది. ఉసిరి రసం తాగితే సీజనల్ ఇన్ఫెక్షన్ల రిస్క్ తగ్గుతుంది. ఖాళీ కడుపుతో ఉసిరి రసం తాగడం వల్ల జీర్ణ స్రావాల ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో జీర్ణ సమస్యలు రావు. మలబద్ధకం, అజీర్తి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉసిరిలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి కణాలను ఆరోగ్యంగా మార్చుతాయి. ఉసిరి తింటే చర్మం ఎలాస్టిసిటీ పెరుగుతుంది. దీంతో ముడతలు తగ్గుతాయి. ఉదయాన్నే ఉసిరి రసం తాగడం వల్ల కిడ్నీ ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు కిడ్నీ సమస్యలను దూరం చేస్తాయి. ఉదయాన్నే ఉసిరి రసం తాగడం వల్ల కాలేయం డీటాక్సిఫై అవుతుంది. ఉసిరి రసం తాగితే కాలేయ వాపు సమస్యలు తగ్గుతాయి. కాలేయ పనితీరు మెరుగుపడుతుంది. మార్నింగ్ ఉసిరి రసం తాగడం వల్ల బరువు తగ్గొచ్చు. ఉసిరి రసంలో కొంచెం మిరియాల పొడి కలిపి తీసుకుంటే మంచి ఫలితాలు ఉంటాయి. ఉదయాన్నే ఉసిరి రసం తాగడం వల్ల డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. ఉసిరి రసం ఇన్సులిన్ స్థాయిలను స్థిరంగా ఉంచుతుంది. ఉసిరి రసం తాగితే జీవక్రియ రేటు పెరుగుతుంది.



## దానిమ్మ పండు ఆకులతో ఆరోగ్యం పదిలం..

దానిమ్మ పండు పోషకాలు మెండు.. దానిమ్మ పండుతింటే.. ఆరోగ్యానికి మేలు అన్న సంగతి తెలిసిందే. అయితే దానిమ్మ పండు మాత్రమే కాదు.. ఆకులు, బెరడు కూడా అనేక వ్యాధ్యులను నివారిస్తుంది. ఇక దానిమ్మ పండులాగే ఆకు కూడా ఎరుపు రంగులో చిన్నగా, గుండ్రంగా ఉంటుంది. ఈ ఆకు పసరు వాసన వస్తుంది. ఈ పత్రి విశిష్టత ఆయుర్వేదంలో చెప్పబడింది. ఆయుర్వేదంలో దానిమ్మ ఆకుని కుష్టు వ్యాధి, చర్మ రోగాల నివారణకు ఉపయోగిస్తారు.దానిమ్మ ఆకుల కషాయంగా చేసుకుని రోజుకు రెండు సార్లు తాగితే.. సీజనల్ దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. నిద్ర లేమి వారికి దివ్య ఔషధం దానిమ్మ ఆకుల పేస్ట్ తో చేసిన కాషాయం.. మూడు వంతుల నీటిలో దానిమ్మ ఆకుల పేస్ట్ ని వేసి.. ఆ నీరు అర వంతు వచ్చే వరకూ మరిగించి.. ఈ నీటిని రోజూ రాత్రి నిద్ర పోయేముందు తాగితే సుఖ నిద్ర మీ సొంతం.గజ్జి, తామర వంటి స్కిన్ సంబంధ వ్యాధులతో ఇబ్బంది పడుతుంటే.. దానిమ్మ ఆకులను పేస్ట్ ను అప్లై చేస్తే నయం అవుతుంది. అంతేకాదు శరీరం మీద ఉన్న పుండ్లు, గాయాలు త్వరగా తగ్గుతాయి. చెవి, నొప్పి ఇన్ఫెక్షన్ తో ఇబ్బంది పడేవారు దానిమ్మ ఆకుల నుంచి రసం తీసుకుని.. అందులో నువ్వుల నూనె లేదా ఆవ నూనె కలిపి%ొ%ఆ మిశ్రమాన్ని రెండు చుక్కలు రెండు చెవుల్లో వేస్తుంటే.. చెవి నొప్పి, ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి.నోటి సంబంధిత వ్యాధుల నుంచి మంది ఉపశమనం లభిస్తుంది. నోటి దుర్వాసన, చిగుళ్ల సమస్య, నోటిలో పుండ్లు ఉంటె.. దానిమ్మ ఆకుల రసాన్ని నీటిలో కలిపి ఆ నీటితో పుక్కిలిస్తుండాలి. దీంతో నోటి సమస్యలు నివారింపబడతాయి. ముఖంపై మొటిమలు తగ్గడానికి బెస్ట్ చిట్కా దానిమ్మ ఆకుల పేస్ట్‌ను మొటిమలపై రాస్తుంటే మొటిమలు తగ్గిపోతాయి.

అజీర్ణం, మలబద్ధకం, గ్యాస్, విరేచనాలు వంటి సమస్యలు తరచుగా ఏర్పడుతుంటే.. దానిమ్మ ఆకుల జ్యూస్ రోజుకు రెండు టి స్పూన్లు మేర తాగవచ్చు.

## స్ట్రాబెర్రీలోని ఆరోగ్యం తెలిస్తే.. అస్సలు వదిలిపెట్టరు



ఇవి కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుతాయి. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఇది రక్తపోటును నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. ఇందులో ఉండే విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు కళ్ళను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ఇది కంటిశుక్లం, ఇతర కంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.స్ట్రాబెర్రీ..ఎరుపు రంగులో ఎంతో అదంగా కనిపించే ఈ పండు కేవలం రుచికరంగా ఉండటం మాత్రమే కాదు.. ఎంతో ఆరోగ్యకరమైనది అంటున్నారు పోషకాహార నిపుణులు. స్ట్రాబెర్రీలు ఎక్కువగా చల్లని ప్రాంతాల్లో పండిస్తారు. మన దేశంలో దీనిని ప్రధానంగా హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూ కాశ్మీర్, మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాలలో సాగు చేస్తున్నారు. స్ట్రాబెర్రీలలో విటమిన్ సి, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మొత్తం ఆరోగ్యానికి మేలు చేస్తాయి. స్ట్రాబెర్రీలలో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. మలబద్ధకం నుండి ఉపశమనం పొందడంలో సహాయపడతాయి. ఇది కడుపుని తేలికగా ఉంచుతుంది. జీర్ణక్రియను సరిగ్గా చేస్తుంది. స్ట్రాబెర్రీలలో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇది ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతుంది. అతిగా తినకుండా నిరోధిస్తుంది. స్ట్రాబెర్రీలలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, ఎలాజిక్ ఆమ్లం చర్మ కణాలను ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. ఇది ముడతలను తగ్గించడంలో, మచ్చలను తగ్గించి చర్మాన్ని కాంతివంతం చేయడంలో, చర్మ ఛాయను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఈ పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది వ్యాధులతో పోరాడే శరీర సామర్థ్యాన్ని పెంచడంలో సహాయపడుతుంది. ఇది జలుబు, దగ్గు, ఇతర కాలానుగుణ వ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. స్ట్రాబెర్రీలలో మంచి మొత్తంలో పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుతాయి. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఇది రక్తపోటును నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. ఇందులో ఉండే విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు కళ్ళను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ఇది కంటిశుక్లం, ఇతర కంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది మధుమేహ రోగులకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన పండు. స్ట్రాబెర్రీలలో ఎలాజిక్ ఆమ్లం, ఇతర యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి.

ఇవి శరీరంలో క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడంలో సహాయపడతాయి. ఇది శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది. వ్యాధుల నుండి రక్షిస్తుంది.

## అరటి పండు తిన్న తర్వాత...



అరటిపండు ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో పొటాషియం, కాల్షియం పుష్కలంగా ఉంటుంది. అందువలన తప్పకుండా ప్రతి రోజూ ఉదయం ఒక అరటి పండు తినాలని చెబుతుంటారు ఆరోగ్యనిపుణులు. అందువలన ప్రతి ఒక్కరూ అరటి పండు తినడానికి ఎక్కువ ఇంట్రెస్ట్ చూపిస్తారు. అయితే అరటి పండు తిన్న తర్వాత ఎట్టిపరిస్థితుల్లో కొన్ని పనులు చేయకూడదంట. అవి ఏవో ఇప్పుడు చూద్దాం. అరటిపండులో అనేక పోషకాలు, విటమిన్స్, మినరల్స్ ఉంటాయి. మరీ ముఖ్యంగా ఇందులో ఫైబర్, ఫొటాషియం ఎక్కువగా ఉంటాయి. అందుకే చిన్న పిల్లల నుంచి పెద్ద వారి వరకు ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ ఒక అరటిపండు తిడనాలని చెబుతుంటారు. అయితే అరటి పండు తినడం ఆరోగ్యానికి చాలా మంచిది. కానీ ఇది తిన్న తర్వాత అస్సలే కొన్ని రకాల పనులు అస్సలే చేయకూడదంట. అవి ఏవో ఇప్పుడు చూద్దాం. అరటి పండ్లు తిన్న తర్వాత అస్సలే వెంటనే టీ తాగకూడదంట. దీని వలన అనేక సమస్యలు వచ్చే ఛాన్స్ ఉంది అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఇలా అరటి పండు తిన్న తర్వాత నీరు తాగడం వలన అది జీర్ణక్రియపై తీవ్ర ప్రభావం చూపిస్తుందంట. అంతే కాకుండా కడపు నొప్పి, గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలకు కూడా కారణం కావచ్చునంట. అందుకే ఎట్టి పరిస్థితుల్లో అరటి పండ్లు తిన్న తర్వాత నీరు తాగకూడదంట. కొంత మంది అరటి పండు తిన్న వెంటనే పాలు తాగుతుంటారు. కానీ ఇది కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. పాలు, అరటి పండు కలయిక విషపూరితమైనదంట. దీని వలన జీర్ణక్రియకు సంబంధించిన సమస్యలే కాకుండా, చర్మసంబంధమైన వ్యాధులు, దుద్దర్లు, అలెర్జీ వంటి సమస్యలు కూడా వచ్చే ప్రమాదం చాలా ఎక్కువగా ఉంటుందంట.అందుకే పాలు, అరటి పండ్లు కలిపి తీసుకోవడం వలేదా, అరటి పండ్లు తిన్న వెంటనే పాలు తాగడం అస్సలే చేయకూడదంట. అరటి పండ్లు శరీరానికి తక్షణ శక్తిని అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అందుకే చాలా మంది వీటిని ఎక్కువగా తింటుంటారు. అయితే అరటి పండ్లు తిన్న తర్వాత అస్సలే చల్లటి వస్తువులు, ఐస్ క్రీమ్స్, స్వీట్స్ లాంటివి అస్సలే తినకూడదంట. దీపి వలన గొంతు సమస్యలు, శ్వాస కోశ వ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందంట.అంతే కాకుండా కొన్ని సార్లు జలుబు, దగ్గు, తలనొప్పి వంటి సమస్యలు దరి చేరుతుంటాయంట.

అందుకే అరటి పండ్లు తిన్న తర్వాత చల్లటి వస్తువులు తినకూడదు. అలాగే అరటి పండ్లు తిన్న తర్వాత అస్సలే నిద్రపోకూడదంట. కొంత మంది రెండు లేదా మూడు అరటి పండ్లు ఒకసారే తినేసి వెంటనే నిద్రపోతారు. కానీ ఇది అస్సలే మంచిది కాదంట. దీని వలన బరువు పెరిగే ఛాన్స్ ఎక్కువగా ఉంటుందంట. అంతే కాకుండా గ్యాస్ట్రిక్ వంటి సమస్యలను కూడా ఇది ప్రేరేపిస్తుందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు.

## సొరకాయ ఆరోగ్య ప్రయోజనాలు..

శరీరంలో మంటను తగ్గించడంలో కూడా సొరకాయ సహాయపడుతుంది. ఇది దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించవచ్చు. ఫైబర్‌తో పాటు, సొరకాయలో రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడే పోషకాలు కూడా ఉన్నాయి. మధుమేహ రోగులకు సొరకాయ కూర లేదా రసం చాలా ప్రయోజనకరం. దీన్ని తినడం వల్ల చక్కెర స్థాయిలు పెరిగే ప్రమాదం ఉండదు. కూరగాయలు ఆరోగ్యానికి ప్రకృతి ప్రసాధించిన వరం భావిస్తారు. ఎందుకంటే వాటిలో వందలాది పోషకాలు ఉంటాయి. అలాంటి కూరగాల్లో ఒకటి సొరకాయ కూడా ఒకటి. సొరకాయను పోషకాల నిధిగా పిలుస్తారు. ఇది అనేక వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. అందుకే దీనిని ఏడాది పొడవునా తినవచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. సొరకాయతో చర్మం నుండి గుండె ఆరోగ్యం వరకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. డైటీషియన్ల ప్రకారం..



సొరకాయలో ఫైబర్, నీరు, విటమిన్ సి, విటమిన్ బి, ఐరన్, కాల్షియం, సోడియం వంటి పెద్ద మొత్తంలో పోషకాలు ఉన్నాయని చెబుతారు. సొరకాయలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మన జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్ధకం సమస్యను తొలగిస్తుంది. సొరకాయలో లభించే విటమిన్ సి శరీర రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ఇనుము హిమోగ్లోబిన్ లోపాన్ని అధిగమించడంలో సహాయపడుతుంది.


కాల్షియం ఎముకలు, దంతాలను బలపరుస్తుంది. సొరకాయలో కేలరీలు తక్కువగా ఉంటాయి. దీంతో బరువును నియంత్రించడంలో సహాయపడుతుంది. సొరకాయలో లభించే పోషకాలు డయాబెటిస్, కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో సహాయపడతాయి. గుండె, కాలేయ ఆరోగ్యానికి సొరకాయ చాలా ఉపయోగకరంగా ఉంటుందని నిపుణులు తెలిపారు. ప్రతిరోజూ సొరకాయ తినడం వల్ల రక్తంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ తగ్గి గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

శరీరంలో మంటను తగ్గించడంలో కూడా సొరకాయ సహాయపడుతుంది. ఇది దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించవచ్చు. ఫైబర్‌తో పాటు, సొరకాయలో రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడే పోషకాలు కూడా ఉన్నాయి. మధుమేహ రోగులకు సొరకాయ కూర లేదా రసం చాలా ప్రయోజనకరం. దీన్ని తినడం వల్ల చక్కెర స్థాయిలు పెరిగే ప్రమాదం ఉండదు.

## సొరకాయ ఆరోగ్య ప్రయోజనాలు..

శరీరంలో మంటను తగ్గించడంలో కూడా సొరకాయ సహాయపడుతుంది. ఇది దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించవచ్చు. ఫైబర్‌తో పాటు, సొరకాయలో రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడే పోషకాలు కూడా ఉన్నాయి. మధుమేహ రోగులకు సొరకాయ కూర లేదా రసం చాలా ప్రయోజనకరం. దీన్ని తినడం వల్ల చక్కెర స్థాయిలు పెరిగే ప్రమాదం ఉండదు. కూరగాయలు ఆరోగ్యానికి ప్రకృతి ప్రసాధించిన వరం భావిస్తారు. ఎందుకంటే వాటిలో వందలాది పోషకాలు ఉంటాయి. అలాంటి కూరగాల్లో ఒకటి సొరకాయ కూడా ఒకటి. సొరకాయను పోషకాల నిధిగా పిలుస్తారు. ఇది అనేక వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. అందుకే దీనిని ఏడాది పొడవునా తినవచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. సొరకాయతో చర్మం నుండి గుండె ఆరోగ్యం వరకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. డైటీషియన్ల ప్రకారం.. సొరకాయలో ఫైబర్, నీరు, విటమిన్ సి, విటమిన్ బి, ఐరన్, కాల్షియం, సోడియం వంటి పెద్ద మొత్తంలో పోషకాలు ఉన్నాయని చెబుతారు. సొరకాయలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మన జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్ధకం సమస్యను తొలగిస్తుంది. సొరకాయలో లభించే విటమిన్ సి శరీర రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ఇనుము హిమోగ్లోబిన్ లోపాన్ని అధిగమించడంలో సహాయపడుతుంది. కాల్షియం ఎముకలు, దంతాలను బలపరుస్తుంది. సొరకాయలో కేలరీలు తక్కువగా ఉంటాయి. దీంతో బరువును నియంత్రించడంలో సహాయపడుతుంది. సొరకాయలో లభించే పోషకాలు డయాబెటిస్, కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో సహాయపడతాయి. గుండె, కాలేయ ఆరోగ్యానికి సొరకాయ చాలా ఉపయోగకరంగా ఉంటుందని నిపుణులు తెలిపారు. ప్రతిరోజూ సొరకాయ తినడం వల్ల రక్తంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ తగ్గి గుండె ఆరోగ్యంగా ఉంటుంది. శరీరంలో మంటను తగ్గించడంలో కూడా సొరకాయ సహాయపడుతుంది. ఇది దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించవచ్చు. ఫైబర్‌తో పాటు, సొరకాయలో రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడే పోషకాలు కూడా ఉన్నాయి. మధుమేహ రోగులకు సొరకాయ కూర లేదా రసం చాలా ప్రయోజనకరం. దీన్ని తినడం వల్ల చక్కెర స్థాయిలు పెరిగే ప్రమాదం ఉండదు.

# సినిమా



## జస్ట్ ఎంజాయ్ బాస్.. కంగారు ఎందుకు అంటున్న ముద్దుగుమ్మ

ప్రొఫెషనల్‌గా బిజీగా ఉండటం తప్పు లేదు గానీ.. ఆ గోలలో పడి పర్సనల్ లైఫ్ ఎంజాయ్ చేయడం మరిచిపోతుంటారు హీరోయిన్లు. అవకాశాలు వస్తున్నాయి కదా అని.. అస్సలు రెస్ట్ తీసుకోరు. కానీ తాను మాత్రం ఆ టైప్ కాదంటున్నారు జాన్వీ కపూర్. లండన్ వీధుల్లో ఈ భామ రచ్చకు సోషల్ మీడియా అంతా షేక్ అయిపోతుంది. చేసిందే ఒక్క సినిమా.. కానీ తెలుగులో కావాల్సినంత గుర్తింపు తెచ్చుకున్నారు జాన్వీ కపూర్. దేవర సినిమాలో తంగం పాత్రతో బాగానే చేరువయ్యారు ఈ బ్యూటీ. ప్రస్తుతం రామ్ చరణ్ పెద్ది సినిమాలో నటిస్తున్నారు. బాలీవుడ్ కంటే తెలుగులోనే ఈ భామకు మంచి ఆఫర్స్ వస్తున్నాయి. పెద్దితో టాలీవుడ్ మోస్ట్ వాంటెడ్ లిస్టులో చేరిపోవాలని చూస్తున్నారు జాన్వీ. పెద్ది సెట్స్‌పై ఉండగానే.. అల్లు అర్జున్, అట్లీ సినిమాలోనూ జాన్వీకి ఆఫర్ వచ్చినట్లు తెలుస్తుంది. ఇందులో మృణాళ్, దీపికతో కలిసి నటించబోతున్నారు జాన్వీ. మరోవైపు హిందీలోనూ బిజీగానే ఉన్నారు ఈ భామ. కెరీర్‌లో ఇంత బిజీగా ఉన్నా.. పర్సనల్ లైఫ్ మాత్రం మిస్ అవ్వరు ఈ బ్యూటీ. తాజాగా లండన్‌లో చెల్లి ఖుషీ, బాయ్ ఫ్రెండ్ శిఖర్ పహారియాతో కలిసి ఫుల్లుగా ఎంజాయ్ చేస్తున్నారు జాన్వీ.కొన్నేళ్లుగా శిఖర్ పహారియాతో డేటింగ్ చేస్తున్నారు జాన్వీ. ఈ మధ్య ప్రియుడుతో కలిసి లండన్ వెళ్లారు జాన్వీ. ఈ ఇద్దరి ఫోటోలు వైరల్ అవుతున్నాయిప్పుడు. ఓవైపు సినిమాలతో బిజీగా ఉంటూనే.. మరోవైపు పర్సనల్ లైఫ్‌కి ఇవ్వాల్సిన టైమ్ ఇస్తున్నారు జాన్వీ. ఈ బ్యాలెన్సింగ్ చాలా మంది హీరోయిన్లకు రాదు.. అందులో త్వరగానే ఆరితేరిపోయారు జాన్వీ కపూర్.

## విశ్వంభర పాటకు హీరోయిన్



విశ్వంభరలో బ్యాలన్స్ ఉన్న ఒకే ఒక్క ఐటెం సాంగ్ కు సమస్య తీరిందని లేటెస్ట్ అప్డేట్. ఏవేవో ఆప్షన్లు చూస్ చివరికి శాండల్ వుడ్ భామని లాక్ చేసుకున్నట్టు విశ్వసనీయ సమాచారం. తన పేరు నిష్విక నాయుడు. మనకు పరిచయం లేదు కానీ కన్నడ సినిమాలు ఫాలో అయ్యేవాళ్ళు గుర్తుపడతారు. బిచ్చగాడు శాండల్ వుడ్ రీమేక్ అమ్మ ఐ లవ్ యుతో 2018లో వచ్చిన నిష్విక ఇప్పటిదాకా తొమ్మిదికి పైగానే సినిమాలు చేసింది. గత ఏడాది శివరాజ్ కుమార్, ప్రభుదేవాల కరటక దమనకలో నటించింది. పుట్టి పెరిగింది, చదివింది అంతా బెంగళూరులోనే అయినా ఈ అమ్మాయి కుటుంబం మూలాలు తెలుగులోనే ఉన్నాయి. మరి పెద్దగా పాపులారిటీ లేని అమ్మాయిని ఎంచుకోవడం వెనుక దర్శకుడు వశిష్ఠ స్ట్రాటజీ ఏంటో అర్థం కావాలంటే సాంగ్ చూసే దాకా వెయిట్ చేయాలి. ఈ ఒక్క పాటను భీమ్స్ సిసిరోలియో కంపోజ్ చేస్తున్నాడు. ఇది కూడా అఫీషియల్ గా చెప్పలేదు. టీమ్ దాచిపెడితే లీకైపోయింది. అయినా సరే యువి క్రియేషన్స్ సమర్థిస్తూ, ఖండిస్తూ ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇప్పటికీ విపరీతమైన ఆలస్యానికి గురైన విశ్వంభర విడుదల వ్యవహారం త్వరలోనే కొలిక్కి రావొచ్చట. అమెజాన్ ప్రైమ్ కు ఓటిటి, జీ ఛానల్ కు శాటిలైట్ ఇచ్చారనే ప్రచారం జరుగుతోంది ఇంకా ఖరారుగా తెలియాల్సి ఉంది. జూలై రాదనే క్లారిటీ వచ్చేయడంతో విశ్వంభరకున్న నెక్స్ట్ ఆప్షన్ ఆగస్ట్. మొదటి రెండు వారాల్లో కింగ్ డమ్, వార్ 2, కూలీ ఉన్నాయి. చివరి వారంలో రవితేజ మాస్ జాతర ఉంది. వీటితో మెగా మూవీ తలపడటం డౌటే. మిస్ అయితే మళ్ళీ సెప్టెంబర్ కు వెళ్లాల్సి ఉంటుంది.



## కన్నప్ప సెన్సార్ పూర్తి.. రన్ టైమ్ కాస్తా ఎక్కువే!

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న కన్నప్ప రిలీజ్‌కు అంతా సిద్ధమైంది. ఈ నెల 27న థియేటర్లలో సందడి చేయనుంది. ఇప్పటికే రిలీజైన పాటలు, ట్రైలర్‌కు ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ఈ మూవీలో ప్రభాస్‌తో పాటు మోహన్ లాల్, అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్ లాంటి సూపర్ స్టార్స్ కీలక పాత్రలు పోషించారు. దీంతో ఈ సినిమాపై ఆడియన్స్‌లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. తాజాగా కన్నప్ప మూవీ సెన్సార్ పూర్తి చేసుకుంది. ఈ మూవీ రన్‌టైమ్ దాదాపు 182 నిమిషాలు కాగా.. అంటే మూడు గంటల రెండు నిమిషాలుగా ఉంది. మైథలాజికల్ నేపథ్యంలో వస్తోన్న మూవీ కావడంతో రన్‌టైమ్ కాస్తా ఎక్కువగానే ఉంది. 195 నిమిషాల నిడివితో ఈ సినిమాను తెరకెక్కించగా.. సెన్సార్ బోర్డ్ 12 కట్స్ చెప్పింది. సీబీఎఫ్‌సీ నిబంధనల ప్రకారం చిత్రం మార్పులకు అంగీకరించింది. రాబందు ఓ చిన్నారిని పై నుంచి పడేయటం.. తిన్నడుకు సంబంధించిన కొన్ని సీన్స్, మూడు పాటల్లోని విజువల్స్‌ను తొలగించారు. మరోవైపు కన్నప్ప అడ్వాన్స్ బుకింగ్స్ రేపటి నుంచి మొదలవుతాయని మంచు విష్ణు ట్వీట్ చేశారు. ఇప్పటికే ఓవర్‌సీస్‌లో బుకింగ్స్ ఓపెన్ కాగా.. తెలుగు అభిమానులకు బుధవారం నుంచి అందుబాటులోకి రానున్నాయని విష్ణు వెల్లడించారు. ఈ సినిమాకు ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. కృష్ణంరాజు నటించిన భక్త కన్నప్ప సినిమా తర్వాత దాదాపు 50 ఏళ్లకు మరోసారి కన్నప్ప కథ రావడంతో ప్రేక్షకుల్లో అంచనాలను పెంచేసింది.



## అనుష్క దర్శనం ఇంకెప్పుడు

ఇంకో ఇరవై రోజుల కంటే తక్కువ వ్యవధిలో ఘాటీ విడుదల కానుంది. జూలై 11 రిలీజ్ లో ఎలాంటి మార్పు లేదని యువి క్రియేషన్స్ స్పష్టం చేస్తున్న నేపథ్యంలో అభిమానులు అలెర్ట్ అయిపోయారు. అయితే ఇటీవలే విడుదల చేసిన మొదటి లిరికల్ సాంగ్ లో అనుష్కను చూపించి చూపించకుండా కేవలం రెండు షాట్లకు పరిమితం చేయడం పట్ల ఫ్యాన్స్ అసంతృప్తిగా ఫీలవుతున్నారు. విక్రమ్ ప్రభుతో తన పెళ్లి జరుగుతున్న పాటగా ప్రొజెక్ట్ చేయడం వరకు బాగానే ఉంది. కానీ కనీసం క్లోజ్ అప్ లో ఒక్క పిక్ చూపించకపోవడం పట్ల ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. అసలు ఎందుకిలా డిజైన్ చేశారనే అనుమానం కలుగుతోంది. టైం చాలా పరిమితంగా ఉండటంతో ఘాటీ ప్రమోషన్ల స్పీడ్ పెంచాలి. టైటిల్ రోల్ అనుష్కనే కాబట్టి మీడియా ముందుకు రావాల్సి ఉంటుంది. మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి టైంలో ఏదోలా మేనేజ్ చేశారు కానీ ఈసారి అదే రిపీట్ చేస్తారా అనే డౌట్ లేకపోలేదు. ఆ సినిమా రిలీజ్ టైంలో వీడియో బైట్స్ తప్ప అనుష్క తానుగా ఇంటర్వ్యూలు ఇవ్వడం, ఈవెంట్ కు రావడం లాంటివి చేయలేదు. ఇప్పుడు ఘాటీ విషయంలో కూడా ఇలాగే చేస్తుందా అంటే ఏమో ఇప్పుడే చెప్పలేం. దర్శకుడు క్రిష్, డాన్స్ మాస్టర్ సుందరం మాస్టర్ కనిపించినంత సేపు కూడా పాటలో అనుష్కని చూపించకపోవడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి. సరే ఇదంతా ఎలా ఉన్నా ఘాటీకి ప్రస్తుతానికి పెద్ద బజ్ లేదు. దాన్ని పెంచాలి. ఇప్పటికే పలు వాయిదాల వల్ల హైప్ తగ్గింది. అప్పుడెప్పుడో చిన్న టీజర్ తో ఆసక్తి పెంచారు కానీ తర్వాత సైలెంట్ అయ్యారు. గంజాయి వ్యాపారంతో మాఫియా డాన్ గా మారిన ఒక మహిళ బయోపిక్ గా రూపొందిన ఘాటీలో యాక్షన్ ఎలిమెంట్స్ చాలానే ఉన్నాయట.

# 'ఇక బీజేపీలో చేరికా?' కుండబద్ధలు కొట్టేసిన శశిథరూర్

జపీయూష్ గోయల్‌తో సెల్ఫీ దిగడం, ఎన్డీయే ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ఆకాశానికి ఎత్తడం, భారత ప్రధాని నరేంద్ర మోదీని పొగడడం, అదే తరుణంలో కాంగ్రెస్‌తో విభేదాలున్నాయని అంగీకరించడం.. ఇవన్నీ వేటికి సంకేతాలుగా భావించొచ్చు!. ఇదే విషయాన్ని తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ వద్ద ప్రస్తావించగా.. ఆయన చిరునవ్వుతో అదేం లేదంటున్నారు. తాజాగా .. సోమవారం(జూన్ 23న) %ఉ్త్రవ ఎఱఅఅఏబ% పత్రికలో శశిథరూర్ రాసిన ఓ వ్యాసం పబ్లిష్ అయ్యింది. ఆపరేషన్ సిందూర్.. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం చేపట్టిన విదేశాంగ ప్రచారం భారతదేశ ఐక్యతను, సంకల్పాన్ని సూచించిందని ఆ కథనంలో థరూర్ రాశారు. ఈ వ్యాసాన్ని ప్రధానమంత్రి కార్యాలయం కూడా షేర్ చేయగా.. బీజేపీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ స్పందిస్తూ "శశిథరూర్ వ్యాఖ్యలు కాంగ్రెస్‌లోని లోపాలను.. ఆ పార్టీలోని విభేదాలను బహిర్గతం చేశాయి" అని అన్నారు. ఈ నేపథ్యంలో ఈ పరిణామాలన్నీ బీజేపీలో చేరికకు సంకేతాలుగా భావించొచ్చా? అని మంగళవారం ఎదురైన ప్రశ్నకు కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ స్పందించారు. ఇవేవీ నేను బీజేపీలో చేరతానన్న సంకేతం కాదని స్పష్టత ఇచ్చారాయన. "విదేశాంగ మిషన్ విజయాన్ని మాత్రమే నేను ఆ వ్యాసంలో ప్రస్తావించా. ఇది అన్ని పార్టీల ఐక్యతను ప్రతిబింబించే విషయం మాత్రమే" అని అన్నారాయన. "ప్రధాని మోదీ చొరవతో.. ఇతర దేశాలతో భారత్ సంబంధాలు మెరుగుపడ్డాయి. అయితే ఇది బీజేపీనో, కాంగ్రెస్ తీసుకొచ్చిన విదేశాంగ విధానం కాదు. ఇది భారతదేశ విదేశాంగ విధానం. సుమారు 11 ఏళ్ల కిందట పార్లమెంట్‌లో విదేశాంగ వ్యవహారాల కమిటీ చైర్మన్‌గా ఉన్నప్పుడు కూడా ఇదే విషయం చెప్పాను. అంత మాత్రాన నేను ప్రధాని మోదీ పార్టీలో చేరతానని కాదు. ఇది జాతీయ సమైక్యతకు సంబంధించిన ప్రకటన మాత్రమే" అని కుండబద్ధలు కొట్టారాయన. అంతకుముందు.. కాంగ్రెస్ అధిష్టానంతో



తనకు కొన్ని విషయాల్లో విభేదాలు ఉన్న మాట వాస్తవమేనని, అయితే అవి నాలుగు గోడల మధ్య చర్చించుకుంటే పరిష్కారం అయ్యే విషయాలేనని, వాటి గురించి సమయం వచ్చినప్పుడు చెబుతానని థరూర్ మీడియా ముఖంగా ప్రకటన చేశారు." గత నాలుగేళ్లుగా కాంగ్రెస్ కార్యకర్తలు నా విజయంలో కీలక పాత్ర పోషించారు. నేను ఇప్పటికీ కాంగ్రెస్‌కు విదేయుడినే. పార్టీకి అవసరమైతే పెద్ద పాత్ర పోషించడానికి సిద్ధంగా ఉన్నాను. ఇతర పార్టీలో చేరే ఆలోచన ఏమాత్రం లేదు" అని ఆ సమయంలో అన్నారయన. అలాగే, తాను ప్రజాస్వామ్యవాదిగా, మతతత్వానికి వ్యతిరేకంగా, సామాజిక న్యాయాన్ని నమ్మే వ్యక్తినంటూ గతంలోనూ ఆయన చాలాసార్లు చెప్పుకొచ్చారు. ఇదిలా ఉంటే.. మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశాంగ విధాన్ని కాంగ్రెస్ తీవ్రంగా తప్పుబడుతోంది. అయితే ఆ పార్టీ సీనియర్ సభ్యులు థరూర్ మాత్రం అందుకు భిన్నంగా ఆకాశానికి ఎత్తుతున్నారు. అలాగే.. ట్రంప్ మధ్యవర్తిత్వం ప్రకటన విషయంలో కాంగ్రెస్ లైన్‌కు భిన్నంగా థరూర్ వ్యవహరించడమూ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అయితే థరూర్ తాజా వ్యాఖ్యలతో ఆయన బీజేపీలో చేరతారన్న ఊహాగానాలకు తాత్కాలికంగా తెరపడినట్లయ్యింది.

# భారత్ భూభాగాలను తప్పు చూపించిన కాంగ్రెస్

**న్యూఢిల్లీ :** ఇటీవల సోషల్ మీడియాలో, ముఖ్యంగా యూట్యూబ్ షార్ట్స్ వీడియోల ద్వారా, భారత రాజకీయ పార్టీలపై భౌగోళిక తప్పిదాలకు సంబంధించిన ఆరోపణలు వైరల్ అవుతున్నాయి. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ భారతదేశ భౌగోళిక సరిహద్దులను తప్పుగా చూపించిందనే విమర్శలను లేవనెత్తుతుంది.సోషల్ మీడియా పోస్టుల ప్రకారం, కాంగ్రెస్ పార్టీ బెలగావి, తెలంగాణలో నిర్వహించిన కార్యక్రమాలలో భారతదేశ భౌగోళిక మ్యాప్‌ను తప్పుగా చిత్రీకరించిందని ఆరోపణలు వచ్చాయి. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ , అక్సాయ్ చిన్ లాంటి ప్రాంతాలను పాకిస్తాన్ లేదా చైనా భాగంగా చూపించినట్లు విమర్శలు ఉన్నాయి. ఈ ఆరోపణలు రాజకీయ ప్రత్యర్థులు, సోషల్ మీడియా వినియోగదారులచే విస్తృతంగా ప్రచారం చేయబడ్డాయి. అయితే, ఈ ఆరోపణలు పూర్తిగా వాస్తవమా లేక రాజకీయ కోణంలో వక్రీకరించబడినవా అనేది తెలియాల్సిన అవసరం ఉంది.భారతదేశ భౌగోళిక సరిహద్దులు రాజకీయంగా సున్నితమైన అంశం. ఈ సమస్యను రాజకీయ పార్టీలు తమ ప్రత్యర్థులపై దాడి చేయడానికి ఉపయోగించడం కొత్తేమీ కాదు. కాంగ్రెస్‌పై వచ్చిన ఈ ఆరోపణలు ఆ పార్టీ జాతీయవాద ఇమేజ్‌ను దెబ్బతీసే ప్రయత్నంగా కనిపిస్తాయి. అటువంటి విమర్శలు సోషల్ మీడియా ద్వారా వేగంగా వ్యాప్తి చెందుతాయి, ముఖ్యంగా యూట్యూబ్ షార్ట్స్ వంటి ప్లాట్‌ఫామ్‌లలో, ఇవి యువతను త్వరగా ఆకర్షిస్తాయి. ఈ ఆరోపణలు కాంగ్రెస్‌కు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయే అవకాశాన్ని కల్పిస్తాయి, ముఖ్యంగా జాతీయ భద్రత, సమగ్రత వంటి .సోషల్ మీడియా, ముఖ్యంగా యూట్యూబ్ షార్ట్స్, రాజకీయ సందేశాలను వేగంగా వ్యాప్తి చేయడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ వీడియోలు తరచుగా సంక్షిప్తంగా, ఆకర్షణీయంగా ఉంటాయి, కానీ వాటిలోని



సమాచారం ఎంతవరకు వాస్తవమో పరిశీలించడం కష్టం. ఎక్స్ వంటి ప్లాట్‌ఫామ్‌లలో చర్చలు ఈ ఆరోపణలను మరింత ఊతం ఇస్తున్నాయి, కానీ అవి తరచుగా ధృవీకరించని సమాచారంపై ఆధారపడతాయి. ఇటువంటి వివాదాలు రాజకీయ ధ్రువీకరణను పెంచుతాయి. ప్రజలలో తప్పుడు అవగాహనలను సృష్టించే అవకాశం ఉంది.ఈ ఆరోపణలు ఎంతవరకు నిజమో తెలుసుకోవడానికి, కాంగ్రెస్ ఉపయోగించిన మ్యాప్‌ల యొక్క అధికారిక ఆధారాలు, సందర్భాన్ని పరిశీలించాలి. ఒకవేళ తప్పు జరిగి ఉంటే, అది ఉద్దేశపూర్వకమా లేక పొరపాటా అనేది స్పష్టం కావాలి. ఒక ప్రముఖ రాజకీయ పార్టీ భౌగోళిక సరిహద్దుల విషయంలో తప్పు చేసిందనే ఆరోపణ గంభీరమైనది, కానీ దానిని రాజకీయ లాభం కోసం ఉపయోగించడం కూడా సాధారణం. వాస్తవాలు లేకుండా విమర్శలు చేయడం లేదా రక్షణ చేయడం రెండూ సమస్యాత్మకం.

# ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు.. కొనసాగుతున్న యుద్ధం?


**జెరూసలేం:** పశ్చిమాసియాలో యుద్ధం పునఃప్రారంభమైనట్లు తెలుస్తోంది. కాల్పుల విరమణ ఒప్పందానికి ఇరాన్ తూట్లు పొడిచింది. ఇజ్రాయెల్‌పై దాడులకు తెగబడింది. దీంతో ఇజ్రాయెల్ కాల్పుల్ని తిప్పికొట్టింది. ఇరాన్‌పై ప్రతిదాడులకు దిగింది. దీంతో గంటల వ్యవధిలో ఇరు దేశాల మధ్య యుద్ధం పునఃప్రారంభమైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఇరాన్‌కు ఇజ్రాయెల్ వార్నింగ్ ఇచ్చింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి ఇరాన్ దాడులకు దిగిందని హెచ్చరించింది. దాడులు ఇలాగే కొనసాగితే కోలుకోలేని నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని స్పష్టం చేసింది. అయితే, ఇజ్రాయెల్ వార్నింగ్ ఇరాన్ స్పందించింది. ఇరు దేశాల మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందం జరిగిన తరువాత తాము ఎలాంటి కాల్పులు జరపలేదని . అయినప్పటికీ ఇరుదేశాల మధ్య కాల్పుల మోత మోగుతూనే ఉంది. 12 రోజులుగా కొనసాగుతున్న ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముగింపు పలికారు. ఇరు దేశాలు తన మధ్యవర్తిత్వం వల్ల యుద్ధం ఆగిపోయింది.ఇజ్రాయెల్, ఇరాన్‌లు కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరించాయని తన ట్రూత్ సోషల్ వేదికగా పోస్టు పెట్టారు. దీంతో పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధానికి ముగిసినట్లే అని అందరూ అనుకున్నారు. కానీ అనూహ్యంగా ఇరాన్ ఇజ్రాయెల్‌పై భీకరదాడి చేసింది. ఇజ్రాయెల్ సైతం అదే తరహాలో ఇరాన్ దాడుల్ని ప్రతిఘటించింది. ఇరాన్ దాడుల్ని జ్రాయెల్ భూభాగంలోకి క్షిపణులను ప్రయోగించిన తర్వాత ఇరాన్ కాల్పుల విరమణను ఉల్లంఘించిందని ఇజ్రాయెల్ రక్షణ దళాలు (ఐడీఎఫ్)మంగళవారం ఆరోపించాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జోక్యంతో ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య పూర్తి కాల్పుల విరమణ అని ప్రకటించిన



కొన్ని గంటల తర్వాత ఈ దాడులు జరిగాయి.

## ఆర్జేడీ జాతీయ అధ్యక్షుడిగా లాలూ ప్రసాద్ యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక

బీహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్జేడీ పార్టీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్ మరోసారి పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆయన ఈ పదవికి వరుసగా 13వ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ విషయాన్ని పార్టీ అధికారికంగా ప్రకటించింది.



ఈ ఏడాది చివర్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో లాలూ ప్రసాద్ పునర్నియామకం ప్రాధాన్యత సంతరించుకుంది. లాలూ ప్రసాద్ యాదవ్ బుధవారం తన 78వ పుట్టిన రోజును ఘనంగా జరుపుకున్న విషయం తెలిసిందే. పాట్నాలోని నివాసంలో 78 కిలోల భారీ లడ్డూ కేక్‌ను పొడవైన కత్తితో కట్ చేశారు. ఆయన అనుచరులు, పార్టీ నేతలు ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. 'లాలూ యాదవ్ జిందాబాద్' అని నినాదాలు చేశారు. ఈ వయసులో ఆయన మరోసారి పార్టీ పగ్గాలు చేపట్టడం విశేషం.

## రైల్వే టికెట్ ఛార్జీల పెంపు.. జులై 1 నుంచి అమల్లోకి!



**ఇంటర్నెట్ డెస్క్:** ట్రైన్ టికెట్ ధరలు స్వల్పంగా పెరగనున్నాయి. జులై 1 నుంచి పెరిగిన ధరలు అమల్లోకి రానున్నాయి. నాన్ ఏసీ మెయిల్/ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ టికెట్ ధర కిలోమీటర్‌కు 1 పైసా, ఏసీ తరగతి టికెట్ ధర కిలోమీటరుకు 2 పైసలు చొప్పున పెరగనున్నాయి. రైల్వే వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్లమీడియా వెబ్‌సైట్లలో వార్తలు వస్తున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. చాలా ఏళ్ల తర్వాత రైల్వే టికెట్ ధరలు సవరిస్తుండడం గమనార్హం. సబర్బన్ టికెట్ ధరలు, 500 కిలోమీటర్ల వరకు సెకండ్ క్లాస్ ప్రయాణానికి ఈ పెంపు వర్తించదు. 500 కిలోమీటర్లు దాటితే కిలోమీటరుకు ఒక పైసా చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. తత్కాల్ టికెట్‌కు సంబంధించి రైల్వే శాఖ ఇటీవలే కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఆధార్ అథెంటికేషన్ ఉన్న వారికి తత్కాల్ టికెట్లు బుక్ చేసుకునే వెసులుబాటు కల్పించింది. జులై 1 నుంచి ఈ మార్పు అమల్లోకి రానుంది. అదే రోజు నుంచి టికెట్ ధరల పెంపు కూడా అమల్లోకి రానున్నట్లు రైల్వే వర్గాలు పేర్కొన్నాయి. నెలవారీ సీజన్ టికెట్ ధరల్లోనూ ఎలాంటి మార్పూ ఉండబోదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

## ట్రంప్ సహనం కోల్పోయిన వేళ.. అంత మాట అనేశారేంటి?



**వాషింగ్టన్:** ఇజ్రాయెల్-ఇరాన్‌లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ అంత ఎత్తున లేచారు. తన మధ్యవర్తిత్వంలో కాల్పుల విరమణ అని ఇరు దేశాలు ప్రకటించిన కాసేపటికే మళ్లీ క్షిపణులతో యుద్ధానికి దిగడంపై ట్రంప్ తీవ్ర అభ్యంతర వ్యక్తం చేశారు. 'నాకు చెప్పండేమిటి?.. మీరు చేస్తున్నదేంటి? అని ట్రంప్ మండిపడ్డారు. ఈ మేరకు మీడియాతో మాట్లాడిన ట్రంప్.. సహనాన్ని కోల్పోయి అభ్యంతరకర పదజాలాన్ని కూడా వాడారు. ఇక వారి ఇష్టం.. వారికిష్టమొచ్చింది చేసుకుంటారు అంటూ ట్రంప్ మీడియా సాక్షిగా అసహనం ప్రదర్శించారు. దీనికి సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే ఈ తర్వాత ఇరు దేశాలు కాల్పుల విరమణ ఒప్పందానికి వచ్చినట్లు తెలిపారు. ఇక ఒకరిపై ఒకరు కత్తులు దూసుకోకూడదంటూ ట్రంప్ పేర్కొన్నారు. ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు తిరిగి సొంత గడ్డపైకి వచ్చేస్తాయని, అదే సమయంలో ఇరాన్ కూడా ఒక మెట్టు దిగిరావాలన్నారు. ఇక తక్షణమే ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ అమల్లోకి వస్తుందని ట్రంప్ తెలిపారు.

## అవన్నీ ఊహాగానాలే.. ఎయిరిండియా 'బ్లాక్ బాక్స్' అంశంపై రామ్మోహన్ నాయుడు క్లారిటీ

**పుణె:** అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం కుప్పకూలిన దుర్ఘటన యావత్ ప్రపంచాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలడం వెనుక గల కారణాలను అన్వేషించేందుకు ఉన్నత స్థాయి దర్యాప్తును అధికారులు కొనసాగిస్తున్నారు. ప్రమాదానికి కొద్ది క్షణాల ముందు ఈ విమానంలో అసలేం జరిగిందో తెలుసుకోనేందుకు అందరి దృష్టి ఇప్పుడు 'బ్లాక్ బాక్స్' విశ్లేషణపై పడింది. ఈ నేపథ్యంలో బ్లాక్‌బాక్స్‌ను విచారణ కోసం విదేశాలకు పంపించారంటూ జరుగుతోన్న ప్రచారాన్ని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తోసిపుచ్చారు. అవన్నీ కేవలం ఊహాగానాలేనంటూ కొట్టిపారేశారు. ఫిక్కీ, కేంద్ర విమానయాన మంత్రిత్వశాఖ సంయుక్త ఆధ్వర్యంలో పుణెలో జరిగిన హెలికాప్టర్స్ అండ్ స్మాల్ ఎయిర్‌క్రాఫ్ట్స్ సమ్మిట్ 2025 సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా బ్లాక్ బాక్స్‌ను విదేశాలకు పంపిస్తున్నారా? అని విలేకర్లు అడగ్గా.. "అవన్నీ కేవలం ఊహాగానాలే. బ్లాక్‌బాక్స్ భారత్‌లోనే ఉంది. దీన్ని ప్రస్తుతం ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో పరిశీలిస్తోంది" అని స్పష్టం చేశారు. ఎప్పటివరకు దీంట్లోని డేటాను పొందొచ్చని మరో ప్రశ్నకు స్పందిస్తూ.. 'ఇది చాలా సాంకేతికతతో కూడిన వ్యవహారం. ఏఏఐబీ దర్యాప్తు చేపట్టి మొత్తం ప్రక్రియను పరిశీలించనివ్వండి" అన్నారు. జూన్ 12న లండన్ వెళ్లేందుకు అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన విమానం గాల్లోకి ఎగిరిన కాసేపటికే ఓ వైద్య కళాశాల వసతిగృహంపై కూలడం పెను విషాదం నింపింది. ఈ ఘటనలో 240 మంది ప్రయాణికులతో పాటు 270మంది ప్రాణాలు కోల్పోగా.. విమాన ప్రయాణికుల్లో ఒకే ఒక్కరు ప్రాణాలతో బయటపడ్డారు.

Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694. E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.